ANDHRA PRADESH EDITION | WEDNESDAY 3 MAY 2023 | CHAITHANYA RATHAM



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

నిజాయితీ, చిత్తశుద్ధి, వినయానికి ప్రతిరూపమైన దిగ్గజ సూపర్‌స్టార్ రజనీకాంత్. ఆయనపై వైసీపీ నాయకులు చేసిన కించపరిచే, అవమానకరమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. వైసీపీ వంకర గ్యాంగ్ అతనిపై జరిపిన వ్యవస్థీకృత దాడి నిరాశకు సంకేతం. వైసీపీ తన ప్రాబల్యాన్ని కోల్పోతున్నట్లు చూపిస్తుంది. ప్రజలు వారికి తగిన గుణపాఠం చెబుతారు.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# వైసీపీలో పరాకాష్టకు చేరిన అసహనం





**అకారణంగా రజనీకాంత్ పై విమర్శలే అందుకు నిదర్శనం**

**చంద్రబాబుపై తన అభిప్రాయం మారదన్న రజనీకాంత్**

**సంయమనం పాటించాలని అభిమాన సంఘాలకు సూచన**

**ఎవరెన్ని విమర్శలు చేసినా స్పందించనని చంద్రబాబుతో ఫోన్ సంభాషణలో స్పష్టం చేసిన రజనీకాంత్**

అధికార పార్టీకి రోజురోజుకూ అసహనం పెరిగిపోతోంది. ప్రస్తుతం అది పరాకాష్టకు చేరింది. కేవలం చంద్రబాబును పొగిడారు అనే ఒకే ఒక కారణంతో వైసీపీ నాయకులు రజనీకాంత్ పై దుమ్మెత్తి పోస్తున్నారు. ఎవరైనా విమర్శకు స్పందించటం సహజం. తమపై విమర్శ చేసిన వారికి ప్రతి విమర్శలో సమాధానం చెబుతుంటారు. అయితే రజనీకాంత్ విషయంలో వైసీపీ నాయకులు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. పల్లెత్తు మాట అనకపోయినా రజనీకాంత్ పై తీవ్ర స్థాయిలో వైసీపీ నాయకులు విరుచుకు పడటం చూస్తే, చంద్రబాబు ను ఎవరైనా పొగిడినా, వారు జీర్ణించుకోలేక పోతున్నారన్న విషయం అవగతం అవుతున్నది. వైసీపీ లో పెరుగుతున్న అసహనానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?రజనీకాంత్ పై విమర్శలు చిలికి చిలికి గాలివానగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలోనే పరిస్థితి చేయిదాటకూడదనే ఉద్దేశంతోనే రజనీకాంత్ తన అభిమానులకు ఆ విమర్శలు పట్టించుకోవద్దు అని పిలుపునిచ్చారు. వైసీపీ నాయకులు నాపై చేస్తున్న విమర్శలు పట్టించుకోవద్దు. అభిమాన సంఘాలు సంయమనం పాటించాలి అని సూపర్ స్టార్ రజనీకాంత్ విజ్ఞప్తి చేశారు. ఇదే విషయాన్ని చంద్రబాబు తో జరిగిన ఫోన్ సంభాషణలో రజనీకాంత్ వెల్లడించినట్టు

IVలో

# నేను పిల్లిని కాదు...వేటాడే పులిని

## నారా లోకేష్ హెచ్చరిక

**పేదల గొంతుక వినిపించేందుకే యువగళం**

**రూ.లక్ష కోట్ల సీక్రెట్ ఏమిటో ప్రజలకు చెప్పు**

**అనగనగా ఒక జగన్నాథం. నిజంగా అనాథేనా?**

**రజనీకాంత్ చూసి ప్యాంటు తడుపుకుంటున్నారు!**

**కోడుమూరు బహిరంగసభలో యువనేత లోకేష్**



వేటాడే పులినని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన

నేను ముందే చెప్పా సాగనిస్తే పాదయాత్ర, అడ్డుకుంటే దండయాత్ర. రౌడీ గ్యాంగులు వస్తే ఆగిపోవడానికి ప్యాలస్ పిల్లిని కాదు బ్రదర్ జగన్, నిన్ను వేటాడే పులినని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం సాయంత్రం కోడుమూరులో జరిగిన భారీ బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ జగన్‌కి నేనంటే భయం. అందుకే నన్ను అడ్డుకోవ డానికి రోజుకో గ్యాంగ్ ని పంపుతున్నాడు. యువగళం, మనగళం, ప్రజా బలం. జగన్ పేదల పాలిట శని.

VIIIలో

**జగన్ అసమర్ధత వల్లే థాయిలాండ్ జైలులో తెలుగు వారు : వర్ల రామయ్య**

VIలో



ఇళ్లు కట్టిస్తానన్నావు, ఇవ్వలేక పోనావు, మా కొంపలమీద ఎయిర్‌పోర్టు మాత్రం కడతానంటున్నావు!

## ఎన్ని కేసులు పెట్టినా.. ఎంత వేధించినా..

# బీసీలంతా టీడీపీతోనే



**తప్పుడు కేసులతో బీసీల గొంతు నొక్కేందుకు జగన్ రెడ్డి పన్నాగాలు**

**ఆదిరెడ్డి అప్పారావు, శ్రీనివాస్ అరెస్టు జగన్ రెడ్డి అరాచకానికి పరాకాష్ట**

**ఎంత తొక్కితే.. అంత పైకి లేస్తాం..**

బీసీలను అణగదొక్కడమే లక్ష్యంగా రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలన సాగుతోందని తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అక్రమ కేసులు పెట్టడం, వేధింపులకు దిగడం, ఆర్థిక మూలాలను దెబ్బతీయడం ద్వారా బీసీలను ఎదగనీయకుండా చేసేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. ఎలాంటి చిన్న ఫిర్యాదు కూడా లేనప్పటికీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగన్ రెడ్డి ఒత్తిడికి

IVలో

చైతన్యరథం

# 87వ రోజు యువగళం పాదయాత్రకు జననీరాజనం



యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 87వరోజు ఎమ్మిగనూరు, కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొనసాగింది. మధ్యాహ్నం భోజన విరామం వరకు ఎమ్మిగనూరు నియోజకవర్గంలో సాగిన పాదయాత్ర తర్వాత కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గంలోకి చేరింది. కోడుమూ నియోజకవర్గంలో ప్రవేశించిన యువనేతకు



అపూర్వస్వాగతం లభించింది. భారీఎత్తున జనం రోడ్లపైకి వచ్చి యువనేతను స్వాగతించారు. అడుగడుగునా యువనేతపై పూలవరం కురిపించి బాణాసంచా కాలుస్తూ హెూరెత్తించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గాజులదిన్నెలోని క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన పాదయాత్రకు దారిపొడవునా జనం నీరాజనాలు పలికారు. అడుగడుగునా గ్రామీణ ప్రాంతాల ప్రజలు



యువనేతకు ఎదురేగి తమ సమస్యలు చెప్పుకున్నారు. గాజులదిన్నె శివార్లలో అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న మునగపంటను పరిశీలించి, రైతు నాగిరెడ్డిని యువనేత పరామర్శించారు. తర్వాత యువనేతను మత్స్యకారులను కలిసి తమ కష్టాలను చెప్పుకున్నారు.



గాజులదిన్నె ప్రాజెక్టు ముంపు బాధితులు, కైరవాడ గ్రామ ఉల్లి రైతులు, గోనెగుండ్ల రైతులు, వేముగోడు, పుట్టపాశం గ్రామస్తులు యువనేతను కలిసి తమ సమస్యలను విన్నవించారు. కైరవాడలో శ్రీనివాసులు అనే రైతు యువనేత లోకేష్ ను కలిసి భూరక్ష పథకం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను తెలియజేశారు. సాయంత్రం



కోడుమూరులో నిర్వహించిన బహిరంగసభకు నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్దఎత్తున జనం హాజరయ్యారు. 87వరోజు యువనేత లోకేష్ 15.6 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగించారు. మొత్తంగా ఇప్పటివరకు 1118.4 కిలోమీటర్ల మేర యువగళం పాదయాత్ర పూర్తయింది.



యువనేత ఎదుట వ్యక్తమైన అభిప్రాయాలు:లి

ఇల్లు కట్టుకోమని వత్తిడి తెస్తున్నారు

-సుమిత్ర, కైరవాడి.

15ఏళ్ల క్రితం నా భర్త ప్రమాదంలో చనిపోయాడు. ముగ్గురు ఆడపిల్లలతో ఉన్న నన్ను అత్తింటివారు తరిమేశారు. ఒక అమ్మాయిని చదివిస్తూ మిగిలిన ఇద్దరినీ నాతోపాటు కూలీపనులకు తీసుకెళ్తున్నాను. రూ.1500 చెల్లించి అద్దె ఇంట్లో ఉంటున్నా. పుట్టపాశం స్థలం ఇచ్చిన ప్రభుత్వం, ఇల్లు కట్టుకోవాలని వత్తిడితెస్తున్నారు. ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరితే, నువ్వే కట్టుకోమని చెబుతున్నారు కూలీపనులు చేసుకుని జీవితాన్ని నెట్టుకొస్తున్న నాకు ఇప్పుడున్న రేట్లతో ఇల్లు నిర్మించుకునే స్థోమత లేదు. ప్రభుత్వం ఇచ్చే నాలుగు విడతలుగా ఇచ్చే 1.8లక్షల సొమ్ము సరిగా బేస్ మెంట్ కే సరిపోదు.



పెన్షన్ తీసేశారు... బతకడం కష్టంగా ఉంది!

-సోమలింగమ్మ, పుట్టపాశం.

అయిదేళ్ల క్రితం భర్త చనిపోయాడు. జనవరి నుంచి నా పెన్షన్ నిలిపివేశారు. ఆరుగురు బిడ్డలు ఉన్న నాకు రెండెకరాల మెట్ట పొలం ఉంటే. పొలం ఎక్కువగా ఉందని పెన్షన్ తీసేశారు. కూలీపని చేసి చాలచాలని ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నా. బతుకుబండి లాగడం కష్టంగా ఉంది. ఈ ప్రభుత్వానికి మాలాంటి వారి ఉసురు తగిలే తీరుతుంది.

ఒక్క ట్రైసైకిల్ కూడా ఇవ్వలేదు!



-బోయ సోమన్న, మంగలి రంగన్న, పి.హనుమంతు, వికలాంగులు, కైరవాడి.

మా గ్రామంలో వందమంది వికలాంగులు ఉంటే, ఒక్క ట్రైసైకిల్ కూడా ఇవ్వలేదు. వికలాంగులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదరణ లేదు. నిరుద్యోగ వికలాంగులకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలిచ్చి, సాయం అందిస్తే చిరువ్యాపారాలు చేసుకొని జీవనం సాగిస్తాం.





# గాజులదిన్నె ప్రాజెక్ట్ నిర్వాసిత రైతులకు అండగా వుంటాం

## నారా లోకేష్ హామీ

గాజులదిన్నె ప్రాజెక్టు నిర్వాసిత రైతులకు అండగా నిలుస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం గాజులదిన్నే ప్రాజెక్ట్ ముంపు రైతులు యువనేత లోకేష్ ను కలసి వినతిపత్రం అందజేశారు. గోనెగండ్ల మండలం ఐరన్ బండ-ఎ, ఎన్నెకండ్ల, గంజహళ్ళి,గోనెగండ్ల, నేరుడుప్పల గ్రామాల రైతులు 1977లో గాజులదిన్నె ప్రాజెక్ట్ కట్టడానికి 5వేల ఎకరాల భూమి ఇచ్చారు.

ప్రస్తుతం మిగిలిన ఒకటి,రెండు ఎకరాల భూమిలో వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నాం. తాజాగా గాజులదిన్నె ప్రాజెక్ట్ ఎత్తు పెంచాలని ప్రస్తుత ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. కమీషన్ల కోసం వైసిపి నాయకులు



ప్రాజెక్టు ఎత్తు పెంచే పనులు మొదలుపెట్టారు. ముంపు రైతుల సమస్యలు గాలికొదిలేశారు. మా గ్రామంలో ఎకరా భూమి మార్కెట్ ధర రూ.30లక్షల వరకు ఉంది. ముంపునకు గురి అయినా భూములకు కేవలం రూ. 4.2లక్షలు మాత్రమే పరిహారం ఇస్తామంటున్నారు. మాకు కనీసం ఎకరాకు రూ.25లక్షల పరిహారం చెల్లించాలి. జిఓ నెం.98 ప్రకారం ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం, పునరావాసం కింద రూ.4లక్షల రూపాయల సాయం అందజేయాలని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. ప్రాజెక్టుల నిర్మాణ సమయంలో 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు పరిహారం అందించాల్సి ఉంది. ప్రభుత్వమే చట్టవిరుద్ధంగా ఇష్టానుసారం రైతుల భూమి లాక్కోవడం కుదరదు. భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు పరిహారం అందించాల్సిందిగా ప్రభుత్వానికి లేఖరాస్తామని వారికి హామీ ఇచ్చారు.

# కౌలు రైతుల కోసం ప్రత్యేక ప్రణాళిక

## నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే భూమి యజమానులకు ఇబ్బంది లేకుండా కౌలు రైతులను ఆదుకోవడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం లోని గాజులదిన్నెలో అకాలవర్షం కారణంగా దెబ్బతిన్న మునగతోటను లోకేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ రైతు నాగిరెడ్డి లోకేష్ ఎదుట తన సమస్యను విన్నవించుకున్నారు. ప్రకాశం జిల్లా నుండి వచ్చి గాజులదిన్నెలో 5 ఎకరాలు కౌలు కి తీసుకొని మునగ తోట వేసిన రైతు నాగిరెడ్డి. 5 లక్షలు పెట్టుబడి పెట్టాను. అకాల వర్షాలతో చెట్లు మొత్తం పడిపోయాయి, పూత రాలిపోయింది. విత్తనం, ఎరువులు, పురుగుల మందులు రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి.5 లక్షలు పెట్టుబడి పెడితే 50 వేలు మాత్రమే వచ్చింది. గత నాలుగేళ్లుగా పంట నష్ట పరిహారం అందలేదు. రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి. పంట నష్ట పరిహారం అందకపోతే వ్యవసాయం కొనసాగించలేని పరిస్థితి ఉంది. కౌలు రైతులకు ఎటువంటి సాయం అందడం లేదు అంటూ లోకేష్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. రైతు నాగిరెడ్డి వినతిపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్ ది రైతు వ్యతిరేక ప్రభుత్వం. అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతే సిఎం జగన్ కి కనీసం సమీక్ష చేసే ఖాళీ లేదు. అసలు పంట నష్టం అంచనా కూడా వేసే పరిస్థితి లేదు. టీడిపి హయాంలో నష్టం అంచనా, పరిహారం సమయానికి అందించాం. ఉన్న క్రాప్ ఇన్స్యూరెన్స్ పథకాన్ని జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసాడు. విత్తనం దగ్గర నుండి పురుగుల మందుల వరకూ అన్ని రేట్లు జగన్ పాలనలో విపరీతంగా పెరిగిపోయాయి. అకాల వర్షాలతో వివిధ పంటలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం ఇప్పుడైనా మొద్దు నిద్ర వీడి రైతులను ఆదుకోవాలి.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్టుబడి వ్యయం తగ్గించేలా చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు.



# ఉల్లి రైతులను ఆదుకుంటాం

## నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక ఉల్లిరైతులను ఆదుకుంటాం. ప్రతి పంటకు కనీస మద్దతు ధర అందిస్తాం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాపాదయాత్ర సందర్భంగా మంగళవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం కైరవాడి గ్రామ ఉల్లి రైతులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంలో దాదాపు 4వేల ఎకరాల వ్యవసాయ భూమిలో 75శాతం ఉల్లి పంట పండిస్తున్నాం. జిల్లాలో ఉల్లి పంటలో మా గ్రామం మొదటిస్థానంలో ఉండేది. గత నాలుగేళ్లుగా గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయాయం. ఈ సంవత్సరం ఉల్లి పంటకు క్రాప్ హాలిడే ప్రకటించాం. గత ప్రభుత్వంలో ఉల్లి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకునేది. వైసీపీ వచ్చాక మా వద్ద పంట కొనుగోలు చేయడం లేదు. దీంతో ఉల్లి రైతులంతా అప్పుల్లో మునిగిపోయారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఉల్లికి కనీస మద్దతు ధర రూ.2వేలు ప్రకటించి ఆదుకోవాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. బాబాయ్ ని లేపేసిన కేసులో బెయిలో, జైలో తెలియక ముఖ్యమంత్రి కొట్టుమిట్టాడు. రాష్ట్రంలో రైతాంగాన్ని ముఖ్యమంత్రి గాలికొదిలేశారు. వ్యవసాయ రంగంపై కనీస అవగాహన లేని సిఎం జగన్మోహన్ రెడ్డి. ముఖ్యమంత్రి జగన్ అసమర్థత, చేతగానితనం కారణంగా నాలుగేళ్లలో రాష్ట్ర రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. జగన్ నిర్వాకం వల్ల 3వేల మంది రైతులు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యలు చేసుకున్నారు.

దేశంలో రైతుల ఆత్మహత్యల్లో ఏపీ 3వ స్థానం, కౌలురైతుల ఆత్మహత్యలో 2వ స్థానం, అత్యధికంగా అప్పులున్న రైతుల్లో 1వ స్థానంలోకి చేర్చారు.

రూ.3,500 కోట్ల ధరల స్థిరీకరణ నిధితో రైతులను ఆదుకుంటామన్న ముఖ్యమంత్రి పత్తాలేకుండా పోయారు. రైతుల నుండి ప్రభుత్వమే పంట కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు.

# సబ్సిడీపై వలలు, బోట్లు, ఫైబర్ తెప్పలు అందజేస్తాం

## మత్స్యకారులకు నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక మత్స్యకారులకు గతంలో మాదిరి సబ్సిడీపై వలలు, బోట్లు, ఫైబర్ తెప్పలు అందజేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం గాజులదిన్నెకు చెందిన మత్స్యకారులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. గతంలో మాకు సబ్సిడీపై వలలు, ఫైబర్ తెప్పలు, బోట్లు ఇచ్చేవారు. ప్రస్తుత



ప్రభుత్వంలో అవేమీ ఇవ్వడం లేదు. వర్షాలు వచ్చినపుడు గాజులదిన్నె చెరువులో చేపలు కొట్టుకుపోతున్నాయి. ఎటువంటి నష్టపరిహారం ఇవ్వడం లేదు. సముద్రాలు, నదుల్లో చేపలు పట్టే మత్స్యకారులకు మాదిరిగానే మాకు కూడా భరోసా కల్పించాలి. ప్రమాదవశాత్తు చనిపోతే బీమా సౌకర్యం కల్పించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యపై లోకేష్ సానుకూలంగా స్పందించారు.

సాంప్రదాయంగా చేపలవేటపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల పొట్టగొట్టే విధంగా జగన్ ప్రభుత్వం 217 జిఓ తీసుకువచ్చింది. ఈ జిఓ ద్వారా మత్స్యకారుల చేపలచెరవులను వైసిపి నేతలు స్వాధీనం చేసుకుంటున్నారు. సముద్రం, నదుల్లో మత్స్యకారులకు మాదిరిగానే చేపలవేటపై ఆధారపడిన మత్స్యకారులందరికీ పథకాలను వర్తింపజేస్తాం. ప్రమాదబీమా సౌకర్యం కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

# నిరుద్యోగ యువత వలసలు నివారిస్తాం

## నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి రాగానే పరిశ్రమలు ఏర్పాటుచేసి నిరుద్యోగ యువత వలసలను నివారిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం పుట్టపాశం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. 1996లో మా గ్రామం వరదల్లో మునిగిపోయింది. గ్రామాన్ని వదిలి వేరే ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకుని ఉంటున్నాం. ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లకు బిల్లులు ఇవ్వడం లేదు. అప్పులుచేసి ఇళ్లు కట్టుకుంటున్నాం. మీరు అధికారంలోకి వచ్చాక మాకు పెండింగ్ బిల్లులు ఇప్పించాలి. మా ఇళ్లమీదుగా హైటెన్షన్ కరెంటు వైర్లు వెళ్తున్నాయి. వాటివల్ల గతంలో ఇద్దరు చనిపోయారు. ఆ వైర్లను తొలగించి మా ప్రాణాలు కాపాడాలి. మా గ్రామదేవత మాన్యం భూమిని కొంత మంది ఆక్రమించుకున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు న్యాయం చేయాలి. మా గ్రామానికి పొలిమేర హద్దులు, సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలి. ఉద్యోగాలు లేక మా గ్రామస్తులు ఇతర వలసలు వెళ్లిపోతున్నారు. మీరు వచ్చాక ఉద్యోగాలు కల్పించండి. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదు. కల్తీ విత్తనాలు, ఎరువులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని వారు లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన పబ్లిసిటీ పీక్, మ్యాటర్ వీక్ అన్న చందంగా తయారైంది. రెండేళ్లలో 30లక్షల ఇళ్లు కడతామని ఆర్భాటంగా చెప్పిన జగన్, కట్టింది 55ఇళ్లు మాత్రమేనని ఇటీవల కేంద్రం నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. పేదవాడి సెంటు పట్టాలో సైతం జగన్ రెడ్డి రూ.7వేల కోట్లు కొట్టేశారు. టిడిపి అధికారంలోకి రాగానే పెండింగ్ లో ఉన్న పక్కా ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం. పుట్టపాశం గ్రామానికి సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తాం. హైటెన్షన్ వైర్లను ఇళ్లపైనుంచి వెళ్లకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం.పెట్టుబడులను తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం

### నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక వాస్తవ భూ అనుభవదారులను గుర్తించి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం. భూఆక్రమణల దారులపై ఉక్కుపాదం మోపి, రైతుల భూములకు రక్షణ కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం కైరవాడి గ్రామ రైతు శ్రీనివాసులు భూరక్ష సర్వే పేరుతో ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులను యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు. వైసీపీ ప్రభుత్వం తెచ్చిన భూరక్ష సర్వే పథకం రైతుల పాలిట శాపంగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతుల మధ్య ఈ పథకం చిచ్చుపెడుతోంది. భూసర్వేలో లోపాలు రైతులపాలిట శాపాలుగా మారాయి. రైతులు పనులు మానేసి ఎమ్మార్వో, ఆర్డీఓ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. రైతుల మధ్య చిచ్చుపెట్టే ఈ పథకాన్ని మీరు అధికారంలోకి వచ్చాక రద్దు చేయాలి అనివారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. బాబాయ్ హత్యకేసులో రేపో, మాపో జైలుకు వెళ్లబోతున్న జగన్ కు రాష్ట్రంలో ఏఒక్కరూ ప్రశాంతంగా ఉండటం ఇష్టంలేదు.భూరక్ష పేరు పథకం రైతుల భూములు కొట్టేసే భూభక్ష పథకంగా మారిపోయింది. వైసీపీ తెచ్చే ప్రతి స్కీం వెనుక భారీ స్కాం ఉంటోంది. భూములకు ఏర్పాటుచేసే హద్దురాళ్లలో సైతం జగన్ అవినీతికి పాల్పడ్డారు అని ఆరోపించారు.

## ఆర్డిఎస్ కుడికాల్వ, ఎల్ ఎల్ సి ఆధునీకరణ చేపడతాం

### నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చాక ఆర్ డిఎస్ కుడికాల్వ, ఎల్ఎల్ సి ఆధునీకరణ పనులు పూర్తిచేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల, సి.బెళగల్ మండలాల రైతులు యువనేత నారా లోకేష్ ను కలసి వినతిపత్రం సమర్పించారు. మా రెండు మండలాల పరిధిలో ఎల్.ఎల్.సీ కాలువ కింద 5,500ఎకరాల ఆయకట్టు ఉంది. కర్ణాటక రాష్ట్రంలో ఎల్.ఎల్.సీ కాలువలో జరిగే జలచౌర్యం వల్ల మా పొలాలకు నీరు అందడం లేదు. తీవ్రమైన నీటి కొరత ఏర్పాడుతోంది. ఎల్.ఎల్.సీ, గాజులదిన్నె ప్రాజెక్టు(జీడీపీ) ఎడమ కాలువ సమాంతరంగా ప్రవహిస్తాయి. గతంలో జిడిపి కాలువను తవ్వి నీటిని ఎల్.ఎల్.సీ కాలువలోకి వదిలి పంటలను కాపాడుకునేవాళ్లం. జిడిపి కాలువ కింద సాగుచేసే రైతులు అభ్యంతరం వ్యక్తం చేసి మమ్మల్ని ఇబ్బందిపెడుతున్నారు. జిడిపి, ఎల్.ఎల్.సీ కాలువల అనుసంధానంపై రైతులు ఎంతోకాలం నుండి పోరాడుతున్నా ఎవరూ స్పందించడం లేదు. 2018లో జిడిపి, ఎల్.ఎల్.సీ కాలువలను అనుసంధానం చేసేందుకు రూ.25లక్షలు మంజూరు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక పనులు నిలిచిపోయాయి. టిడిపి అధికారంలోకి వచ్చాక ఈ రెండు కాలువలను అనుసంధానం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి అనివారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. సమస్య తలెత్తినపుడు పరిష్కరించడం మాని గొడవలుపెట్టి తమాషా చూడటం ఈ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. అధికారంలోకి వచ్చాక ఒక్క తాగు, సాగునీటి ప్రాజెక్టు పూర్తిచేయలేని జగన్ ప్రభుత్వం రైతుల మధ్య వివాదాలు సృష్టిస్తోంది. గతంలో ఎన్నడూ లేని సమస్యలు వైసిపి ప్రభుత్వంలోనే ఎందుకు వస్తున్నాయో అందరూ ఆలోచించాలి. ఇరువర్గాల రైతులతో మాట్లాడి జిడిపి, ఎల్ఎల్ సి కాల్వలను అనుసంధానించి రైతుల సాగునీటి కష్టాలు తీరుస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

## మోటర్ల ద్వారా హంద్రీనీవా నుంచి వేమగొదుకు మంచినీరు

### నారా లోకేష్ హామీ



టీడిపి అధికారంలోకి రాగానే మోటార్ల ద్వారా హంద్రీనీవా నుండి వేముగోడుకు మంచినీరు అందిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం వేముగోడు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నివించారు. మా గ్రామం పక్కనే హంద్రీనీవా నది ఉన్నా మా గ్రామంలో మంచినీటి కొరత ఉంది. టీడీపీ పాలనలో నదిలో రెండు బోర్ మోటార్లతో నీటిని తోడి నీరు సరఫరా చేసేవారు. వైసీపీ పాలనలో ఒక్క మోటార్ తోనే నీటిని ఇస్తుండటంతో సరిపోవడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చాక మూడు బోర్లు, ఒక ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటుచేసి సమస్య పరిష్కరించాలి. మా గ్రామం నుండి చిన్నాటూర్ గ్రామం మధ్య రోడ్డు అస్తవ్యస్తంగా తయారైంది. రెండు గ్రామాల మధ్య రోడ్డు నిర్మించాలి. గ్రామంలో కొన్ని వీధుల్లో సీసీ రోడ్లు లేవు. రోడ్ల నిర్మాణం చేపట్టాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాయలసీమ బిడ్డనని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి జగన్ ఈ ప్రాంతప్రజలకు కనీసం గుక్కెడు నీళ్లు అందించలేకపోతున్నారు. మంత్రుల నియోజకవర్గాల్లో కూడా 10రోజులకు ఒకసారి మంచినీరు వచ్చే పరిస్థితులున్నాయి. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజాసమస్యలు పట్టడం లేదు. టీడీపీ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కిలోమీటర్లు సీసీరోడ్లు నిర్మించాం. ఇంటర్నల్ రోడ్లు, సిసి రోడ్ల నిర్మాణం చేపడతామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

## ఆలువాల వాగుపై హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మిస్తాం

### నారా లోకేష్ హామీ

టిడిపి ప్రభుత్వం వచ్చాక అలువాల వాగువద్ద హైలెవల్ బ్రిడ్జి, రిటైనింగ్ వాల్ నిర్మిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర  సందర్భంగా మంగళవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం అలువాల గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలో ఉన్న వాగులో వర్షాలు వచ్చినపుడు 1500 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. వాగు లోలెవల్ బ్రిడ్జిలో కంపచెట్లు, ఇతర వ్యర్థపదార్థాలు ఇరుక్కుపోవడంతో నీళ్లు గ్రామంలోకి వస్తున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమవుతున్నాయి. గతంలో భారీవర్షాల కారణంగా 5గురు ప్రవాహంలో కొట్టుకుపోయారు. హైలెవల్ బ్రిడ్జి కోసం గత ప్రభుత్వం 2018లో రూ.కోటి మంజూరుచేసింది. తర్వాత ప్రాసెస్ అయి పనులు మొదలుపెట్టే లోపు ఎన్నికల కోడ్ వచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరుతో లో లెవల్ బ్రిడ్జి నిర్మించింది. దీంతో వర్షం వచ్చినపుడు గ్రామంలోకి నీళ్లు వస్తున్నాయి. వాగు గట్టువెంట రిటైనింగ్ వాల్, హైలెవల్ బ్రిడ్జి నిర్మించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టులు, బ్రిడ్జిల నిర్వహణను గాలికొదిలేసింది. పాలకుల నిర్లక్ష్యం కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 61మంది అమాయకులు బలయ్యారు. అలువాల గ్రామస్తుల ఎదుర్కొంటున్న ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# పసుపు, మొక్కజొన్నలని మద్దతు ధరకి తక్షణమే కొనుగోలు చేయాలి

## సీఎంకి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లేఖ



జగన్ మోహన్ రెడ్డి గారు

మీరు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అనేది మరోసారి గుర్తు చేస్తున్నాను. రైతుల పంటలు కొనుగోలు బాధ్యత ప్రభుత్వానిదే అని ప్రకటించి పట్టించుకోకుంటే ఎట్లా సార్! ఎన్నికలకి ముందు మీ మాయ మాటలు నమ్మిన రైతాంగం ఇంకా అవే భ్రమల్లో ఉన్నారు. తమ వద్దకే వచ్చి మద్దతు ధరకి పంటలు కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు కూడా చెల్లించేస్తారనే ఆశలు నాలుగేళ్లుగా అడియాశలవుతూనే ఉన్నాయి. మా మంగళగిరి నియోజకవర్గం పరిధిలో దేశంలోనే పేరొందిన దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డు నుంచి మీ ప్రభుత్వం చేసిన పసుపు కొనుగోలు సున్నా. టిడిపి ప్రభుత్వం 2017లో క్వింటా రూ.6500 చొప్పున మొత్తం పసుపు కొనుగోలు చేసింది. వైకాపా అధికారంలోకి వచ్చాక 2020లో క్వింటాకి రూ. 6850 మద్దతు ధరతో కేవలం వైసీపీకి చెందిన వారివద్దే పసుపు కొనుగోలు చేయడం చాలా దారుణమైన పద్ధతిని మీరు అవలంబించారు. కరెంటు చార్జీలు, పెట్రోల్-డీజిల్ రేట్లు, కూలీ ఖర్చులు, ఎరువులు, పురుగుమందుల ధరలు విపరీతంగా పెరిగి పెట్టుబడి వ్యయాలు రెండింతలు అయ్యాయి. ఈ ఏడాది వర్షాల వల్ల పసుపు(కటుకు) రంగు మారడంతో మరీ దారుణంగా క్వింటా రూ.3500-4500 రేటు అంటూ రైతుల్ని నిలువునా దోచుకుంటున్నారు. ఎకరాకి 75వేలు పెట్టుబడి అయినప్పుడు మద్దతు ధర రూ. 6850 ఉంటే, అన్ని రేట్లూ పెరిగి ఎకరాకి లక్షా 50 వేలు పెట్టుబడి పెట్టిన ప్రస్తుత పరిస్థితుల్లో గిట్టుబాటు ధర గరిష్టంగా రూ.4500 దాటకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి మార్క్ ఫెడ్ ద్వారా పసుపు, కటుకు పసుపుకి గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను. గరిష్టంగా పసుపు క్వింటాకి రూ.10వేలు మద్దతు ధరగా ఇస్తే లాభం అటుంచి నష్టాల మాట ఉండదు. మా మంగళగిరి నియోజకవర్గంలో దాదాపు మూడు వేల ఎకరాలలో పసుపు పండిస్తే, ఒక్క క్వింటా పసుపు కొనుగోలు చేసిన పాపాన పోలేదు. దుగ్గిరాల మార్కెట్ పరిధిలో 20 వేల ఎకరాలలో పండే 4 లక్షల బస్తాల పసుపు ఇంకెప్పుడు కొంటారో ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాను. ఏప్రిల్ మొదటివారం నుంచి పసుపు కొనుగోలు చేస్తామని, ఆర్బీకేలో నమోదు చేసుకోవాలని పసుపు రైతులని కోరుతూ జాయింట్ కలెక్టర్ ఇచ్చిన పత్రికాప్రకటన ప్రకటనకే పరిమితం కావడం దురదృష్టకరం. ఏప్రిల్ వెళ్లిపోయి మే నెల వచ్చినా రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. తక్షణమే పసుపుని రూ.10000 మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కోరుతున్నాను. మా మంగళగిరి నియోజకవర్గంలో మొక్కజొన్న కూడా కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. దాదాపు 25 వేల ఎకరాలలో మొక్కజొన్న పండించి. ఎకరాకి పెట్టుబడి రూ.30 వేలు దాటిపోయింది. పంట దిగుబడి తగ్గిపోయింది. వర్షాలకు మొక్కజొన్న నాణ్యత తగ్గిందని, ధర తగ్గించి రూ.1500నుంచి రూ.1600కి కొంటున్నారు. ఈ సంక్షోభ సమయంలో మొక్కజొన్నకి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర రూ.1962 ఇచ్చి కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంది. వైసీపీ సర్కారు ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన రైతు భరోసా కేంద్రాల వైఫల్యం రైతుల పాలిట శాపంగా మారింది. ఓ వైపు అకాల వర్షాలతో నష్టం, మరోవైపు మద్దతు ధర లేకపోవడం, ఇంకోవైపు పంటని కొనుగోలు చేయకపోవడంతో మొక్కజొన్న, పసుపు రైతులు ఆందోళన బాటపడుతున్నారు. పార్టీలు చూడకుండా రైతులందరి నుంచీ పసుపు, మొక్కజొన్న పంటలని మద్దతు ధరతో కొనుగోలు చేసి వెంటనే చెల్లింపులు చేయాలని కోరుతున్నాను.

ఇట్లు

నారా లోకేష్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# వైసీపీలో పరాకాష్టకు చేరిన అసహనం



(మొదటి పేజి తరువాయి)

సమాచారం. రజనీకాంత్ పై వైసీపీ నాయకుల విమర్శలను చంద్రబాబు తో పాటు టిడిపి నాయకులు ఖండించారు. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు, రజనీకాంత్ ల మధ్య ఫోన్ సంభాషణ జరిగింది. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా విజయవాడలో జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రజనీకాంత్ తన ప్రసంగంలో చంద్రబాబును పొగడ్తలతో ముంచెత్తారు. అయితే ఏ రాజకీయ పార్టీని విమర్శించలేదు. చంద్రబాబు విజనరీ. ఆయన గొప్పతనం ఇక్కడ వున్నవారి కంటే దేశవిదేశాలలో వున్న వారికే ఎక్కువ తెలుసు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు గెలిస్తే ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్ అవుతుంది అంటూ రజనీకాంత్ ప్రశంసించారు. దీనిపై వైసీపీ శ్రేణులు విరుచుకుపడ్డాయి. వైసీపీని ఉద్దేశించి రజనీకాంత్ పల్లెత్తు మాట అనకపోయినా విమర్శలు వెల్లువెత్తటం పట్ల సర్వత్రా విస్మయం వ్యక్తమయింది. రజనీకాంత్ ను వైసీపీ నాయకులు పనిగట్టుకొని ఎందుకు తిడుతున్నారన్న ప్రశ్న ఉత్పన్నం అయింది. దీనిపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు చేసిన విమర్శలు పట్టించుకోవద్దు అని రజనీకాంత్ తో జరిగిన ఫోన్ సంభాషణలో కోరారు. ఎవరెన్ని విమర్శలు చేసినా తాను స్పందించనని రజనీకాంత్, చంద్రబాబుతో చెప్పారు. తాను వున్న విషయాలే చెప్పానని, తన అభిప్రాయం మారేది లేదని అని రజనీకాంత్ స్పష్టం చేశారు.

ఎన్ని కేసులు పెట్టినా.. ఎంత వేధించినా..

# బీసీలంతా టీడీపీతోనే



(మొదటి పేజి తరువాయి)

తలొగ్గకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు వేసినందుకు ఆదిరెడ్డి భవానీ భర్త, మామపై కేసులు పెట్టి జైల్లో పెట్టారు. దేశంలోనే అతిపెద్ద అవినీతి పరుడు జగన్ రెడ్డి. సుమారు 11 సీబీఐ కేసులు, 8 ఈడీ కేసులు సహా 38 కేసులు నెత్తిన ఉన్నాయి. దీనికితోడు బాబాయి బాత్రూం మర్డర్ కేసు, కోడికత్తి కేసు వంటి కేసులు ఎదుర్కొంటున్న జగన్ రెడ్డి ఒక్క రోజు కూడా కోర్టు విచారణకు హాజరవ్వ కుండా ఎగ్గొట్టి ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారు. అదే సమయంలో వైసీపీ నేత, మళ్ల విజయ్ ప్రసాద్ సుమారు రూ.4వేల కోట్ల చిట్ ఫండ్స్ స్కాంలో ఒడిశా పోలీసులు వచ్చి అరెస్టు చేశారు. అయినప్పటికీ జగన్ రెడ్డి స్పందించలేదు. అదే విధంగా అగ్రిగోల్డ్ భూముల విషయంలోనూ జగన్ రెడ్డి మౌనం వహిస్తున్నాడు. ఎలాంటి ఫిర్యాదులు లేవు. ఏ ఒక్క డిపాజిటర్ కూడా మోసపోయామని చెప్పలేదు. అయినా తప్పుడు కేసులు పెట్టి బీసీలను అణగదొక్కుతున్నారు. తప్పుడు కేసులు పెట్టి బీసీలను అణగదొక్కాలని ప్రయత్నించడం అరచేతితో సూర్యుడిని అడ్డుకోవడమేనని జగన్ రెడ్డి తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని పునాదులతో సహా కూల్చే మహాయజ్ఞానికి తొలి ఓటు బీసీలతోనే పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర సహా పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# బీసీలపై జగన్ సోషల్ మీడియా బందిపోట్ల దాడి

- గవర, దాసరి, అతిరస, నాగవంశం సాధికార సమితుల శిక్షణా కార్యక్రమంలో వక్తలు పిలుపు -





బీసీలు రాజకీయాల్లో ఈ స్థాయిలో ఉండడానికి నాడు ఎన్టీఆర్ తీసుకున్న కల్పించిన రిజర్వేషన్లు, రాజకీయ అవకాశాలు, తర్వాత చంద్రబాబు నాయుడు అందించిన ఆర్థిక, సామాజిక ప్రోత్సాహమే కారణం. బీసీల్లో నాయకత్వాన్ని పెంచాలి, తద్వారా వారి సామాజిక వర్గంలోని వెనుకబాటుతనాన్ని పారద్రోలేందుకు తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు కంకణబద్ధులై ఉన్నారని బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్రలి పేర్కొన్నారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తిలి ఆధ్వర్యంలో గవర, దాసరి, అతిరస, నాగవంశం సాధికార సమితుల సభ్యులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆది నుండి బీసీల అభ్యున్నతే లక్ష్యంగా పని చేసింది. వారిని ఆర్థికంగా ఎదిగేలా చేసినపుడే అసలైన స్వాతంత్ర్యం లభిస్తుందని నమ్మి పని చేస్తోందన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా విజన్ 2020 అంటే కొందరు ఆశ్చర్యంగా చూశారు. కొందరు హేళన చేశారు. కానీ నాడు రూపొందించిన విజన్ హైదరబాద్‌ను ప్రపంచంలో అగ్రస్థాయి నగరాల జాబితాలో 65వ స్థానంలో నిలిపింది. మరో 10ఏళ్లలో టాప్ టెన్ లో నిలవడం తథ్యం. అదే రీతిలో అమరావతిని, రాష్ట్రాన్ని నిలపాలని చంద్రబాబు భావించారు. కానీ జగన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేశాడు. ముందుకు వెళ్లనీయకపోగా, వెనక్కి నెట్టారు. ఏపీని చూసి పక్క రాష్ట్రాల నాయకులు నవ్వే పరిస్థితికి తెచ్చారు. అందుకు ఇక్కడ కులాల పేరుతో జగన్ రెడ్డి చేస్తున్న రాజకీయమే కారణం. జగన్ రెడ్డి చేస్తున్న అరాచకాలను, జగన్ రెడ్డి సోషల్ మీడియా మాఫియా చేసే దుష్ప్రచారాలను గ్రామ గ్రామాన చర్చించాలి. జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించి జీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిద్దాం.

గవర, దాసరి, అతిరస, నాగవంశం సాధికార సమితుల్లోని సభ్యులంతా ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవాలి. జరుగుతున్న అన్యాయాన్ని, ఏం చేస్తే మేలు జరుగుతుందో గుర్తించి, సమస్యల పరిష్కారానికి సాధికార సభ్యులే నాయకులుగా నిలవాలి. కుల వృత్తులు, చేతివృత్తుల్ని దశాబ్దాలుగా చులకన చేశారు. కానీ ఇప్పుడు వాటికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న డిమాండ్ గుర్తించి శిక్షణ ఇప్పించాలి. నైపుణ్యం పెంచి ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేలా ఏర్పాటు చేద్దాం. జిల్లాల వారీగా బీసీల సమస్యలు తెలుసుకునేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేసి రాష్ట్రంలోని బీసీలందరినీ ఏకం చేద్దామన్నారు. చిన్న ఫిర్యాదు కూడా లేకున్నా.. ఆదిరెడ్డి అప్పారావు, శ్రీనివాస్‌లపై తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టారు. వందల ఫిర్యాదులున్నా వైసీపీ నేతల వ్యాపారాలపై కనీసం చర్యలు తీసుకోవడం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ బెదిరింపులకు తలొగ్గలేదనే కక్షతో బీసీ కుటుంబంపై కేసులు పెట్టారు. ఇలా చూసుకుంటే నాలుగేళ్లలో చంద్రయ్య, జల్లయ్య యాదవ్, పద్మ, ఇలా ఎంతో మంది బీసీలపై వైసీపీ మూక అరాచకాలకు పాల్పడ్డారు. చేయని నేరానికి 52 రోజులు జైల్లో పెట్టి వేధించారని తనపై నమోదైన హత్య కేసు గురించి పేర్కొన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే.. చంద్రబాబు నాయుడు పునర్జన్మ ఇచ్చారంటూ భావోద్వేగానికి గురయ్యారు.

తెలుగుదేశం పార్టీ నాలెడ్జి సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రిలి మాట్లాడుతూ నందిని పంది అని నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి.. నాలుగేళ్లుగా సంక్షేమం పేరుతో దగా చేస్తున్నారు. సగానికి పైగా జనాభా ఉన్నప్పటికీ జీసీలకు బడ్జెట్ కేటాయింపులు, అందిస్తున్న సంక్షేమంలో చేస్తున్న మోసాన్ని తెలుసుకున్నపుడే బీసీల బలం జగన్ రెడ్డికి తెలిసొస్తుంది. ఒకే అబద్ధాన్ని పదేపదే చెబుతూ.. బీసీలను ఇంకా వయవంచనకు గురి చేస్తున్నారు. రూ.75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. 8వేల ఎకరాలకు పైగా అసైన్డ్ భూములు లాక్కున్నాడు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కుదించాడు. విద్యా పథకాలు దూరం చేసి చదువుకోకుండా చేస్తున్నాడు. 28 బీసీ పథకాలు రద్దు చేశాడు. అయినా బీసీలను ఉద్ధరించానని చెప్పుకుంటున్నాడు. బీసీలు అంతా జగన్ రెడ్డి చేస్తున్న దగాపై అవగాహన పెందితే జగన్ రెడ్డికి శ్రీకృష్ణ జన్మస్థానమే దిక్కని తెలిసే బీసీలను విడగొట్టి రాజకీయం చేస్తున్నాడు. మనం అవగాహన చెందడమే కాకుండా, మనతోటి వారికి కూడా జగన్ రెడ్డి దగా గురించి వివరించాలని పిలుపునిచ్చారు.

కోనేరు సురేష్ మాట్లాడుతూ ఎన్నికల కోసం ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎంత ప్రచారం చేసినా, ఎన్నికల జాబితా సరిగా లేకుంటే ఎవరూ ఏమీ చేయలేమని, ఓటర్ల విషయంలో పక్క ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి ఒక్క సభ్యుడు కూడా తమ పరిధిలోని ఓటర్ జాబితాను ప్రతి మూడు నెలలకు ఒకసారి పరిశీలించి జాబితాను సరి చూసుకోవాలి. ఓటర్ జాబితాను మేనిప్యులేట్ చేయడంలో జగన్ రెడ్డి సిద్ధహస్తుడని, దొంగ ఓట్ల చేరికలపై జగన్ రెడ్డి ఎక్కువగా దృష్టిపెట్టినందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీసీ సెల్ సాధికార సమితి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గంజాం రాఘవేంద్రలి మాట్లాడుతూ బీసీ సెల్ తరపున మనం ఎన్ని కార్యక్రమాలు చేసినా, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లకుంటే ప్రయోజనం ఉండదు. అందుకే సోషల్ మీడియా వినియోగంపై బీసీలు అవగాహన పొందాలి. గ్రామగ్రామాన ఉండే బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లి హోరెత్తిద్దామని, జగన్ రెడ్డికి బీసీల సత్తా ఏంటో చాటిచెబుదామన్నారు.

కార్యక్రమంలో సాధికార కమిటీల కోఆర్డినేటర్ కాకినాడ రామారావు, రాజమండ్రి నారాయణ, సాధికార కమిటీల కన్వీనర్లు ఏర్రబోతు రమణ రావు(నాగవంశం), తుపాకుల అప్పారావు (దాసరి), మళ్ళ సురేంద్ర (గవర), వెంకట సత్యనారాయణ (అతిరస) సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాజీ ఉపరాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిసిన కోడెల కుటుంబ సభ్యులు

భారత మాజీ ఉపరాష్ట్రపతి, కోడెల కుటుంబానికి అత్యంత ఆప్తులు ముప్పవరపు వెంకయ్య నాయుడును కోడెల కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు 75వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని పేరు పై విశిష్ట సేవా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును గుంటూరు పట్టణంలోని ఐబి గెస్ట్ హౌస్ వద్ద కోడెల కుటుంబ సభ్యులు అయినా కుమారుడు కోడెల శివరామ్, పద్మప్రియ దంపతులు, కుమార్తె పూనాటి విజయలక్ష్మి, మనోహర్ దంపతులుతో పాటుగా కోడెల శివప్రసాదరావు మనుమలు పుష్పగుచ్ఛములతో తమ అభిమాన నేతతో ఆత్మీయ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కోడెల కుటుంబ సభ్యుల యోక్షమాలను పేరుపేరునా అడిగి తెలుసుకొని కోడెల శివ ప్రసాద్ రావుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కోడెల కుమారుడు డాక్టర్ కోడెల శివరామ్ ను ప్రత్యేకంగా అభినందించి కోడెల ఆశయాల కొనసాగింపులో కుటుంబానికి ఆత్మీయుడిగా అన్ని విషయాల్లో అండదండలుగా నిలబడతానని తెలుపుతూ శివరామ్ కుమారులు గౌతం టెన్నిస్ క్రీడలో రాణించడాన్ని, చిన్న కుమారుడు జయ ఆదిత్య తెలుగు భాషలో మంచి పట్టు సాధించడాని అభినందించారు. కోడెల శివప్రసాదరావు అల్లుడు ప్రముఖ వైద్యులు డాక్టర్ మనోహర్ కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ ఆయన కుమారులు హరి శంకర్, ప్రణవ్ లను వైద్య వృత్తిలో రాణించడాన్ని అభినందించారు. అనంతరం స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావుతో కలిసి ఎక్కువ కాలం పని చేసిన రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులను యువనేత డాక్టర్ కోడెల శివరామ్ వెంకయ్య నాయుడుకు పరిచయం చేశారు.

## అనంతపురంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి



అనంతపురం 7,44 డివిజన్లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు టిడిపి శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ, వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. ఒక్క ఛాన్స్ అని నమ్మి మోసపోయామని, పలువురు మహిళలు వాపోయారు. వచ్చే ఎన్నికలలో బుద్ధి చెబుతామన్నారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు మాట్లాడుతూ నగరంలో గత ప్రభుత్వంలో మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి చేసిన అభివృద్ధి గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, అభివృద్ధికి పట్టం కట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు, డివిజన్ ఇంచార్జిలు, బూత్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# జగన్ అసమర్థత వల్లే థాయిలాండ్ జైల్లో తెలుగువారు: వర్ల రామయ్య

గుడివాడలో కేసినో జరిగిన నాడే ముఖ్యమంత్రి చర్యలు తీసుకొని ఉంటే, నేడు వందలాది మంది తెలుగువారు థాయ్ లాండ్ జైల్లో మగ్గేవారు కాదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో వర్ల రామయ్య విలేకరులతో మాట్లాడాతూ "తనబిడ్డ తోటకూర దొంగతనంచేసిన రోజునే, ఆ తల్లిదండ్రులు అతన్ని మందలించినట్ట యితే, వాడు పెరిగిపెరిగి అంతర్జాతీయ దొంగగా మారేవాడుకాదు. అని నేనెందుకు చెబు తున్నాను అంటే ఇది జగన్మోహన్ రెడ్డిగారికి వర్తిస్తుందని. రాష్ట్రానికి శాంతిభద్రతలు కాపాడా ల్సిన జగన్మోహన్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా, ఆనాడు 2022 జనవరి 14, 15, 16వ మూడురోజులు గుడివాడలోదాదాపు రూ.250 నుంచి రూ.500 కోట్ల వరకు మనీలాండ రింగ్ జరిగింది. చికోటిప్రవీణ్ నేత్రత్వంలో బూతులమంత్రి కొడాలి వెంకటేశ్వరరావు కేసినో పెట్టాడు, ఎంతోమంది తెలుగుమహిళల పుస్తెలుతెగి మంటల్లో కాలిపోయాయి. వేలాది ఎకరాలు కేసినో నిర్వాహకులచేతుల్లోకి పోయినయి. అక్కడే ప్రో నోట్లు, దస్తావేజుల మార్పిడి జరిగి కొన్నికుటుంబాలు సర్వనాశనమయ్యాయని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నా నేత్రత్వంలో నిజనిర్ధారణ కమిటీ వేశారు. ఆ కమిటీ గుడివాడ వెళ్తే గుడివాడ రానివ్వరా మమ్మల్ని. నిజంగానే ముఖ్యమంత్రి , మీకు అవినీతిపరులు నిరోధించాలన్న ఆలోచన మీకుంటే, తప్పుడుపనులు నిరోధించాలన్న ఆలోచన మీకుఉన్నట్టయితే, ఇంతమంది తెలుగుమహిళ ల పుస్తెలుతెగి, మంటల్లోకాలిపోతే వేలాదిఎకరాలు ఆనిర్వాహకులు, బూతులమంత్రి ఖాతా లోకి వెళితే, మీరు ఆరోజున నిజనిర్ధారణకమిటీని అడ్డుకునే వారు కాదుకదా? పైగా మీరు మీ పోలీస్ యంత్రాంగం, అధికారయంత్రాంగం అక్కడేం జరగలేదని అబద్ధాలు వల్లెవేశారు. జరిగిందని బ్రహ్మాండంగా మేం వీడియోక్లిప్పింగ్స్ చూపించాం. బూతుల మంత్రి ఇలాఖాలో అతని కన్వెన్షన్ సెంటర్లో జరిగిందనిచెప్పి సాక్ష్యాధారాలు ఇస్తే మాట్లాడలేదు. అక్కడిపోలీస్ అధికారులు నూజివీడు డీఎస్పీని ఎంక్వైరీ అధికారిగా వేశామన్నారు. మేంవెళ్తే మమ్మల్ని ఊర్లోకి రానివ్వలేదన్నారు. మా కార్లన్నీ పగలగొట్టారు. మమ్మల్ని అరెస్ట్ చేశారు. పామర్రుపోలీస్ స్టేషన్లో పెట్టారు. తోటకూర దొంగతనం జరిగిన నాడే ముఖ్యమంత్రి ఆయన విధినిర్వహణ ఆయన చేసినట్టయితే, ఈనాడు వందమంది తెలుగువారు, మనరాష్ట్రానికి చెందినవారు థాయ్ లాండ్ జైల్లో మ్రగ్గేవారు కాదుకదా! ఈరోజున వాళ్లందరూ జైల్లోఉన్నారు. మీరే బాధ్యు లుదానికి గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి . మీనిర్లక్ష్యం వల్ల, అసమర్థత వల్ల, అవి నీతికి పాల్పడటం వల్ల, మీ మంత్రి అవినీతిని మీరుప్రోత్సహించడంవల్ల, మీమంత్రి అవినీతిని మీరుఎంకరేజ్ చేయడం వల్ల వందమంది తెలుగువాళ్లు అక్కడ థాయ్ లాండ్ జైల్లో, బ్యాంకాక్ జైల్లో మగ్గుతున్నారు. మీకు చంచల్ గూడ జైలేతెలుసు. ఆ బ్యాంకాక్ జైల్లు తెలియవు. వందకుటుంబా కు ఏంసమాధానం చెబుతారు గౌరవముఖ్యమంత్రి ? మీరేకదా కారణం. మీ అసమర్థ పరిపాలన కాదా.. మీ అవినీతి ఆలోచన కాదా? మీ మంత్రి ఆబూతులమంత్రికి మీరిచ్చిన వత్తా సుకాదా? మీ సజ్జల రామకృష్ణారెడ్డికి అందులో వాటా ఉందని అందరూ అనుకోలేదా? 500 కోట్ల రూపాయల మనీలాండరింగ్ జరిగితే కిమ్మనకుండా కూర్చుంటారా మీ ప్రభుత్వ యంత్రాంగం? ఎంత సిగ్గుచేటు మంత్రి ? హి బికమ్ ఏ లాఫింగ్ స్టాక్ నౌ. ఇప్పుడదే చికోటి ప్రవీ ణ్ బ్యాంకాక్ లో దొరికినాడు, పటాయా టౌన్ లో. హెూటళ్లు అతనే తీసుకుంటాడట. ఇక్కడి నుంచి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి జనాల్ని తీసుకెళ్లి పెట్టాడు. మనవాళ్లు వందమందిపైన ఉన్నారు.కొందరు పారిపోయారంట ఎటుపోయారో, ఎలా వచ్చారో అని ప్రశ్నించారు. వారి పాస్ పోర్టులు అక్కడి పోలీస్ అధికారుల వద్ద ఉన్నాయి. అసలు వాళ్లు ఎలా తిరిగొస్తారు. ఆకుటుంబాలేం టి? బ్యాంకాక్ నుంచి ఎలా తిరిగోస్తారు? అసలు చీమకుట్టినట్టు ఉందా? మీరు గుండెలమీద చెయ్యేసుకోండి ముఖ్యమంత్రి , గుండెలమీద చెయ్యేసుకోండి సజ్జల రామకృష్ణారెడ్డి . ఆ గుండె విలువతెలియని బూతులమంత్రిని అనను నేను. మీరు బాధ్యులు అంటున్నాను. వందకుటుంబాలు చెల్లాచెదురు



అయిపోయాయి. బ్యాంకాక్ వెళ్లి, అక్కడ కేసినో క్రీడ ఆడి, జైలుపాలైన మాఇంటిపెద్ద ఎలా తిరిగొస్తాడు అని ఆలోచనతో బాధపడుతున్నారు. దానికి మీరు ఏంసమాధానం చెబుతారు అని అడుగుతున్నాను. ఎస్పీకి చెప్పాం. డీఐజీకి చెప్పాం. డీఐజీ ఆరోజున దొరక్కుండా పారిపోయాడు. డీజీకి రిప్రంజటేషన్ ఇస్తామంటే దట్ వండర్ ఫుల్ డీజీ రోడ్డుమీద రిప్రంజటేషన్ తీసుకున్నారు. అంటే మీరందరూ భాగస్తులా ఇందులో?

సీఎంకి తెలుసు. అందుకని మీరు మీ విధినిర్వహణలో నిరాసక్తతగా ఉంటారా? ఈరోజు మీరందరూ ఏంసమాధానం చెబుతారు? ముఖ్యమంత్రి , ఈ ప్రభుత్వం ఏంసమాధానం చెబుతారు? ఆ వందకుటుంబాలు ఇప్పుడొచ్చి మీ ఆఫీసుముందు కూర్చుంటే, మా ఇంటి వాళ్లు అక్కడికెళ్లారు, వాళ్లను తీసుకురండి అంటే ఏంచెబుతారు? అసలు దానిగురించి ఏమై నా ప్రయత్నంచేస్తున్నారా మీరు ముఖ్యమంత్రి ? అసలు ఆలోచన ఉందా మీకు ముఖ్య మంత్రి ? ఏమీకిమ్మనకుండా నేను అడుగుతున్నా ఈరోజున ముఖ్యమంత్రిని. నూజివీడు డీఎస్పీతో ఎంక్వైరీ వేశామన్నారు. శాసనసభలో మావాళ్లు మాట్లాడితే, నూజివీ డు డీఎస్పీ రిపోర్ట్ రానివ్వండి అన్నారు. ఆ రిపోర్ట్ వచ్చిందా లేదా ఇప్పటికి. సంవత్సరంన్న ర పైన అయ్యింది. నూజివీడు డిఎస్పీ రిపోర్ట్ గుడివాడ కేసినోపై వచ్చిందా లేదా అని అడుగు తున్నాను. అసెంబ్లీలో రిపోర్ట్ సమర్పించారా లేదా? ఆ రిపోర్ట్ బహిర్గతం చేయమని నేను డిమాండ్ చేస్తున్నా, గౌరవముఖ్యమంత్రిని. నూజివీడు డీఎస్పీ మిస్టర్ శ్రీనివాస్. ఎవరైతే ఎం క్వైరీ ఆఫీసర్ గా కేసినో మీదచేశారో ఆరిపోర్ట్ ను మీకు, మీ ప్రభుత్వానికి ధైర్యముంటే బయ టపెట్టమని డిమాండ్ చేస్తున్నా. ఎంతమంది ఉసురు పోసుకుంటారండీ? ఆ జైల్లో అన్నీ అక్కడే, అక్కడ దొరికినవారికి. ఈ బూతులమంత్రిని నమ్ముకొని, ముఖ్యమం త్రిని నమ్ముకొని, చికోటి ప్రవీణ్ ను నమ్ముకొని ఈరోజున అక్కడజైల్లో మగ్గుతున్నారు వాళ్లం దరూకూడా. కనీసం ఇక్కడినుంచి ఒకటీమ్ ను పంపించారా మీరు? తెలివైన అడ్వకేట్స్ తో టీమ్ ను పంపించి, కనీసం మనరాష్ట్రం వాళ్లను వెనక్కుతెప్పించే ఏర్పాటుఏమైనా చేస్తున్నా రా? మీరుకదా.. వాళ్లు జైల్లో ఉండటానికి బాధ్యులు, మీ ప్రభుత్వంకదా. మీ బూతు లమంత్రి కాదా.. మీ సజ్జల కాదా? స్వయంగా మీరుకాదా? సమాధానంచెబుతారా? ఆ రిపోర్ట్ను ఎందుకుదాస్తున్నారు. డీఎస్పీ రిపోర్ట్? ఎంతకాలమండి? ఆరోజున ఆ ఎస్పీ వారం రోజుల్లో ఇవ్వమన్నారు. రిపోర్ట్ ఇవ్వమని డీఎస్పీని అడిగినందుకు అతన్ని ఎన్ని ఇబ్బం దులు పెట్టారు. ట్రాన్స్ ఫర్ చేశారు. ఇదీ మీ వ్యవహారశైలి. దొంగలు దొంగలుఊళ్లు పంచుకు న్నట్టు, మీకు అనుకూలంగా, మీ దొంగతనాలకు అనుకూలంగా ఉండే పోలీసు ఆఫీసర్లు ఉం టారు. ఆ డీఎస్పీ కూడా అక్కడ నాలుగేళ్లు ఉన్నాడు గుడివాడ డీఎస్పీ, అతనికి తెలియ కుండా జరిగిందా ఇది? కేసినో జరిగిన దగ్గరనుంచి అతనే దగ్గరుండి చేయించాడు అక్కడ. అ అయినా ఏమీతెలియనట్టే ఉంటారు. అందుకే రాష్ట్రప్రజలారా గమనించండి. వందమంది మనవాళ్లు అక్కడ జైల్లో మగ్గు తున్నారు. బికాజ్ ఆఫ్ దిస్ గవర్నమెంట్, ఈముఖ్యమంత్రి వల్ల, ఈ సజ్జల రామకృష్ణారెడ్డి వల్ల, ఈ బూతులమంత్రి వల్ల. చికోటీ ప్రవీణ్ చెప్పాడు. వంశీ ఈజ్ మై ఫ్రెండ్ వంశీ అంటే గన్నవరం ఎమ్మెల్యే, నాని ఈజ్ మై ఫ్రెండ్. గన్నవరం ఎమ్మెల్యే వంశీ నాస్నేహితుడు. గుడి వాడ ఎమ్మెల్యే నాని నా స్నేహితుడు. ఆ స్నేహితులే కదాఇప్పుడు వందమంది కొంపముం చింది? అవును మీకు చీమకుట్టినట్టు ఉందా అని అడుగుతున్నా. వంశీని, నానీని? వంద మంది మీ వాళ్లు థాయ్ లాండ్ జైల్లో ఉంటే, మీకు చీమకుట్టినట్టు ఉందా? ముఖ్యమంత్రిని అడుగుతున్నా మీకు చీమకుట్టినట్టు ఉందా? మీ తమ్ముడు గురించి మీ బాబాయ్ గురించి (అంటే జైల్లోఉన్నబాబాయ్ గురించి. చనిపోయిన బాబాయ్ కాదు) బాధపడుతు న్నారు తప్పితే, ఇప్పుడు వందమంది దాకా ఉన్నారట! కనీసం ఆలిస్ట్ అయినా తెప్పించుకున్నారా? హౌ మెనీ ఫ్రమ్ అవర్ స్టేట్ హ్యావ్ బీ న్ అరెస్టెడ్ దేర్, హౌమెనీ ఆర్ ఇంప్రిజన్ డ్. అసలు ఉందా ఆ లిస్ట్ ఉందా ఈ ప్రభుత్వం దగ్గర? కనీసం ఆ కుటుంబసభ్యులకు చెప్పారా? మీ వాళ్లు బ్యాంకాక్ జైల్లో మగ్గుతున్నారని. ఏమి ప్రభుత్వమండీ మీది? చెత్తప్రభుత్వంకాదా గౌరవముఖ్యమంత్రి ? మూడురోజుల నుంచి అక్కడ బ్యాంకాక్ జైల్లో ఉంటే, కనీసం ఆ కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వరా మీ రు? ఆ కుటుంబ సభ్యులకు తెలియచేయరా మీరు? మీవాళ్లు అక్కడ ఫలానాజైల్లో ఉన్నాడు, వెళ్లి చూడండి అనిచెప్పరా? మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు ఇప్పుడు? బ్యాంకాక్ జైల్లో మగ్గిపోతున్న మనవాళ్లను వెనక్కుతీసుకురావడానికి ముఖ్యమంత్రి . మీరే మీ ఫోర్ట్ ఫోలియోనే అది. ఏంచర్యలు తీసుకుంటున్నారు మీరు అని ఆ జైల్లోఉన్నవారి తరుపు న, తెలుగుదేశంపార్టీ నాయకుడిగా నేను అడుగుతున్నాను. మొట్టమొదటినుంచీ ఈ కేసినోలో న్యాయంచేయండి అని తిరుగుతున్నవాడిగా నేను అడుగుతున్నాను. ఏమి సమా ధానం చెబుతారు మీరు అనికూడా నేను అడుగుతున్నా. మీ నిర్లక్ష్యంవల్ల ఈరోజున అంత మంది జైల్లో ఉన్నారు గౌరవముఖ్యమంత్రి . అసెంబ్లీలో రిపోర్ట్ ను బయటపెట్టరు, మేం అడిగినదానికి సమాధానంచెప్పరు. ఆ డీఎస్పీ రిపోర్ట్ ఏమైందో ఎవరికీ తెలియదు. తర్వాత మన హైద్రాబాద్ లో కూడా ఇతను ఇలాగే ఒక ఫామ్ హౌస్లో కేసినో కండక్ట్ చేస్తే పోలీసులు అరెస్ట్ చేశారు. ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రంగంలోకిదిగింది హైదరాబాద్లో. అప్పుడన్నా గుడివాడలో కూడా చేశారని మీరుచెప్పారా ? మీ పోలీసులు చెప్పారా ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కి? మీ ప్రభుత్వం ఏమైనా లెటర్ రాసిందా? మా గుడివాడలో చేశారు. ఎంక్వైరీ చేయండి అని లెటర్ రాయాల్సిన నైతికబాధ్యత మీకు లేదా ముఖ్యమంత్రి ? ఇదొక ప్రభుత్వమా? ఇది ప్రజాస్వామ్యప్రభుత్వమా? ఎప్పుడైతే ఈ చికోటి ప్రవీణ్ అక్కడ దొరికాడో, ఎప్పుడైతే ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రంగం లోకి దిగిందో, దిగినవెంటనే మీరు అప్పుడు వాళ్లకు లేఖరాయవద్దు, ఇక్కడకూడా జరిగింది. దాదాపు 500కోట్ల రూపాయలు మనీలాండరింగ్ జరిగినట్టుగా తెలుస్తోంది, ఎంక్వైరీ చేయండి అని మీరులేఖ రాశారా? లేదు.

తరువాత ఇన్ కంటాక్స్ వాళ్లుకూడా నాకు నోటీసు పంపారు. 500కోట్లరూపాయల మనీ లాండరింగ్ జరిగిందని కంప్లైంట్ చేశారు.. మీదగ్గరున్నఇన్ ఫర్మేషన్ తీసుకురండి అని గతసంవత్సరం డిసెంబర్లో మాకు లెటర్ రాస్తే, నేను సమాచారమంతా ఇచ్చాను ఇన్ కంటా క్స్ కి. ఇదేమీ అయిపోలేదు ముఖ్యమంత్రి . మీరు ముఖ్యమంత్రి పీఠంనుంచి దిగిన త ర్వాతకూడా వెంటాడుతుంది. ఆ బూతులమంత్రి అనుకుంటున్నాడు అయిపోయిందని, అయిపోలేదు. మీ పీకకు చుట్టుకుంటుంది ఇది. ఇంతమంది ఉసురు, ఇన్నికుటుంబాలు నాశనం అవ్వడం ఈఉసురు ఊరికేపోదు అనికూడా నేను తెలియచేస్తున్నా. అందుకే నేను ఈ న ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నా. మీ అసమర్థతవల్లే అంతమంది జైల్లోఉన్నారు. వారిని ఎలా వెనక్కు తీసుకువస్తున్నారో రాష్ట్రప్రజలకు తెలియచేయండి అని కూడా తెలియచేస్తున్నా. ఇప్పటికైనా డీఎస్పీ రిపోర్ట్ బయటపెట్టి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోండి. ఇప్పటికైనా మించిపోయిందిలేదు. బూతులమంత్రిని లోపలేయండి. బూతుల మంత్రిని అరెస్ట్ చేయండి. అతనే దీనికి బాధ్యుడు. ఎవరైతే ఈకేసినో నిర్వహణ వెనకున్నారో వాళ్లందరినీ అరెస్ట్ చేయండి. ఇప్పటికైనా మించిపోయిందిలేదు. కనీసం ఇప్పటికైనా ముఖ్య మంత్రి కళ్లుతెరిచారు అనుకుంటారు. అరెస్ట్ చేయండి, 500కోట్ల రూపాయల మనీలాండరింగ్ గురించి మీరు రాయండి ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కి. ఎంక్వైరీ చేయమని. అప్పుడన్నా మీకు కాస్తన్నా గౌరవం మిగులుతుందన్నారు.

చైతన్యరథం

# ప్రాథమిక విద్యకు పంగనామాలు, ఉన్నత విద్యకు మంగళం

- టిడిపి అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు -



మాయమాటలు, మోసాలు తప్ప జగన్మోహన్ రెడ్డికి మరొకటి తెలియదని, అన్నివర్గాల అభ్యున్నతికి అత్యంత కీలకమైన విద్యారంగాన్ని ముఖ్యమంత్రి సర్వనాశనం చేశాడని, నాడు-నేడు అంటూ ఆర్భాటంగా కబుర్లుచెప్పిన వ్యక్తి, విద్యార్థులు, యువతకు విద్యను దూరంచేశాడని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడాతూ 4ఏళ్లలో ప్రాథమిక విద్యకు పంగనామాలుపెట్టిన జగన్, జీవోనెం-77తో ఉన్నతవిద్యకు మంగళం పాడి, దళిత, బీసీవిద్యార్థుల నోట్లో మట్టికొట్టాడు. "వైసీపీ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలు, దళితులకు విద్య అందని పండే అయ్యింది. ముఖ్యమంత్రి మాటలతో మసిపూసి మారేడుకాయ చేయడం తప్ప, ఆచరణలో పేదలకు విద్యను అందించేందుకు తీసుకున్న చర్యలు శూన్యం. చంద్రబాబు పేదలకుప్రాథమిక విద్యను అందించడానికి పాఠశాలలు నెలకొల్పితే, వాటిని జగన్ మూసేశాడు. ప్రాథమిక విద్యకు పంగనామాలు పెట్టిన జగన్, జీవోనెం-77తో ఉన్నతవిద్యకు మంగళం పాడి, అంతిమంగా దళిత, బీసీవిద్యార్థుల నోట్లో మట్టికొట్టాడు. చంద్రబాబు విద్యఆవశ్యకతను గుర్తించి, ప్రాథమిక విద్యదశ నుంచే విద్యార్థులకు స్కాలర్ షిప్పులు అందించాడు. ఫీజు రీయింబర్స్ మెంట్ నిధుల్ని ఎప్పటికప్పుడు విద్యార్థులకు ఇబ్బందిలేకుండా అందించిన ఘనత టీడీపీప్రభుత్వా నిదే. 16లక్షలమంది విద్యార్థులకు చంద్రబాబు ఒకేసారి ఫీజు రీయింబర్స్ మెంట్ అందిస్తే, జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఆ సంఖ్యను 11లక్షలకు కుదించాడు. విద్యార్థుల సంఖ్యను తగ్గించడంతోపాటు, ఫీజురీయింబర్స్ మెంట్‌ను వైసీపీప్రభుత్వం 4విడతలుగా అందిస్తూ విద్యార్థుల భవిష్యత్ ను అగమ్యగోచరంగా మార్చింది. విద్యార్థులకుప్రభుత్వం ఇవ్వాల్సింది కూడా సక్రమంగా ఒకేసారి ఇవ్వలేని ముఖ్య మంత్రి విద్యారంగాన్ని ఉద్ధరించానని చెప్పుకోవ డం సిగ్గుచేటు. వసతి దీవెన, విద్యాదీవెన కింద 4ఏళ్లలో జగన్ విద్యార్థులకు రూ.4,800కోట్లు ఎగ్గొట్టాడు. ఏటా ఫీజురీయింబర్స్ మెంట్ ను 4 విడతల్లో చెల్లించిన ప్రభుత్వం 2023లో కేవలం ఒకసారి మాత్రమే చెల్లించింది. 8సార్లు చెల్లించాల్సిన వసతిదీవెన సొమ్మునికూడా 4సార్లు మాత్రమే చెల్లించి చేతులుదులుపు కున్నారు. 2021లో జగన్ ఒకవిడత ఫీజురీయింబర్స్ మెంట్ నిధు లు ఇవ్వలేదు. అలానే 2022లో కూడా 3 విడతలసొమ్ము ఎగ్గొట్టాడు. ప్రతిసారి రూ.600కోట్ల చొప్పున 4 విడతల్లో విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజురీయింబర్స్ మెంట్ సొమ్ము రూ.2,400కో ట్లు ఎవరిఖాతాల్లోకి వెళ్లాయో జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. సంవత్సరానికి 8 విడతలుగా చెల్లిస్తున్న వసతిదీవెన పథకం సొమ్మునికూడా జగన్ సక్ర మంగా ఎప్పటికప్పుడు విద్యార్థులకు అందించిందిలేదు. ఇప్పటివరకు కేవలం 4విడతల సొ మ్ముమాత్రమే చెల్లించాడు. వసతిదీవెన కిందకూడా జగన్మోహన్ రెడ్డి 4 విడతలసొమ్ము ఎగ్గొ ట్టి, రూ.2,400 కోట్ల వరకు ఎగనామం పెట్టాడు. పత్రికా ప్రకటనల్లో ప్రతిసారి గతప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన సొమ్ము ఎగ్గొట్టింది, తాము చెల్లిస్తున్నాం అనిచెప్పే జగన్మోహన్ రెడ్డి, అతనిప్రభుత్వం ఇప్పుడు బకాయిలకోసం రోడ్డెక్కిన విద్యాసంస్థల యాజమాన్యాలకు ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. గతప్రభుత్వంపై నింద లేస్తున్న జగన్ రెడ్డి, విద్యాసంస్థలకు రూ.450కోట్లు ఎందుకుబకాయిలు పెట్టాడో సమాధానం చెప్పాలి. బకాయిలకోసం కోర్టుల్ని ఆశ్రయించిన విద్యాసంస్థల యాజమాన్యాలకు ఏం సమాధానం చెబుతాడు? ప్రభుత్వం తక్షణమే విద్యాసంస్థలకు బకాయిలు చెల్లించాలని కోర్టులిచ్చిన ఆదేశాలను జగన్ ప్రభుత్వం ధిక్కరించలేదా? కోర్టుల్ని ధిక్కరించిందికాక, యాజమాన్యాలను బెదిరించడం విద్యార్థులజీవితాలతో ఆటలాడటంకాదా? దారికిరాని విద్యాసంస్థల యాజమాన్యాలపై అధికారులతో దాడులుచేయించడం, తప్పుడుకేసులు పెట్టడంపై ఉన్న శ్రద్ధ, విద్యార్థుల జీవితాల పై ఈ ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వం సక్రమంగా డబ్బులు చెల్లించకపోతే, అంతిమంగా నష్టపోయేది విద్యార్థులేనవే ఇంగితజ్ఞానం ఈ ప్రభుత్వా నికి లేకపోవడం బాధాకరం. జీవో-77 వల్లే పీజీ చదివే విద్యార్థుల సంఖ్య రాష్ట్రంలో గణనీయంగా తగ్గిపోయింది అంటున్న గణాంకాలపై ముఖ్యమంత్రి సమాధానమేంటి? దక్షిణ భారతదేశంలో మరీముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో పీజీచదివే విద్యార్థులసంఖ్య గణనీయంగా తగ్గిపోయిందంటున్న గణాంకాలపై ముఖ్యమంత్రి ఏంసమాధానం చెబుతారు? జగన్ ప్రభుత్వం ఉన్నతచదువులు చదివే బీసీవిద్యార్థులకు ఫీజురీయింబర్స్ మెంట్ ఇవ్వకుండా జీవో నెం-77తీసుకొచ్చింది. యూనివర్శిటీల్లో చదివే బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు మాత్ర మే ఫీజురీయింబర్స్ మెంట్ ఇస్తామన్న ప్రభుత్వ జీవో, ఉన్నతచదువులు చదవాలన్న యువత ఆశలపై నీళు చల్లిందనే చెప్పాలి. అన్నివర్గాలతో పోటీపడి, యూనివర్శిటీల్లో సీట్లు పొంది పీజీచదవడం బీసీవిద్యార్థులకు ఎంతవరకుసాధ్యమవుతుందనే ఆలోచన చేయని జగన్మోహన్ రెడ్డి విద్యారంగాన్ని ఉద్ధరిస్తున్నాడంటే ఎలానమ్మాలి? ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎంసెట్ పరీక్షకు 3.12లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే, వారిలో 70వేలమంది ఏపీవిద్యార్థులే ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఫీజురీయింబర్స్ మెంట్ కు ఇస్తానన్న సొమ్ము సక్రమంగా ఇవ్వనందునే ఏపీ విద్యార్థులు పొరుగురాష్ట్రాలవైపు చూస్తున్నారు. ప్రాథమికవిద్య నుంచి ఉన్నతవిద్యవరకు విద్యార్థులకు అందించాల్సిన సొమ్ము సక్రమంగా సకాలంలో జగన్ ప్రభుత్వం ఇవ్వనందునే విద్యార్థులు చదువుకు స్వస్తిచెప్పి పెడదారి పడుతున్నారు. విద్యార్థులకు విద్య, యువతకు ఉద్యోగాలు అందించలేని జగన్, మాదకద్రవ్యాలు గంజాయితో వారి జీవితాల్ని నాశనంచేయడంలో మాత్రం ముందున్నాడు. ఒకవైపు విద్యార్థులకు నాణ్యమైన చదువుని అందించలేని జగన్మోహన్ రెడ్డి, మాదకద్రవ్యాలు గంజాయి వంటివాటిని మాత్రం విద్యార్థులు, యువతకు అందుబాటులో ఉంచుతున్నాడు. వైసీపీనేతల ఇళ్లలోనే గంజాయి, మాదకద్రవ్యాలు లభించేపరిస్థితి వచ్చిందంటే జగన్ ప్రభు త్వం ఎంతగా యువతజీవితాలను నాశనంచేస్తోందో అర్థంచేసుకోవచ్చు. దేశంలో ఎక్కడ డ్రగ్స్ గంజాయి దొరికినా మూలాలు ఏపీతోనే ఎందుకు కనెక్ట్ అవుతున్నాయో ముఖ్యమంత్రి సమా ధానం చెప్పాలి. 4ఏళ్లలో రాష్ట్ర అప్పుని రూ.10లక్షలకోట్లకు పెంచి న జగన్, ఎక్కడా ఏవర్గానికి ఎలాంటి సంక్షేమం లేకుండా చేశాడు. డీ.బీ.టీ విధానంతో పేద ల్ని ఉద్ధరిస్తున్నానంటూ, 10రూపాయలిస్తూ, 100రూపాయలు దోచుకుంటున్నాడు. పాఠశాలలు, కళాశాలల భవనాలకు రంగులేయడంతప్ప జగన్ 4ఏళ్లలో విద్యారంగానికి చేసింది శూన్యమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర విద్యావ్యవస్థను సర్వనాశనంచేసిన జగన్, ఇంగ్లీష్ మీడియం పేరుతో ప్రజల్ని నమ్మించా లని చూశాడు. ప్రతిపక్షాలు ఇంగ్లీష్ విద్యాభ్యాసాన్ని వద్దంటున్నాయని ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేశాడు. పాఠశాలభవనాలకు తనపార్టీ రంగులేయడం తప్ప జగన్ విద్యారంగాని కి, విద్యార్థులకు 4ఏళ్లలో చేసింది శూన్యం. జగన్ విద్యార్థులకు ఇచ్చేసొమ్ముని వాయిదాల పద్ధతిలోకాకుండా ఒకేసారి చెల్లించాలి. పీజీ విద్యార్థులకు కూడా ఎక్కడచదివినా ఫీజు రీయింబర్స్‌మెంట్ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. టీడీపీప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, స్టడీసర్కి ళ్లు, విదేశీవిద్య వంటి పథకాలతో విద్యారంగాన్ని, విద్యార్థుల్ని ఉద్ధరిస్తే, జగన్మో హన్ రెడ్డి మాత్రం కల్లబొల్లిమాటలు, మోసాలతో భావితరాల జీవితాల్ని నాశనంచేశాడు." అని మాణిక్యరావు స్పష్టంచేశారు.

## గుంటూరు నగరపాలక సంస్థలో భారీ అవినీతిపై కలెక్టర్‌కు వినతి: నసీర్



గుంటూరు నగరపాలక సంస్థలో జరుగుతున్న అవకతవకలు, అవినీతిపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డికి గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ నసీర్ అహ్మద్ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నాలుగేళ్ల పాలనలో నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోయినా అవినీతిని మాత్రం బాగా పెంచి పోషిస్తుందన్నారు. కౌన్సిల్ హాల్ పునర్నిర్మాణంలో ప్రజాప్రతినిధులతో సంప్రదించకుండానే టెండర్లు వేయకుండానే పనులు అప్పగించేశారని, రూ. 6.50 కోట్లతో గాంధీ పార్క్ పనులు చేపడితే అందులో రూ.2 కోట్లకు మాత్రమే టెండర్లను పిలిచి మిగిలిన 4 కోట్ల పనులు నామినేషన్ పద్ధతిలో అనుయాయులకు కట్టబెట్టారని ధ్వజమెత్తారు. స్థానిక మేయర్‌పై తమకు నమ్మకం లేదని, డివిజన్లలో పనులు చేపట్టడానికి నిధులివ్వడం లేదని అధికార పార్టీ నేతలే విమర్శలు చేయడం వాస్తవ పరిస్థితులకు అద్దం పడుతుందన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అవినీతికి, అక్రమాలకు పాల్పడుతున్నవారిపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని కోరినట్లు తెలిపారు. తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా కుమార్తె అధికారిక కార్యక్రమాల్లో ఏవిధంగా పాల్గొంటారని, ఆమెకు ఉన్న అర్హత ఎంటో చెప్పాలని నసీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శులు దాసరి రాజామాస్టారు, చిట్టాబత్తిన చిట్టిబాబు, కార్పొరేటర్ యల్లావుల అశోక్, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గోళ్ళ ప్రభాకర్, సొపాటి రత్నం, మహంకాళి నరసింహారావు, బత్తిన శంకర్, పఠాన్ జమీర్, బండ్లమూడి మధు, కే.ఎం.ఈ. హుస్సేన్, శ్రీను నాయక్, గుడిమెట్ల దయారత్నం, కొనకళ్ళ సత్యం, రబ్బానీ, నాయబ్ రసూల్, గుడిపల్లి నవీన్, ఏల్చూరీ కిరణ్, సురే శ్రీనివాసరావు, లక్ష్మయ్య, కోసూరి సతీష్, జిలాని, ఖుమ్రుద్దీన్, డివిజన్ల అధ్యక్ష, కార్యవర్గంతో పాటు కార్పొరేటర్ అభ్యర్థులు, క్లస్టర్ ఇంచార్జిలు, రాష్ట్ర పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ అన్నీ అనుబంధ కమిటీల సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేను పిల్లిని కాదు...వేటాడేపులిని

(మొదటి పేజీ తరువాయి)



పెత్తందారులకు,పేదలకు మధ్య యుద్ధం జరుగుతుంది అంటున్న జగన్ ఆయన దేశంలోనే ఎక్కువుగా డబ్బున్న సీఎం ఎలా అయ్యాడో చెప్పే దమ్ముందా? లక్ష కోట్లు సంపాదించడానికి సీక్రెట్ ఏంటో జగన్ పేదలకు చెప్పగలడా? ఆయన దేశంలోనే ధనిక సీఎం కానీ ఏపీ ప్రజలు మాత్రం ఎప్పటికీ పేదరికంలోనే ఉండాలని జగన్ కోరుకుంటాడు. అందుకే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అడ్డుక్కునే పరిస్థితికి తీసుకొచ్చాడు. పేదరికం లేని రాష్ట్రం చూడాలన్నది మీ లోకేష్ కోరిక. అందుకే యువగళం పాదయాత్ర మొదలు పెట్టాను. పేదల గొంతు వినిపించడానికే యువగళం ప్రారంభించానని లోకేష్ చెప్పారు.

### కేక పుట్టించిన కోడుమూరు

కోడుమూరు కేక పుట్టించింది. ఇక్కడికి వచ్చిన జనాన్ని చూస్తే జగన్ కి గుండెదడ మొదలవ్వడం ఖాయం అని లోకేష్ పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి ఇద్దరు ముఖ్యమంత్రులను ఇచ్చిన నియోజకవర్గం కోడుమూరు. దళిత వర్గానికి చెందిన దామోదరం సంజీవయ్య గారు కోడుమూరు నుండి గెలిచి ముఖ్యమంత్రి గా పనిచేసారు. ఉమ్మడి రాష్ట్రానికి రెండు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కోట్ల విజయ భాస్కర రెడ్డి గారు కోడుమూరు నియోజకవర్గానికి చెందిన వారే. సుంకుల పరమేశ్వరి ఆలయం. గోరంట్ల లక్ష్మి మాధవస్వామి దేవాలయం ఉన్న పుణ్య భూమి కోడుమూరు. సుంకేసుల బ్యారేజ్ కి పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు శంకుస్థాపన చేస్తే చంద్రబాబు గారు పూర్తి చేశారు. ఎంతో గొప్ప చరిత్ర ఉన్న కోడుమూరు నేల పై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టమన్నారు.

### బాబాయ్ మర్డర్ కేసు రోజుకో మలుపు

బాబాయ్ మర్డర్ మిస్టరీ రోజుకో మలుపు తిరుగుతుంది. మర్డర్ అర్ధరాత్రి 2.30 కి జరిగితే తెల్లవారుజామున 4.30 కి లోటస్ పాండ్ మీటింగ్ లో ఉన్న నలుగురు ముఖ్యమైన వ్యక్తులకు గుండెపోటుతో బాబాయ్ చనిపోయాడు అని చెప్పాడు జగన్. అంటే అప్పటికే కుట్లు వేసి కట్టుకట్టే కార్యక్రమం పూర్తిచేసారు. ఆ మీటింగ్ లో ఉన్న నలుగురిని విచారిస్తే నిజమైన మాస్టర్ మైండ్ దొరికిపోవడం ఖాయం అని లోకేష్ పేర్కొన్నారు. జగన్ అండ్ కో డ్రామాలు చూసిన తరువాత నాకు ఒక కథ గుర్తొచ్చింది. జగన్నాథం అనే ఒక వ్యక్తి ఒక కేసులో ముద్దాయిగా ఉన్నాడు. అతన్ని పోలీసులు జడ్జ్ గారి ముందు ప్రవేశపెట్టారు. జడ్జ్ గారు ఏమైనా చెప్పుకునేది ఉందా అని జగన్నాథంని అడిగారు. తండ్రి, బాబాయ్ లేని అనాథని దయచేసి నన్ను వదిలిపెట్టండి అని జడ్జ్ గారి ముందు ఏడ్చాడు. జగన్నాథం బాధని చూసి జడ్జ్ గారు కరిగిపోయారు. ఏ పాపం తెలియని అమాయకుడిని, అనాథని ఎలా అరెస్ట్ చేశారయ్యా అని పోలీసుల్ని ప్రశ్నించారు జడ్జ్ గారు. అయ్యా తండ్రి ని బాబాయ్ ని లేపేసింది జగన్నాథమే అని పోలీసులు జడ్జ్ గారితో అన్నారు. అది విన్న జడ్జ్ గారు షాక్ కి గురయ్యారు. జగన్నాథం ఎంత గొప్ప యాక్టరో జడ్జ్ గారికి అర్థమయ్యిందని లోకేష్ చెప్పారు.

### రజనీకాంత్ ను చూసి ప్యాంటు తడుపుకుంటున్నారు

నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాల్లో సూపర్ స్టార్ రజనీకాంత్ పాల్గొన్నారు. ఎన్టీఆర్ తో ఉన్న అనుబంధం, చంద్రబాబు విజన్ గురించి మాట్లాడారు. రాజకీయాల గురించి మాట్లాడలేదు. వైసిపి గురించి అసలే మాట్లాడలేదు. చంద్రబాబు గొప్పతనం గురించి రజనీకాంత్ చెప్పడం చూసి జగన్ టీవీ పగలకొట్టాడు అంట. రజనీకాంత్ ఎప్పుడో చెప్పారు నాన్నా పందులే గుంపుగా వస్తాయి సింహం సింగిల్ గా వస్తుంది అని. ఆయన సింగిల్ గా వచ్చి వెళ్ళిపోయాడు. వైసిపి వాళ్ళు గుంపులుగా వచ్చి హడావిడి చేస్తున్నారు. ఆయన ఒక్కసారి చెబితే 100 సార్లు చెప్పినట్టే. అందుకే వైసిపి వాళ్ళు ప్యాంట్లు తడిపేసుకుంటున్నారు అని లోకేష్ ఎద్దేవా చేశారు.

### తండ్రిని పొగిడినా తట్టుకోలేడు

జగన్ ది శాడిస్టు స్వభావం. అతన్ని తప్ప వైఎస్ గారిని పొగిడినా తట్టుకోలేడు. అందుకే పేరు మార్చాను శాడిస్టు జగన్ అని పెట్టాను అని లోకేష్ చెప్పారు. ప్రజల సమస్యలు తీర్చే ప్రజావేదిక కూల్చిన వారిని శాడిస్ట్ అనే అంటాం. ప్రకృతి ని విధ్వంసం చేస్తూ రుషికొండకు గుండు కొట్టిన వాడిని శాడిస్ట్ అనే అంటాం. మూడు రాజధానుల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి ఆనంద పడేవాడిని శాడిస్ట్ అనే అంటాం. శాడిస్టు జగన్ పెద్ద ఫిట్టింగ్ అండ్ కట్టింగ్ మాస్టర్. ఆయన ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతాను. శాడిస్టు జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాను మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు అని లోకేష్ హెచ్చరించారు.

### దమ్ముంటే ఆ స్టిక్కర్లు బిల్లులమీద అంటించు

శాడిస్టు జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి అని లోకేష్ సవాల్ చేశారు. శాడిస్టు జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ శాడిస్టు జగన్. శాడిస్టు జగన్ యువత భవిష్యత్తుని దెబ్బతీశాడు.జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు. ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

### మహిళల తాళిబొట్లు తాకట్టు

శాడిస్టు జగన్ జగన్ మహిళల తాళిబొట్లు తాకట్టు పెడుతున్నాడని లోకేష్ ఆరోపించారు. సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఎం అయ్యింది? అని ప్రశ్నించారు. సొంత జే బ్రాండ్లు అమ్ముకొని వేల కోట్లు సంపాదిస్తున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు. అధికారంలోకి వచ్చాకా పన్నుల భారం తగ్గిస్తాం. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తాం. శాడిస్టు జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. శాడిస్టు జగన్ పరిపాలనలో పురుగుల మందులు పనిచేయవు. జగన్ బ్రాండ్లు ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్ కొడితే మాత్రం పురుగులు చస్తాయి. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. రాయలసీమ లో 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్లు రావు...,మరి కరెంట్ బిల్లు ఎంత వస్తుందో ఆలోచించండి. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్ళు. శాడిస్టు జగన్ ఉద్యోగస్తులను కూడా వేధించాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఏ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని చెత్త ప్రభుత్వం ఇది అని లోకేష్ విమర్శించారు.

### బిసిల బ్యాక్ బోన్ విరిచిన శాడిస్ట్ జగన్

బీసీలకు బ్యాక్ బోన్ విరిచాడు శాడిస్టు జగన్. పేరుకే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసారు. నిధులు కేటాయించలేదు అని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేసాడు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల అక్రమ కేసులు బీసీల పై పెట్టాడు. అందుకే బీసీల భద్రత కోసం ప్రత్యేక బీసీ రక్షణ చట్టం తీసుకొస్తాం. బీసీలకు శాశ్వత కుల ధృవ పత్రాలు అందిస్తాం. బీసీలమని ఆరు నెలలకోసారి కుల ధృవపత్రాలు తీసుకోవాల్సిన దుస్థితి లేకుండా చేస్తాం. మొబైల్ లో ఒక్క బటన్ నొక్కగానే ఇంటికి బిసి కుల ధృవ పత్రాలు వచ్చే ఏర్పాటు చేస్తాం. అవి శాశ్వత కుల ధృవ పత్రాలుగా ఉపయోగపడేలా చట్టం లో మార్పులు తీసుకొస్తాం. దామాషా ప్రకారం బీసీ ఉపకులాలకు నిధులు, రుణాలు ఇస్తాం. శాడిస్ట్ జగన్ దళిత ద్రోహి. డాక్టర్ సుధాకర్ దగ్గర మొదలైంది. ఇప్పుడు డాక్టర్ అచ్చెన్న వరకూ వచ్చింది. ఇసుక అక్రమాలను ప్రశ్నించినందుకు వరప్రసాద్ కి గుండు కొట్టించారు, మాస్క్ పెట్టుకోలేదని కిరణ్ ని కొట్టి చంపారు, జగన్ లిక్కర్ స్కామ్ పై పోరాడినందుకు ఓం ప్రతాప్ కి చంపేసారు. పెద్దిరెడ్డి అవినీతి పై పోరాడినందుకు జడ్జ్ రామకృష్ణ ని హింసించారు. ఒక్క కేసులో అయినా దళితుల పై దాడి చేసిన వారికీ శిక్ష పడిందా? సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని చంపేసిన ఎమ్మెల్సీ అనంతబాబు కి సన్మానం చేసి ఊరేగించారు. వైసిపి పాలనలో దళితులను చంపడానికి జగన్ స్పెషల్ లైసెన్స్ ఇచ్చారు అని ఆరోపించారు.



చైతన్యరథం

# నేను పిల్లిని కాదు...వేటాడేపులిని

(VIII పేజీ తరువాయి)

**మైనారిటీలనూ మోసగించాడు**

మైనారిటీలను మోసం చేసాడు శాడిస్ట్ జగన్. దుల్హన్, రంజాన్ తోఫా వంటి పథకాలు రద్దు చేశాడు. మసీదు, ఈద్గా, ఖబర్ స్తాన్ ల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదు అని లోకేష్ చెప్పారు. ఆత్మహత్య చేసుకోవడం మైనార్టీలు మహా పాపంగా భావిస్తారు. శాడిస్ట్ జగన్ సీఎం అయ్యాక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కేవలం వైసీపీ నాయకుల వేధింపుల వల్లే వాళ్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఇబ్రహీం అనే ముస్లిం నేతను నరసరావుపేటలో దారుణంగా నరికి చంపేశారు. పలమనేరులో మిస్బా అనే పదో తరగతి చెల్లిని వైసీపీ నాయకుడు సునీల్ టీసీ ఇప్పించి, బలవంతంగా వేధించడంతో, చదువుకు దూరం చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. కర్నూలు లో హాజీరాని అత్యాచారం చేసి చంపేశారు. ఆమె తల్లి బేగంబీ కి కనీసం పోస్టుమార్టం రిపోర్ట్ ఇవ్వకుండా ప్రభుత్వం వేధించింది. ఇప్పటికీ ఆ తల్లికి న్యాయం జరగలేదు. టీడీపీ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. హజ్ యాత్రకు సహాయం చేసాం. ఆనాడు బీజేపీ తో పొత్తు ఉన్నా మైనార్టీల పై ఒక్క దాడి జరగలేదు. ఒక్క సంక్షేమ కార్యక్రమం ఆపలేదన్నారు.

**రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ**

శాడిస్ట్ జగన్ నేను రాయలసీమ బిడ్డని అంటాడు కానీ ఆయన రాయలసీమ కు పట్టిన క్యాన్సర్ గడ్డ అని విమర్శించారు. అప్పర్ తుంగభద్ర కోసం కేంద్రం 5300 కోట్లు కేటాయించింది. ఆ ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమ ఎడారిగా మారిపోతుంది. టిడిపి ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేసింది 11 వేల కోట్లు. జగన్ 4 ఏళ్లలో ఖర్చు చేసింది 2,700 కోట్లు మాత్రమే. రాయలసీమ రైతులకు టిడిపి హయాంలో ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్ రద్దు చేసాడు శాడిస్ట్ జగన్. ఎస్సి,ఎస్టీలకు 100 శాతం సబ్సిడీ, మిగిలిన వారికి 90 శాతం సబ్సిడీ తో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు మరమత్తు కూడా మర్చిపోయాడు. ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయి 61 మంది చనిపోయారు. రిలయన్స్, అమరరాజా, జాకీ వెళ్లిపోవడం వలన రాయలసీమ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారు అని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

**కోడుమూరులో షాడో ఎమ్మెల్యే అరాచకం**

కోడుమూరు నియోజకవర్గానికి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు అని లోకేష్ ఆరోపించారు. ఒకరు సుధాకర్. మరొకరు షాడో ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి. వీళ్లు నియోజకవర్గాన్ని కేకు ముక్కలా కోసుకొని భూములు, ఇసుక, ఎర్రమట్టి దోచుకుంటున్నారు. ఇది ఎస్సి రిజర్వ్ నియోజకవర్గం. కానీ ఇక్కడ పెత్తనం అంతా షాడో ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డిదే. నియోజకవర్గంలో ఎక్కడ రియల్ ఎస్టేట్ వెంచర్ వెయ్యాలి అన్నా షాడో ఎమ్మెల్యే కి 10 శాతం కప్పం కట్టాల్సిందే. కోడుమూరు కొండరాయుడు కొండను వైసిపి ఎర్రమట్టి మాఫియా అడ్డంగా తవ్వేసింది. తుంగభద్ర నదిలో సి.బెళగల్ మండలం ఈర్లదిన్నె, సింగవరం, ముడుమాల, పలదొడ్డి గ్రామాల వద్ద ఇసుక రీచులు నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నాడు షాడో ఎమ్మెల్యే. ఎమ్మెల్యే సుధాకర్ బంధువు సి. బెళగల్ జడ్పీటీసీ సభ్యుడు గిరిజోన్ ఇసుక, ఎర్రమట్టి అక్రమ రవాణాలో సిద్ధహస్తుడు. అంగన్వాడీ ఉద్యోగాలను సైతం ఈ ఎమ్మెల్యే వదలలేదు. ఒక్కో పోస్టుకు రూ.3-5 లక్షల వరకు వసులు చేశారు. విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ ఆపరేటర్ పోస్టుకు రూ.5 లక్షలు. ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ నియమించాలంటే రూ.2 లక్షలు. ఆశా వర్కరుకు రూ. 1.50 లక్షలు వసులు చేశారని ఆరోపణలు ఉన్నాయన్నారు.



**ప్రైవేటు భూములను కూడా వదలడంలేదు**

హైదరాబాద్ లో ఉంటున్న నిడ్జూరు గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి చెందిన 8 ఎకరాల భూమిని ఎమ్మెల్యే, ఆయన అనుచరులు కలిసి కొట్టేసారు అని లోకేష్ ఆరోపించారు. ఆ భూమి విలువ 7 కోట్లు. కర్నూలు శివారులో జి.తాండ్రపాడు గంగమ్మ చెరువునే అక్రమించారు. రియల్ ఎస్టేట్ వెంచర్ వేశారు. ఇందులో ఎమ్మెల్యేకి కోట్లల్లో ముడుపులు అందాయని అంటున్నారు. కర్నూలు మండలం తొలిసాపురం గ్రామంలో 90 ఎకరాల ప్రభుత్వ భూమిని కొట్టేయడానికి స్కెచ్ వేసారు. ఆ భూమిని వేరే వాళ్లకు అమ్మేయడానికి ప్రణాళిక కూడా సిద్ధం చేసారు. పసుపుల గ్రామంలో 7 ఎకరాల్లో దళితులు, బీసీ, ముస్లిం మైనార్టీలు 15 ఏళ్లకు పైగా జీవిస్తుంటే.. ప్రైవేటు భూమి అని ఓ వైసీపీ నాయకుడు రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. రూ.25 కోట్లు విలువైన భూమి ఇది. ఇందులో ఎమ్మెల్యేకి వాటాలు అందాయనే ఆరోపణలు ఉన్నాయి. కర్ణాటక నుండి లిక్కర్ తెచ్చి కోడుమూరు లో అమ్మేస్తున్నారు ఎమ్మెల్యే,షాడో ఎమ్మెల్యే అనుచరులు. జగన్నాథ్ గట్టు మీద జర్నలిస్ట్ లకు ఇచ్చిన కాలనీలో సైతం ఎర్రమట్టి తవ్వేసి, స్థలాలు ఆక్రమించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**జగన్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?**

జగన్ పాదయాత్ర లో కోడుమూరు వచ్చినప్పుడు అనేక హామీలు ఇచ్చాడు. కోడుమూరు, గోరంట్ల నుంచి కొత్తపల్లి గ్రామాలు కలుపుతూ హంద్రీ నదిపై వంతెన నిర్మాణం చేస్తామని జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ ఇప్పటి అమలు కాలేదని లోకేష్ చెప్పారు. అధికారంలోకి రాగానే గుండ్రేవుల జలాశయం నిర్మిస్తానని జగన్ హామీ ఇచ్చాడు. ఆ హామీ గాల్లో కలిసిపోయింది. టిడిపి హయాంలో గుండ్రేవుల ప్రాజెక్టు కోసం డిపిఆర్ సిద్ధం చేసి ప్రాజెక్ట్ నిర్మాణం పనులకు సంబంధించిన జీ. ఓ ను కూడా విడుదల చేయగా ఇప్పటివరకు ఊసే లేదు. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయితే లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ , పాలిటెక్నికల్, ఐటిఐ కాలేజ్ లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు మర్చిపోయారు. గూడూరు నగర పంచాయితీ నందు 200 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదన్నారు.

**కోడుమూరును అభివృద్ధి చేసింది టిడిపినే**

కోడుమూరు లో గెలవకపోయినా అభివృద్ధి చేసింది టిడిపియేనని లోకేష్ చెప్పారు. నియోజకవర్గంలో సాగు, తాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసింది టిడిపి. గ్రామాల్లో సిసి రోడ్లు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసింది టిడిపి. కోడుమూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. గాజులదిన్నె జలాశయం నుంచి ప్రత్యేక పైపులైన్ తాగునీరు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. కోడుమూరు సహా వివిధ గ్రామాలకు తాగునీటి కోసం హంద్రీనీవా కాలువ ద్వారా ఒక టీఎంసీ నీటిని కేటాయించిన ఘనత టీడీపీదే. రూ.70 కోట్లతో వాటర్ గ్రిడ్ పథకానికి టీడీపీ రూపకల్పన చేసింది. జగన్ వచ్చాక ఆ పథకం ఊసే లేదు. కోడుమూరు మండలం గోరంట్ల - కొత్తపల్లి మధ్య హంద్రీ నదిపై వంతెన నిర్మాణం చేయాలనే ప్రజలు కోరుతున్నారు. కోడుమూరు, కృష్ణగిరి మండలాల్లో 35 గ్రామాలకు రవాణాకు ఆధారం. శంకుస్థాపన చేసి వదిలేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వంతెన నిర్మాణం చేపడతామని లోకేష్ హామీ ఇచ్చారు.

**టిడిపి అధికారంలోకి వచ్చాక రోడ్లు వేస్తాం**

కోడుమూరు - గూడూరు పట్టణాలను కలుపుతూ వయా చనుగొండ్ల మీదుగా 10 కి. మీలు ప్రధాన రోడ్డు అధ్వానంగా మారిందని లోకేష్ చెప్పారు. నియోజకవర్గంలో మెజార్టీ గ్రామాల రోడ్లు పరిస్థితి ఇలాగే ఉంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లు వేస్తాం. గురురాఘవేంద్ర ప్రాజెక్టులో భాగంగా కృష్ణదొడ్డి, సంగాల, కంబదహాల్, చింతమాన్ పల్లె, రేమట ఎత్తిపోతల పథకాలకు జగన్ నిర్వాహణ నిధులు కూడా ఇవ్వలేదు. రైతులే చందాలు వేసుకొని మరమ్మతులు చేసుకోవాల్సిన పరిస్థితి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని ప్రాజెక్టుల మరమత్తులు పూర్తి చేస్తాం. కర్నూలు నుంచి సుంకేసుల వయా మునగాలపాడు రోడ్డు ఆధునీకరణకు టీడీపీ ప్రభుత్వం రూ.25 కోట్లతో పనులు ప్రారంభించాం. వైసీపీ ప్రభుత్వం వచ్చాక పనులు ఆపేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పనులు పూర్తిచేస్తాం. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి. టిడిపి కార్యకర్తలను వేధించిన వైసిపి వాళ్ళను వదిలిపెట్టను వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తా అని లోకేష్ హెచ్చరించారు.

# చంద్రబాబుతో ఎన్టీఆర్ లిటరేచర్, సావనీర్ అండ్ వెబ్ సైట్ కమిటీ భేటీ

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్ర బాబు నాయుడుతో ఎన్టీఆర్ లిటరేచర్, సావనీర్ అండ్ వెబ్‌సైట్ కమిటీ భేటీ అయ్యింది. హైదరాబాద్‌లోని చంద్రబాబు నాయుడు నివాసంలో జరిగిన సమా వేశంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా తీసుకువస్తున్న సావనీర్ విడుదల, వెబ్ సైట్ ప్రారంభంపై చర్చించారు. సావనీర్ విడుదల కార్యక్రమానికి సినీ,రాజకీయ రంగాలతో పాటు వివిధ రంగాల ప్రముఖులు, ఆయనతో పని చేసిన వ్యక్తులు, నేటి తరం నాయకులకు



ఆహ్వానించాలని సమావేశం నిర్ణయించింది. ఈ సందర్భంగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కమిటీకి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అందరినీ భాగస్వాములు చేయాలని కమిటీకి సూచించారు. హైదరాబాద్ లో నిర్వహించే సావనీర్ విడుదల కార్యక్రమ తేదీని త్వరలోనే ప్రకటిస్తామని కమిటీ ఛైర్మన్, టి.డి. జనార్ధన్ తెలిపారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



> గత నాలుగేళ్ల వైఎస్ఆర్సీపీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు గానీ మరియు ఆర్థికంగానీ పూర్తిగా శూన్యం. రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్కరిపైన సగటున రెండు లక్షల రూపాయల ఆర్థిక భారం ఉంది.
>
> – గన్ని వీరాంజనేయులు, ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు

## జగన్ పదితలల బొమ్మతో నిరసన : కోండ్రు మురళి





మాజీ మంత్రి మరియు రాజాం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి కోండ్రు మురళీమోహన్ పది తలల రావణాసురుడి మాదిరిగా జగన్ పది తలల దిష్టిబొమ్మను తయారు చేసి దహనసంస్కారం చేసేముందు ఉద్రిక్తతల నడుమ పోలీసులు అడ్డుకున్నారు.జగన్ అవినీతి,నేర చరిత్ర లోని ఒక్కో అంశాన్ని చూపుతూ, జగన్ పది తలల బొమ్మతో నిరసన కార్యక్రమాన్ని చేశారు. అనంతరం కోండ్రు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగనాసుర పాలనను వైసీపీ కార్యకర్తలే నమ్మడం లేదన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్న జగనాసుర దశకంఠుని పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.టిడిపి జాతీయ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేసిన భోగాపురం విమానాశ్రయం కు మళ్లీ సీఎం జగన్ శంకుస్థాపన ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. కార్పొరేషన్లను ముక్కలు చేసి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా నిర్వీర్యం చేయడంతోపాటు సబ్ ప్లాన్ నిధులను సైతం దుర్వినియోగం చేస్తున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ ధ్వంసం చేస్తున్నారు,విద్యుత్తు ఛార్జీలు, ఇంటి పన్నులు పెంచి చెత్త ఛార్జీలు వేసి సామాన్యుల బతుకులను దుర్భరం చేశారన్నారు. పది తలల రావణాసురుడి మాదిరిగా జగన్ పది రకాల మాఫియాలతో రాష్ట్రాన్ని విధ్వంసం చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదలను అనేక రకాలుగా మోసం చేస్తూ వారిపై పెను భారం మోపుతున్నారు,రాష్ట్రంలో మట్టి, ఇసుక, మైనింగ్, లిక్కర్, రేషన్ బియ్యం మాఫియా అవినీతి, అక్రమాలు, ఇసుక మాఫియా, ఇలా ఎన్నో అరాచ కాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని నాశనం చేస్తూ అవినీతి రాజ్యమేలుతుందని కోండ్రు మండిపడ్డారు.ఈ కార్యక్ర మంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ సహకారంతో ఇస్త్రీ బండి అందజేత



నారా లోకేష్ సహకారంతో ఇస్త్రీ బండి అందజేత మంగళగిరి మండలం నవులూరు గ్రామానికి చెందిన ఆరేటి కోటేశ్వరరావుకు నారా లోకేష్ సహకారంతో స్థానిక టీడీపీ నేతలు ఇస్త్రీ బండిని అందజేశారు. నవులూరు గ్రామంలో ఇస్త్రీ చేసు కుంటూ జీవనం సాగిస్తున్న కోటేశ్వరరావు తన పాత బండి పూర్తిగా పాడైపోవడంతో ఇటీవల నారా లోకేష్ ను కలిసి తన సమస్యను అర్జీ రూపంలో ఇచ్చి సాయం చేయాలని కోరారు. లోకేష్ సూచనలతో కార్యాలయ సిబ్బంది స్పందించి కోటేశ్వరరావుకు నూతన ఇస్త్రీ బండిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి, గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్ర కోటేశ్వర రావు, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, టీడీపీ నాయకులు కొత్త శ్రీనివాసరావు, తోట శ్రీనుబాబు, సింహాద్రి రామారావు తదితరులు ఉన్నారు.

## 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి', సెల్ఫీ చాలెంజ్‌లో పాల్గొన్న కోళ్ల లలిత

జామి మండలం, శిరికిపాలెం మరియు గొడుకొమ్ము గ్రామంలోని తెలుగుదేశం పార్టీ మండల జామి మండల ప్రధాన కార్యదర్శి వర్రి రమణ మరియు మాజీ సర్పంచ్ బోని రాము నాయుడు, బోని అప్పలకృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రతిష్టాకంగా చేపట్టిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమము"ను శిరికిపాలెం గ్రామంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాన్ని ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ శ్రీమతి కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ చేపట్టిన సెల్ఫీ ఛాలెంజ్ భాగంలో శృంగవరపుకోట నియోజకవర్గం పరిధిలోని జామి మండలం, తానవరం గ్రామ పంచాయతీలో బస్ షెల్టర్ నిర్మాణం గ్రామం ప్రజల కష్టాలు దృష్టిలో పెట్టుకొని ప్రయాణం సౌలభ్యం కోసం నిర్మాణంను 2018 లో







తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో నేను శాసనసభ్యురాలు గా ఉన్న సమయంలో తానవరం వైపు గ్రామాల ప్రజల బస్ రవాణా అవసరాల కారణంగా బస్ షెల్టర్ నిర్మాణంను నేను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో నిర్మించిన బస్ షెల్టర్ వద్ద మరియు తానవరం గ్రామంలో శ్రీ రామాలయం పునర్నిర్మాణం గావించిన 2018 లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో నేను శాసనసభ్యురాలు గా ఉన్న సమయంలో సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన శ్రీ రామాలయం వద్ద సెల్ఫీ తీసుకొని ప్రభుత్వానికి అభివృద్ధి పై సెల్ఫీ ఛాలెంజ్ చేసిన శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి. గడిచిన నాలుగేళ్లలో ఇటువంటి ప్రజల ప్రయోజనాలు కోసం శాశ్వత నిర్మాణాలను శృంగవరపుకోట నియోజకవర్గంలోని ఎక్కడైనా చెప్పట్టారా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యమన్నారు.

## నగరపాలక సంస్థలో జరిగిన అవకతవకలపై విజిలెన్స్ దర్యాప్తు చేపట్టాలి : కోవెలమూడి





గుంటూరు కార్పోరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో జరుగుతున్న అవినీతిపై పూర్తి స్థాయిలో విజిలెన్స్ దర్యాప్తు చేపట్టాలని, మున్సిపల్ కార్పొరేషన్లో సాక్షాత్తు అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్లే అవినీతికి పాల్పడుతూ దోచుకుంటున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారపార్టీ నేతల మధ్య ఆధిపత్య పోరుతో నగరాభివృద్ధి కుంటుపడుతుందని, నేతల కోసం జట్లుగా విడిపోయి ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి పెత్తనం కోసం పడరాని పాట్లు పడుతూ నాలుగేళ్లగా డివిజన్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. నగరపాలక సంస్థ చేపట్టిన పనుల్లో, గాంధీ పార్కు మరమ్మతుల విషయంలో జరుగుతున్న అవినీతిపై కార్పొరేటర్లకు ఇప్పుడు మెలుకువ వచ్చిందా అని కోవెలమూడి ప్రశ్నించారు. అవినీతిపై కౌన్సిల్ లో ఎందుకు ప్రశ్నించలేదు? ఎవరి వాటాలు వారికి వచ్చాయా? లేక వాటాల పంపకాల్లో తేడాలు వచ్చే సరికి కార్పొరేటర్లు రోడ్డున పడటం సిగ్గునింపించడం లేదా? అని నిలదీశారు. ప్రజలు మిమ్మల్ని కార్పొరేటర్లుగా ఎన్నుకుంది తమకు సేవ చేస్తారని, అంతేగానీ ప్రజాధనాన్ని దోచుకునేందుకు కాదానే విషయాన్ని గుర్తించాలన్నారు. ఇప్పటికైనా ప్రజలు మీకిచ్చిన అవకాశాన్ని, మీపై పెట్టుకున్న నమ్మకాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల సంక్షేమానికి, నగారాభివృద్ధికి కృషి చేయాలని, లేకపోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని రవీంద్ర హెచ్చరించారు.

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



కొత్తవలస మండలం, వీర భద్రాపురం పంచాయతీ కర్రి చిన్నయ్యపాలెం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త కర్రీ సత్యనారాయణ ఇటీవల మరణించడం జరిగింది అయితే అతనికి భార్య కర్రీ లక్ష్మి, అబ్బాయి కర్రీ శ్యామ్, అమ్మాయి కర్రీ ప్రియాంక ఉన్నారు. కొత్తవలస మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు వారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. కర్రీ సత్యనారాయణ కుటుంబ సభ్యులకు విశాఖ టీడీపీ పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్ 10,000 రూపాయలు ఆర్థిక సహాయంలి చేశారు. ఎల్లప్పుడూ మీకు టీడిపి అండగా ఉంటుందని భరోసా ను ఇచ్చి, ధైర్యం చెప్పడం జరిగింది.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



కార్మిక,రైతు సోదరులందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచి పార్టీ గెలుపునకు కృషి చేయాలి. కార్మికులకు మేలు జరగాలంటే చంద్రబాబునాయుడు రావాలి. జగన్మోహన్ రెడ్డి పోవాలి.
- బండారు సత్యానందరావు, టిడిపి ఉపాధ్యక్షులు

# అక్రమంగా అరెస్టు చేసిన వారిని పరామర్శించిన టిడిపి నాయకులు





అక్రమంగా అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టిన అధిరెడ్డి అప్పారావు ,వాసు లను ఎమ్మెల్యే భవానిను పరామర్శించిన ఉమ్మడి ప గో జిల్లా టి డి పి నాయకులు. చిట్ ఫండ్ కంపెనీ కేసులో రిమాండ్ నిమిత్తం సెంట్రల్ జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నికృష్ణ, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ,ఎమ్మెల్యేలు నిమ్మల రామానాయుడు,మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యేలు ఆరుమిల్లి రాధాకృష్ణ, డాక్టర్ చలుమూరి తులసి మోహనరావు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు చేరుకుని ములాకత్ లో భాగంగా కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ మంత్రి జవహర్, మాజీ ఎంపి తోట సీతామహాలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే గన్ని అంజనేయులు, ఆకుల రామకృష్ణ, నల్లం శ్రీనివాస్ తదితరులు సెంట్రల్ జైలు వద్దకు చేరుకుని ఆదిరెడ్డి కుటుంబానికి సంఘీభావం తెలిపారు.

## స్థలం ఆక్రమించిన వైసిపి ఎమ్మెల్యే : మత్స్యకారుల ఆందోళన



కాకినాడ కుంభాభిషేకం వద్ద మత్స్యకారుల కేటాయించిన స్థలాన్ని వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆక్రమించుకోవడాన్ని నిరసిస్తూ మత్స్యకారులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. మత్స్యకారుల స్థలాల్లో ఏర్పాటు చేసిన కంచెను, బోర్డులను తొలగించారు. ఈ సందర్భంగా మత్స్యకార మహిళలకు పోలీసులకు మధ్య ఘర్షణ చెలరేగింది. విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే ఎ.కొండబాబు, ఇతర నాయకులు మత్స్యకారులకు మద్దతు తెలిపారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : బండారు



అకాల వర్షాల వలన రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కల్లాలలో ఉండగా పండించిన పంట ధాన్యం తడిసిపోయింది. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని రైతు పక్షాన కొత్తపేట తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు పిలుపుమేరకు కొత్తపేట మండలం ఆవిడి గ్రామంలో ఇబ్బందులు పడుతున్న రైతుల వద్దకు రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులతో వెళ్లి పరామర్శించారు. పంట ధాన్యాన్ని పరిశీలించారు. రైతు ప్రభుత్వం అని పదే పదే చెబుతారు. రైతులు గోడు ప్రభుత్వానికి పట్టడం లేదని. తెలుగుదేశం పార్టీ నాయకులు వద్ద రైతులు ఆవేదన చెందారు.గత తెలుగుదేశం ప్రభుత్వంలో రైతులకు టార్పాలిన్స్ బరకాలు ఇచ్చేవారు. అవి ఇలాంటప్పుడు ఎంతో ఉపయోగపడేవి. కానీ ఈ ప్రభుత్వంలో బరకాలు కాదు కదా రైతులకు ఏ విధమైన సహాయ సాకారాలు అందించడం లేదని వారు వాపోయారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతు పడుతున్న అవస్థలను దగ్గరగా వెళ్లి చూసిన తర్వాత చాలా బాధ కలిగిందని అన్నారు. పొలాలలో పండించిన పంట అలాగే ఉంది. కల్లాలలో దాన్యం కల్లాలలోనే ఉండిపోయింది. ఏవో కుంటి చాకులతో ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. అకాల వర్షాల వలన రైతులు చాలా నష్టపోయారు. రైతు యొక్క దీనావస్థను గుర్తించి ప్రభుత్వం తక్షణమే రైతులను ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.



అకాలవర్షం కారణంగా రైతు లకు కోలుకోలేని దెబ్బ, రైతులను పట్టించు కోలేని వైసిపి ప్రభుత్వం ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు,ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్చార్జ్ దాట్ల సుబ్బరాజు మరియు రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు, చెల్లి వివేకానంద మరియు అమలాపురం పార్ల మెంట్ రైతు అధ్యక్షులు మట్ట, ప్రభాకర్ ముమ్మిడివరం రైతు అధ్యక్షులు కొత్తూరు కాశీశ్వరుడు.

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన టిడిపి రైతు స్టీరింగ్ కమిటీ



తణుకు నియోజకవర్గం తణుకు మండలం దువ్వ గ్రామంలో నష్టపోయిన వరి రైతాంగాన్ని పరామర్శించి, తడిసిన ధాన్యం రాసులను పరిశీలించిన టీడీపీ రైతు స్టీరింగ్ కమిటీ సభ్యులు రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి,జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,తణుకు మాజీ ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ,పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామనాయుడు, ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, మాజీ ఎంపీ తోట సీతమహాలక్ష్మి.



ఇంటింటికి వెళ్లి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని ధరలు పెరిగి నవి అని కాగిత అన్నారు..ఈ అస్త వ్యస్త పరిపాలనా విధానంతో ఈ రాష్ట్రం అంధకారం లోకి వెళ్ళింది అని అన్నారు. ఈ రాష్ట్రం బాగుపడాలి అంటే శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాజధాని అమరావతి సాధ్యమని ఇంఛార్జి శ్రీ కాగిత కృష్ణప్రసాద్ అన్నారు.

## టిడిపితోనే ఫాస్టర్లకు భవిష్యత్తు : దేగల ప్రభాకర్



తెలుగుదేశం పార్టీ ద్వారానే ఫాస్టర్లకు తగిన గుర్తింపు ప్రాధాన్యత లభించిందని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. నగరం లోని పలు డివిజన్‌లకు సంబందించిన ఫాస్టర్లకు మంగళవారం డేగల ప్రభాకర్‌ను అయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న రోజుల్లో డేగల ప్రభాకర్ ఉన్నత పదవుల్లో ఉండాలని ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డేగల ప్రభాకర్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీతోనే ఫాస్టర్లకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పాస్టర్లకు ఇస్తామని చెప్పిన గౌరవ వేతనాలు కూడా అందడం లేదని ప్రభాకర్ ఆరోపించారు. చర్చిల అభివృద్ధికి నిధులు, క్రిస్మస్ కానుకలు ఆపేశారని విమర్శించారు. వైసిపి పాలనలో దళితులకు తగిన న్యాయం జరగలేదని ఆరోపించారు. దళితులను వైసిపి కేవలం ఓటు బ్యాంకు గానే ఉపయోగించుకున్నారని మండిపడ్డారు. చంద్రన్న నాయకత్వం లోనే దళితులకు తగిన న్యాయం జరుగుతుందని. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. రానున్న రోజుల్లో వైసిపి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్రంలో పేదల జీవితాలు గాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. జగన్ ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశాడు. వైసీపీ నేతలు ఎక్కడ కనపడినా ఆరోగ్యశ్రీ ఎందుకు తీసివేశారో ప్రజలు నిలదీయాలి. ఆరోగ్యశ్రీ కాపాడలేని ముఖ్యమంత్రి ఆ పదవికి అనర్హుడు.

- ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



దుగ్గిరాలలో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన టీడీపీ నాయకులు



జగ్గయ్యపేటలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న టీడీపీ నేతలు

అకాల వర్షాలతో దెబ్బతిన్న జొన్న, మొక్కజొన్న, అరటి రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి, తక్షణమే రైతులను ఆదుకోవాలని టీడీపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుగ్గిరాల మండలంలో అకాలవర్షాలతో దెబ్బతిన్న పంటలను టిడిపి మండల అధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనిత ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు పరిశీలించారు. పంట నష్టం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ప్రభుత్వ అధికారులు ఎవరూ పట్టించుకోలేదని రైతులు తమ గోడును వెళ్లబుచ్చారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ తెలుగురైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి పంట చేతికి అందే సమయంలో అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. అధికారులు వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని కోరారు. పూర్తిగా దెబ్బతిన్న ఎకరానికి రూ. 25 వేలు, పాక్షికంగా దెబ్బతిన్న ఎకరానికి రూ.10 వేల నష్టపరిహారం చెల్లించి తడిసిన జొన్న, మొక్కజొన్నలకు మద్దతు ధర ప్రకటించి వాటిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పేరుకు రైతు పక్షపాతిని అని చెప్పుకునే మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణ రెడ్డి తన నియోజకవర్గంలో దెబ్బతిన్న రైతులను తక్షణమే ఆదుకోవాలని, లేనిపక్షంలో అతని పక్కనే ఉన్న గంజ చిరంజీవి పెట్టిన కరకట్ట కమలహాసన్ అనే పేరు నిజం అవుతుందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు మరీదు శివయ్య, దుగ్గిరాల మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ల అశోక్ కుమార్ యాదవ్, టిడిపి నాయకులు కృష్ణ ప్రసాద్, నందిపాటి జోగారావు, షేక్ జలాలుద్దీన్, పినపాటి కరుణాకర్, నూకతోటి రవి, నాయుడు సీతయ్య, అధ్యక్షులు మద్దుకూరి శ్రీనివాసరావు, బుస్సా నాగరాజు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు రుణమాఫీ చేయాలి

అకాల వర్షాలకి తడిచిన పంటను మార్కెట్ ద్వారా వెంటనే కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు రుణమాఫీ చేయాలని జగ్గయ్యపేట మండల టిడిపి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగ్గయ్యపేటలోని శ్రీరామ్ అమ్మని కాలేజ్‌లో మంగళవారం టిడిపి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా పార్లమెంటు టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, నియోజకవర్గ అబ్జర్వర్ దొంతు చిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఇసుక, మద్యంలో ఈ ప్రభుత్వం నిత్యం దోపిడీ చేస్తుందని, కోట్లాది రూపాయలు తాడేపల్లి ప్యాలెస్‌కి చేరుతున్నాన్నారు. ఈ రాక్షస ప్రభుత్వాన్ని పారద్రోలాలంటే జగనాసురవధ జరిగేంతవరకు పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముల్లంగి రామకృష్ణారెడ్డి, కట్టా వెంకట నరసింహారావు, తాళ్లూరి వెంకటేశ్వర్లు, సయ్యద్ అన్వర్, రామలక్ష్మి, ఏసుబాబు, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## బీసీల ద్రోహి జగన్ : సౌమ్య

నందిగామ పట్టణం కాకాని నగర్ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో సోమవారం తెదేపా బీసీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ' బీసీల ఓట్లతో గద్దెనెక్కిన జగన్‌రెడ్డి మొదటి రోజు నుంచి బీసీలను నయవంచనకు గురి చేస్తున్నాడు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి బీసీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసి, కార్పొరేషన్ నిధులను నవరత్నాల పేరిట దారి మళ్లించిన ఘనత జగన్ రెడ్డికి దక్కుతుంది. నాలుగేళ్లుగా బీసీలకు అన్యాయం రాష్ట్రంలోని బీసీలను ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం, దగా చేస్తూనే ఉంది. బీసీల కోసం ఉపయోగించాల్సిన రూ.75,760 కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 34% నుండి 24%కి కుదింపు దీని ద్వారా 16,800 మందికి పదవులకు దూరమైపోయారు.' అని అన్నారు. ఒక్క ఛాన్స్ మాయతో బీసీలను అన్యాయం చేసిన దొంగ జగన్మోహన్ రెడ్డిని ఓటు అనే ఆయుధంతో రానున్న ఎన్నికలలో శాశ్వతంగా ఈ రాష్ట్రం నుంచి సాగనంపుదాం అన్నారు. తెదేపా నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తం పీల్చుతున్న జగనాసురుడు



అబద్ధాలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వైసిపి ప్రభుత్వం పన్నుల భారంతో అన్ని వర్గాల ప్రజల రక్తం పీల్చుతోందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ ఆరోపించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ట్రూ అప్ ఛార్జీల వసూలు నిలిపివేయాలని, లేదంటే వినియోగదారులతో కలసి టిడిపి పోరాటానికి సిద్ధం అవుతుందని పెందుర్తి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## జగనాసురుడు.. అవినీతి రాక్షసుడు

టిడిపి నేతలు పఠాన్ సమద్ ఖాన్, షేక్ కరిముల్లా ఆధ్వర్యంలో చిలకలూరిపేట పట్టణ టిడిపి కార్యాలయంలో మంగళవారం జగనాసుర అవినీతి చరిత్రలో భాగంగా సీఎం జగన్ 10 తలల నరకాసురుడి పేరుతో ఫ్లెక్సీల ప్రదర్శన చేశారు.



## 'సైకో పోవాలి.. సైకిల్ రావాలి'...



పిడుగురాళ్లలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం "జగనాసుర అవినీతి నేరాల రాక్షసుడు" పేరిట పది తలల జగనాసురుని దిష్టిబొమ్మకు చెప్పులు దండలు వేసి. "సైకో పోవాలి - సైకిల్ రావాలి" అనే నినాదాలు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలియజేశారు.

హనుమాన్ జంక్షన్‌లో మంగళవారం తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు పరామర్శించారు.





## 'కోడెల' జయంతి వేడుకలు

నరసరావుపేట పట్టణంలో స్థానిక జమిందార్ ఫంక్షన్ హాల్‌లో కోడెల శివప్రసాదరావు 75వ జయంతి వేడుకలు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా ఎన్టీఆర్, కోడెల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హాజరైన వైద్యులు మాట్లాడుతూ కోడెల మంచి మనసున్న వైద్యులని, ఎంతో మంది పేదలకు అతి తక్కువ ఖర్చుకు వైద్య సేవలు అందించారన్నారు. ఎన్టీఆర్ పిలుపు మేరకు రాజకీయ రంగంలోకి ప్రవేశించి రాజకీయాల్లో రాణించారని తెలిపారు. ఏ రంగంలో పని చేసిన పేదలకు సేవ చేసే లక్ష్యంతోనే పని చేశారని కొనియాడారు. డాక్టర్ కోడెల బాటలోనే నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి డా. చదలవాడ అరవింద బాబు పయనిస్తున్నారని అరవింద బాబును ప్రజలందరూ ఆశీర్వదించాలని డాక్టర్లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర డాక్టర్ సెల్ కార్యదర్శి నాగోతు ప్రకాష్, డాక్టర్ ఎనిగండ్ల మధుసూదన్ రావు, డాక్టర్ పువ్వడ సూర్యనారాయణరావు, డాక్టర్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాల ప్రతిరోజూ ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com



తప్పుడు కేసులతో బీసీల గొంతునొక్కేందుకు జగన్ రెడ్డి పన్నాగాలు. ఎన్ని కేసులు పెట్టినా, ఎంత వేధించినా, బీసీలంతా టీడీపీతోనే. జగన్ రెడ్డి అరాచకానికి పరాకాష్ట.ఎంత తొక్కితే, అంత పైకి లేస్తాం.

– డాక్టర్ చదలవాడ అరవిందబాబు, టిడిపి ఇంచార్జి

# తెలుగుదేశం పార్టీ ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం





తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నరసరావుపేట నియోజకవర్గంలో ఇంటి గ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు మన్నవ మోహన్ కృష్ణ పాల్గొన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్ అధ్యక్షతన వహించారు. ఇందులో భాగంగా టీడీపీ నేత రాజశేఖర్ ఓటర్ వెరిఫికేషన్,హౌస్ మ్యాపింగ్ పై ట్రైనింగ్ ఇచ్చారు.అలాగే మరాళ్ల అప్పారావు,రవి టీడీపీ యాప్‌లోని ఫ్యూచర్స్ పై వివరించారు. అనంతరం అర్టీఎస్ గురించి కుమ్మెత కోటిరెడ్డి శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా పరిశీలకులు మన్నవ మోహన్ కృష్ణ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు జరిగినా పార్టీ విజయంలో కీలకపాత్ర పోషించే ప్రతి అంశాన్ని క్యాడర్ అంది పుచ్చుకోవాలి అని తెలిపారు. అరాచకవాది జగన్ రెడ్డి పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించడం కోసం అందరూ కష్టపడి పని చేయాలని పిలుపు నిచ్చారు. డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ వైసీపీ అరాచకాల పై రాష్ట్ర ప్రజలాందరూ తిరుగుబాటు చేస్తున్నారని గడప గడపకు వెళ్ళిన ఎమ్మెల్యేలకు, మంత్రుల కు ప్రజలు చెప్పులతో సమాధానం చెబుతు న్నారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని 2024 ఎన్ని కల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు.

## జగన్ పాలనలో సంక్షేమ నిధులు దారి మళ్లింపు : మాజీ ఎమ్మెల్యే విజయ్‌కుమార్



జగన్ రెడ్డి ప్రభుత్వం పాలనలో కార్మిక సంక్షేమ బోర్డు నిధులను దారి మళ్లించి కార్మికులకు అందవలసిన సంక్షేమ ఫలాలను దూరం చేసి వారి కుటుంబాలకు భద్రత లేకుండా చేశారని సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బి.ఎన్ .విజయకుమార్ విమర్శిం చారు. మండల టిడిపియకార్యాలయం ముందు మే డే ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంతనూతల పాడు నియోజకవర్గ ఇన్చార్జ్ బి.ఎన్ .విజయకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ జెండాను ఎగురవేసి కార్మికులందరికీ మేడే శు భాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం పార్టీ ఆఫీసులో నందమూరి తారక రామారావుకి, బాబు జగ్జీవన్ రావుకి, మరియు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌కి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి మే డే ను ఉద్దేశించి ప్రసంగిస్తూ కార్మిక దినోత్సవానికి విచ్చేసిన కార్మికులకు, శ్రామికులకు, రైతులకు పార్టీ మరియు అనుబంధ సంఘాల నాయకులకు,కార్యకర్తలందరికీ తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ తరపున మే డే శు భాకాంక్షలు తెలిపారు. మహమ్మారి కరోనాకాలంలో అసంఘటిత రంగ కార్మికులు,భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు మరియు ఇతర రంగాల్లో పనిచేస్తున్న ప్రైవేటుఉద్యోగులకు,కార్మికులకు ఉపాధి లేనందున వారి కుటుంబ పోషణ కష్ట సమయంలో నెలకు కనీస ఆర్థిక సహాయం అందించడంలో జగన్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. జగన్ రెడ్డి ఒకపక్క సంక్షేమ అభివృద్ధి అంటూనే మరోపక్క మద్యం,ఇసుక, నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్ కరెంట్, బస్సు చార్జీలు,ఇంటి పన్ను, ఆస్తి పన్ను,చెత్త పన్ను,రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు వంటి వివిధ రకాల పన్నులను పెంచుకుంటూ సామాన్య, మధ్యతరగతి ప్రజలపై బాదుతూ సమాజ,ఆర్థిక అభివృద్ధికి తూట్లు పొడుస్తూ రాష్ట్ర అభివృద్ధిని సర్వ నాశనం చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వ పాలనకు తగిన బుద్ధి చెప్పాలి అని అన్నారు.

## సందీప్‌ను పరామర్శించిన టిడిపి నేతలు



గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ గన్నవరం రూరల్ మండల ప్రధాన కార్యదర్శి కోనేరు సందీప్‌ని అక్రమ కేసులో ఇరికించి 72 రోజులు బయటికి రానీయకుండా చేశారు. కోర్టు బెయిల్ పై బయటకు వచ్చిన సందీప్‌ని పరామర్శించుటకు కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, గన్నవరం నియోజకవర్గం కోఆర్డినేటర్ బొచ్చుల బోసు, జాస్తి వెంకటేశ్వర రావు, గూడవల్లి నరసింహారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పలువురు తెలుగు యువత కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిసీలను అణగదొక్కడమే లక్ష్యంగా జగన్ పాలన : కొల్లు రవీంద్ర



బీసీలను అణగదొక్కడమే లక్ష్యంగా రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలన సాగుతోందని తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అక్రమ కేసులు పెట్టడం, వేధింపులకు దిగడం, ఆర్థిక మూలాలను దెబ్బతీయడం ద్వారా బీసీలను ఎదగనీయకుండా చేసేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. ఎలాంటి చిన్న ఫిర్యాదు కూడా లేనప్పటికీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగన్ రెడ్డి ఒత్తిడికి తలొగ్గకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు వేసినందుకు ఆదిరెడ్డి భవానీ భర్త, మామపై కేసులు పెట్టి జైల్లో పెట్టారన్నారు. దేశంలోనే అతిపెద్ద అవినీతి పరుడు జగన్ రెడ్డి. సుమారు 11 సీబీఐ కేసులు, 8 ఈడీ కేసులు సహా 38 కేసులు నెత్తిన ఉన్నాయి. దీనికితోడు బాబాయి బాత్రూం మర్డర్ కేసు, కోడికత్తి కేసు వంటి కేసులు ఎదుర్కొంటున్న జగన్ రెడ్డి ఒక్క రోజు కూడా కోర్టు విచారణకు హాజరవ్వకుండా ఎగ్గొట్టి ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారు. అదే సమయంలో వైసీపీ నేత, మళ్ల విజయ్ ప్రసాద్ సుమారు రూ.4వేల కోట్ల చిట్ ఫండ్స్ స్కాంలో ఒడిశా పోలీసులు వచ్చి అరెస్టు చేశారు. అయినప్పటికీ జగన్ రెడ్డి స్పందించలేదన్నారు. అదే విధంగా అగ్రిగోల్డ్ భూముల విషయంలోనూ జగన్ రెడ్డి మౌనం వహిస్తున్నాడు. ఎలాంటి ఫిర్యాదులు లేవు. ఏ ఒక్క డిపాజిటర్ కూడా మోసపోయామని చెప్పలేదు. అయినా తప్పుడు కేసులు పెట్టి బీసీలను అణగదొక్కుతున్నారు. తప్పుడు కేసులు పెట్టి బీసీలను అణగదొక్కాలని ప్రయత్నించడం అరచేతితో సూర్యుడిని అడ్డుకోవడమేనని జగన్ రెడ్డి తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఆందోళన చేపట్టారు.



గుంటూరులో మంగళవారం మాజీ ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు కు స్వాగతం పలుకుతున్న మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఇతర టిడిపి నాయకులు

## తప్పుడు ఆరోపణలతో కాలం వెళ్ళబుచ్చాలనుకుంటే కుదరదు



మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పై కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు తెదేపా నేతలు ధ్వజ మెత్తారు. అమావాస్యకి పున్నమికి వచ్చి తప్పుడు ఆరోపణలతో కాలం వెళ్ళబుచ్చాలనుకుంటే కుదరదని కృష్ణ ప్రసాద్‌ను హెచ్చరించారు. అధికారం ఉన్న లేకపోయినా నిత్యం ప్రజా సమస్యలపై మాట్లాడే నాయకుడు మా దేవినేని ఉమా అని అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వమని ముద్దులు పెట్టి అధికారంలోకి వచ్చారు. అభివృద్ధి అంటే టిడిపి హాస్టల్ కట్టినా ఆసుపత్రి కట్టిన రోడ్లు వేసిన పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన తెలుగుదేశమే చేసిందని అన్నారు. దేవినేని కుటుంబం గురించి మాట్లాడే నైతిక అర్హత వసంతకు వైసిపి నేతలకు లేదు. మైలవరం వీరప్పన్ వసంత కృష్ణ ప్రసాద్ ఇసుక, మద్యం, కొండలు, మట్టి, గ్రావెల్ దేనిని బతకనివ్వడం లేదు. కొండపల్లిలో పబ్బతి వాని కపిల వాయి సత్రం దేవుడి మాన్యం కూడా వదిలిపెట్టలేదని ఆయన దుయ్యబట్టారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/



> రాష్ట్రంలో అనేక జిల్లాలలో చిట్ ఫండ్ నిర్వాహకులు కోట్లాది రూపాయలు ప్రజలకు ఎగ్గొట్టిన పట్టించుకోని ప్రభుత్వం. టిడిపి నాయకులపై ఇలాంటి దురాగతాలకు ఒడిగట్టడం దుర్మార్గం.
>
> – కాల్వ శ్రీనివాసులు, పార్లమెంటు అధ్యక్షులు

## టిడిపి క్రమశిక్షణ కలిగిన పార్టీ : మాజీ ఎమ్మెల్యే హేమలత



రాజకీయ పార్టీలలో తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని. ముందు చూపుతో విజన్ గల నాయకుడు నారా చంద్రబాబునాయుడు అంటూ మాజీ ఎమ్మెల్యే హేమలత మీడియా సమావేశంలో పేర్కొన్నారు. నిజాయితీ నిబద్ధత రాజకీయాలు చేస్తున్నటువంటి వ్యక్తి మహెూన్నత మా నాయకుడు చంద్రబాబు నాయుడుకి ఘనత దక్కుతుందని విలువలతో కూడిన రాజకీయం ఎప్పుడు శాశ్వతంగా నిలుస్తుందని నమ్మే వ్యక్తి మా అధినేత చంద్రబాబు నాయుడు అందుకే ఆయన భారీ సభల్లో ఎప్పుడూ అంటూ ఉంటారు పార్టీకి బలం కార్యకర్తలే అంటూ తరచూ చెబుతూ ఉంటారని ఆమె పేర్కొన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి వాళ్ల చిన్నాన్న వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నారాసుర రక్త చరిత్ర అని చంద్రబాబు నాయుడు పై ఆయన తనయుడు నారా లోకేష్ పై సీఎం సొంత పత్రికలో ప్రచురించారు. నేడు వైయస్ వివేకానందారెడ్డి హత్య కేసు వైఎస్ కుటుంబ సభ్యుల మీదనే పడిందని అందుకే ఇప్పుడు జగనన్న రక్త చరిత్రగా రాష్ట్ర ప్రజలు అనుకుంటున్నారంటూ ఎద్దేవా చేశారు. నిజం నిప్పులాంటిది ఎప్పటికైనా బయటపడుతుందని ఆమె అన్నారు.

## ఆదిరెడ్డి కుటుంబంపై అక్రమ కేసులు తగదు : బిసి సెల్



తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో స్థానిక జిల్లా పార్టీ కార్యాలయం ముందు ఆదిరెడ్డి అప్పారావు, శ్రీనివాసుల అరెస్టును ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీనరసింహులు, నగర అధ్యక్షులు సిమెంటు పోలన్న, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు ప్రతాప్ నాయుడు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి టిడిపిలోని బీసీ నాయకులపై కక్షపూరితంగా అక్రమ కేసులను బనాయించి జైళ్ళకు పంపడం వలన రాక్షస ఆనందం పొందుతున్నారని తెలిపారు. ఆదిరెడ్డి కుటుంబం గత 30 సంవత్సరాలుగా చిట్ ఫండ్ ను నడుపుతున్నారని. ఎక్కడా కూడా ఎలాంటి ఫిర్యాదు లేకపోయినా, అధికారాన్ని అడ్డుపెట్టుకొని సీఐడీతో అరెస్టు చేయించడానికి ఖండిస్తున్నామన్నారు.

## జననాసుర రక్త చరిత్ర కార్యక్రమం : పుత్తా నరసింహారెడ్డి



టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు .కమలాపురం నియోజక వర్గ ఇంచార్జ్ పుత్తా నరసింహా రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయము నందు మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో జగనాసురవధ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో జగన్ మోహన్ రెడ్డి అధికార దాహం తో మానవ రక్తం మరిగిన నరరూప రాక్షసు డు నాడు ప్రతిపక్షంలో ఉండగా రాజకీయం గా అడ్డు తొలిగించుకోడానికి సొంత బాబాయ్ నే హతమార్చాడు. ఆ హత్యను తెలుగుదేశం పార్టీ చేయించిందని దుష్ప్రచారం చేయించి ప్రజల్లో సింపతి పొందారు. విశాఖపట్నం విమాశ్రయం లో కోడికత్తి డ్రామా ఆడి అదికూడా టిడిపి చేయించిందని విషప్రచారం చేసి ప్రజలలో సానుభూతి పొందారు.ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో నేరాలు చేయించి అధికార చేదక్కించుకుని, అధికారం వచ్చిన తర్వాత దేశంలో ఎక్కడ లేని విధంగా ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ నాయకుల పైన ,కార్యకర్తల పైన పోలీసులను అడ్డుపెట్టుకుని తప్పుడు కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను వివరించిన టిడిపి కుటుంబ సభ్యులు



శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి అన్నా ఆదేశాల మేరకు గ్రామ నాయకులు బోయ బడిగి అంజినప్ప, గాజుల శ్రీరాములు కమ్మ ప్రశాంత్. రొద్దం మండలం కె నాగేంద్ర.క్లస్టర్ ఇన్చార్జ్ టీడీపీ కుటుంబ సభ్యులు డోర్ టు డోర్ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలు గురించి వివరించడం జరిగింది. గత టీడీపీ ప్రభుత్వంలో అడవి అంత ఫారెస్టు అధికారులు లేబర్ ని పెట్టి మేత అగ్నికి ఆహుతి కాకుండా ఒక ఎకరం పొలం విస్తీర్ణం ఒక చోట అలా మొత్తం అడవి అంతా 15 అడుగుల రోడ్డు మాదరి మేత కోసి దారి మాదరి వేసి ఎక్కడైనా అగ్నికి గురి అయితే ఆ ఎకరం పొలం మాత్రమే పొడయేది అడవి అంత సేఫ్ గా ఉండేది అక్కడే అగ్నికి ఆహుతి కాకుండా కాపాడే వారు కానీ ఈ ప్రభుత్వం ఏమాత్రం ఆలోచన చేయకుండా మొద్దు నిద్రలో పడింది అంతే కాకుండా పచ్చని చెట్లు మరియు ఎన్నో వన్యప్రాణులను సైతం ఈ అగ్నికి ఆహుతి అయి కనుమరుగు అవుతున్నాయన్నారు.

## పేదవాడికి పట్టెడన్నం పెట్టడమే టిడిపి లక్ష్యం

**– పులివర్తి సుధా రెడ్డి**



ఎన్నికల కోసం చికెన్ బిర్యానీ పెట్టి తర్వాత కనపడకుండా పోయే పార్టీ మాది కాదని పులివర్తి సుధారెడ్డి అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా అన్నా క్యాంటీన్ కోసం పోరాడుతూ అన్నా క్యాంటీన్ లో పెట్టే భోజనమే మేము పేదలకు పెడుతున్నామన్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల ఆర్టీసీ బస్టాండ్ సమీపాన ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద పేదలకు ఉచిత అన్నదాన కార్యక్రమం టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి గారు చేతులమీదుగా పాకాల మండల టిడిపి నాయకులు,మహిళా నాయకురాళ్ళ,కార్యకర్తల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ మేడే ని పురస్కరించుకొని కార్మికులకు,కర్షలకు,కూలీలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.ప్రతి సోమవారము,శనివారము పాకాల మండలం లోని వారపు సంతలలో అందరికీ ఉచిత భోజనాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం



పొరుమామిళ్ళ మండలం లోని రంగసముద్రం పంచా యతీ. మహబూబ్ నగర్ దుర్గా ఎదురుగా ఆటో మెకానికల్ షాప్ ఆదివారం రాత్రి సుమారు 1గంట సమయంలో అగ్ని ప్రమాదం జరిగింది మెకానికల్ అంగడిలోని సామాన్లు 2 ఆటోలు సుమారు 3 లక్షలరూపాలు నష్టం జరిగింది. ఆ విషయం తెలుసుకున్న యువ నాయకులు రితీష్ కుమార్ రెడ్డి చెరుకూరి రవికుమార్ ఆధ్వర్యంలో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం రూ.30,000 ఆర్థిక సహాయం అందించారు.

## జగనాసుర అవినీతి అంతే లేదు : మాజీ ఎమ్మెల్యే వైకుంఠం



జగనాసుర నేర చరిత్రకు అంతే లేదని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆరోపించారు. అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో జగన్ పది తలల చిత్రాన్ని స్థానిక నేతలతో కలిపి వైయస్ జగన్ అవినీతి చరిత్రను వివరిస్తూ ఒక్కొక్క తలను చించి వేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ జగన్ నేర చరిత్రకు అవినీతికి అంతే లేకుండా పోయిందని. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నాశనం చేశాడని పేర్కొన్నారు. మద్యం, గంజాయి రాష్ట్రం కేర్ ఆఫ్ గా నిలుస్తోందని. రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులను బెదిరిస్తూ, కేసులను బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవళ్ల మురళి, మారుతి కుమార్ గౌడ్, డిష్ నాగరాజు, విజయ్ శ్రీ రెడ్డి, బుల్లె శివబాల సంగా తేజస్విని పాల్గొన్నారు.



మడకశిర మున్సిపాలిటీ లోని అవినీతి అక్రమాలను ప్రశ్నించడానికి మున్సిపల్ ఆఫీస్ ముట్టడికి టిడిపి పార్టీ పిలుపునిస్తే దాన్ని పోలీసుల హౌస్ అరెస్టులతో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి అన్నగారిని మరియు కౌన్సిలర్ ఉమా శంకర్ మరియు మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ ను మరియు తెలుగు యువత అధ్యక్షుడు తిమ్మరాజు గారిని హౌస అరెస్టులతో నోటీసులు ఇవ్వడం జరిగింది.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

వైసిపి ప్రభుత్వం వచ్చాక గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి పైప్ లైన్లు వేసి నీలివ్వడం చేతగాక పాడుబెట్టారు. అధికారంలోకి వచ్చాక దోచుకోవడం, దాచుకోవడం తప్ప ఒక్క మంచినీటి కుళాయి అయినా వేశావా జగన్మోహన్ రెడ్డీ?

– నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



## వక్ఫ్ భూమిని కాపాడాలని లోకేష్‌కు వినతి పత్రం



నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామంలో గల మహాల్లా మజీద్‌కు సంబంధించిన సర్వే నంబరు 147/సిలో గల వక్ఫ్ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరుతూ హాజీ తురేగల్ మహ్మద్ యూసుఫ్, దివాన్ హబీబ్, లోడ్డ ఖాజా, జమాత్ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం నారా లోకేష్ కు వినతిపత్రంను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని కొంతమంది వ్యక్తులు మహాల్లా మజీద్‌కు సంబంధించిన సర్వే నంబరు 147/సి లో గల వక్ఫ్ భూమిని అన్యాక్రాంతం చేస్తున్నారని ఆ భూమిని కాపాడాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించామని తెలిపారు.

## ఆర్థిక సాయం చేసిన టిడిపి నేత



శింగనమల మండలం తరిమెల గ్రామానికి చెందిన సమ్మెట గుర్రమ్మ, సమ్మెట నల్లప్ప కుమార్తె నవనీత వివాహానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరమని తెలియజేశారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలంటే వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు సీఎం చేయాలన్నారు.

## ఎమ్మెల్యే గోరంట్లను కలిసిన టిడిపి నాయకులు



తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, రాజమహేంద్రవరం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని ఆయన నివాసంలో మంగళవారం చింతలపూడి మండలం టీడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటం అందజేశారు. అనంతరం ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.

# సభ్య సమాజం సిగ్గుపడేలా రజనీకాంత్‌పై నిందలా

సామాన్య కుటుంబంలో పుట్టి, సాధారణ ఉద్యోగం నుండి సినీ సూపర్ స్టార్ స్థాయికి ఎదిగినా, ఒదిగి ఉండే తలైవర్ రజనీకాంత్ గురించి వైసిపి మంత్రులు, నాయకులు మాట్లాడటం సభ్య సమాజం తలదించుకొనేలా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో గంటా నూకరాజు మాట్లాడారు. రజనీకాంత్ ఒక సినీ ఇండస్ట్రీ శక్తి అని, సేవా తత్పరుడని, ఎంతోమందిని సామాజిక, సంఘ సేవ ద్వారా తనదైనశైలిలో ఆదుకున్నారని అన్నారు. సినీ ఇండస్ట్రీలో రజనీని అనుసరించి ఎంతోమంది కొత్తతరం నటీనటులు పరిచయం అయ్యారని చెప్పారు.



అలాంటి గొప్ప మనసున్న వ్యక్తిని వైసిపి గుడుంబా, గుట్కా నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడేముందు కాస్త ఆలోచించాల్సిన అవసరం లేదా.? అని హెచ్చరించారు. ఎన్నో తమిళ సినిమాలో నటించిన రోజా కూడా రజనీకాంత్‌పై ఈవిధంగా మాట్లాడటం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిధిగా పాల్గొని అన్నగారితో ఆయనకు ఉన్న పరిచయాలను, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండేటప్పుడు చేసిన మంచి పనులను ఒకసారి గుర్తుచేశారని అన్నారు. రజనీకాంత్ మాటల్లో అబద్ధం ఉంటే స్పందించాలని లేదా వైసిపి ప్రభుత్వం కోసం గాని, జగన్ కోసం గాని మాట్లాడితే స్పందించాలని అన్నారు. అంతేగాని మీ నాయకుడి మెప్పుకోసం నోరు ఉందికదా అని మాట్లాడితే సహించేది లేదని అన్నారు. దేశంలోనే అతి ఎక్కువ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న స్టార్ హీరో రజనికాంత్ అని అంతటి హీరోపై నిందలు వేస్తే తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు గాని, నందమూరి అభిమానులు గాని, రజనీ అభిమానులు గాని సహించేది లేదని గంటా నూకరాజు హెచ్చరించారు.

# నరసరావుపేటలో డాక్టర్ కోడెల 75 వ జయంతి వేడుకలు

నరసరావుపేట పట్టణంలో స్థానిక జమిందార్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన డాక్టర్ కోడెల శివప్రసాదరావు 75 వ జయంతి వేడుకలలో భాగంగా నందమూరి తారకరామారావు, డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ, డాక్టర్ కోడెల శివప్రసాదరావు మంచి మనసున్న డాక్టర్ అని ఎంతో మంది పేదలకు అతి తక్కువ ఖర్చుకు వైద్య సేవలు అందించారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు సేవ చేసేందుకు డాక్టర్ వృత్తిని వదిలి నందమూరి తారక రామారావు పిలుపు మేరకు రాజకీయ రంగంలోకి ప్రవేశించి రాజకీయలలో రాణించారని తెలిపారు. ఏ రంగంలో పని చేసిన పేదలకు సేవ చేసే లక్ష్యంతోనే పని చేశారని కొనియాడారు. తనకు కేటాయించిన మంత్రిత్వ శాఖలలో నూతన సంస్కరణ



తీసుకువచ్చి నిర్వహించిన మంత్రి పదవులకు వన్నె తెచ్చారన్నారు. డాక్టర్ కోడెల బాటలోనే నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి డా. చదలవాడ అరవింద బాబు పయనిస్తున్నారని అరవింద బాబును ప్రజలందరూ ఆశీర్వదించాలని డాక్టర్లు పిలుపునిచ్చారు.

# నిబద్ధత కలిగిన నేత కోడెల: నక్కా ఆనంద్‌బాబు

తెలుగుదేశం పార్టీకి డాక్టర్ కోడెల శివప్రసాదరావు నిబద్ధత కలిగిన నేత అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు అన్నారు. మాజీ స్పీకర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కోడెల శివ ప్రసాద్ 75 వ జయంతిని గుంటూరులో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు పాల్గొన్నారు. కోడెల చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదనంతరం నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... టిడిపి కి బలమైన నిబద్ధత కలిగిన నేత కోడెల అని, వారి ఆశయ సాధన కోసం పని చేస్తాం అని ఆయన చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మద్దిరాల మ్యానీ, కనపర్తి శ్రీనివాసరావు, వేములపల్లి శ్రీరాం ప్రసాద్, గోళ్ల ప్రభాకర్, సొపాటి రత్నం, నాగేశ్వరావు, బలరాం, ఆదాము, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



వినుకొండలో...

వినుకొండ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో మంగళవారం మాజీ స్పీకర్ కోడెల శివ ప్రసాద్ 75వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కోడెల శివప్రసాదరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కోడెల జీవితం యొక్క జీవితాన్ని గురించి కొనియాడారు.

## జిల్లెలమూడిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

కందుకూరు మండలం జిల్లెలమూడి గ్రామంలో టిడిపి ఇంచార్జ్ నాగేశ్వరావు ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తుల సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య మాట్లాడుతూ, ఒక్క ఛాన్స్ ఇస్తే సీఎం జగన్ రాష్ట్రాన్ని ఎలా నాశనం చేశాడో ప్రజలు గమనించాలన్నారు. ధరలు చార్జీలు, విపరీతంగా పెరిగిపోయి ప్రజలు బాధలు పడుతున్నారని



తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని విమర్శించారు.

పార్టీ పాటలు

## ఇంటర్ బోర్డుకు సర్కార్ గ్రహణం

రాష్ట్రంలో జగన్ సర్కార్ పని తీరు పిట్ట కొంచెంబి కూత ఘనం అన్నట్టుగా తయారైంది. వస్తున్న రాబడి ఎటు పోతుందో అన్న విషయం పక్కన పెడితే నిద్రలో ఉన్న లేకపోయినా ప్రచారం కోసం ఏదో ఒక పథకం ప్రారంభించడం. దానికి పైసా కూడా ఇవ్వకుండా ఆయా మాత్య సంస్థల నుంచి లాగేసుకొని అమలు చేయడం వైసిపి రివాజుగా మార్చుకుంది. ఇప్పుడు ఈ ఖాతాలోకి ఇంటర్ బోర్డు చేరింది. ప్రభుత్వం ప్రతిష్టాకరమని ప్రకటించుకున్న నాడు-నేడు పథకం అమలుకు పిల్లల ఫీజు లే ఆధారమయ్యాయి. వారు కట్టిన ఫీజులను ఇంటర్ బోర్డు రూపాయి ,రూపాయి పేర్చుకుంటూ రాగా జగన్ ప్రభుత్వం ఒక దెబ్బతో మొత్తం నిధులను లాగేస్తోంది. ఎవరు అడగకపోయినా గొప్పల కోసం పోయి చేపట్టిన ఇంటర్ కాలేజీల్లో నాడు నేడు పథకానికి రాష్ట్ర సర్కార్ నిధులు మళ్ళించింది. ఇప్పటికే రెండు విడతల్లో రూ.110 కోట్లు నాడుబనేడుకు చెల్లించగా మరో రూ. 180 కోట్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ డబ్బులు కూడా ఇచ్చేస్తే ఇంటర్ బోర్డుకి మిగిలేది రూ. 20 కోట్లు మాత్రమే నన్న విషయం తెలిస్తే భవిష్యత్తులో ఇంటర్ బోర్డు పరిస్థితి ఎలా ఉండబోతుందో ఇట్టే ఊహించుకోవచ్చు. ఎన్నో దశాబ్దాలుగా పైసా. పైసా కూడా పెట్టుకుంటూ వస్తున్న ఫీజు డబ్బులను నాడుబి నేడు పథకం పేరుతో లాగేసుకావడం తో విద్యా శాఖ వర్గాల నుంచి కూడా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో టీలు, పేపర్లకు కూడా ప్రభుత్వం వైపు దీనంగా చూడాల్సిన పరిస్థితి వస్తుందేమోనన్న ఆందోళన విద్యాశాఖలో కనిపిస్తోంది. వచ్చే సంవత్సరం పుస్తకాల కొనడానికి డబ్బులు ఉన్నాయా లేదా అని చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలా ఉంటే ప్రభుత్వం పెద్దల ఆదేశాలతో అబ్బే అటువంటి పరిస్థితి ఏమీ లేదంటూ అధికారులు బింకం ప్రదర్శిస్తున్నారు. రాష్ట్రంలో 470 ప్రభుత్వం ఇంటర్ కాలేజీలు ఉన్నాయి. వాటిలో 430 కాలేజీలలో నాడుబనేడు పథకం కింద అభివృద్ధి చేయాలని వైసిపి సర్కార్ నిర్ణయించింది. ఇందుకోసం రూ. 288 కోట్లు అవసరమని అంచనా వేశారు. ముందు చూపు లేకుండా హడావిడిగా ప్రారంభించిన ఈ ఈ పథకానికి ప్రభుత్వం ఒక పైసా కూడా విడుదల చేయకపోవడం గమనార్హం. ప్రభుత్వం 100 డబ్బులు లేవు కాబట్టి ఇంటర్ బోర్డు నిధులను అందుకోసం వినియోగించాలని ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంది. దీని కోసం ప్రభుత్వం కొంత నిమిత్తం ఇస్తుందని. కొంత బోర్డు నుంచి తీసుకుంటుందని తొలుత భావించారు. కానీ ఇప్పుడు 100% నిధులు ఇంటర్ బోర్డువేనని ప్రభుత్వం తేల్చేసింది. మొదట రూ. 90 కోట్లు ఇంటర్ బోర్డు నాడుబి నేడు కు ఇచ్చింది. ఇటీవల మరో రూ. 20 కోట్లు బదిలీ చేసింది. ప్రభుత్వం అంచనాల ప్రకారం మరో రూ180 కోట్లు కావాలి. ఇంటర్మీడియట్ ఉద్యోగుల జీతాలకు తప్ప ప్రభుత్వం ఇతర ఇతర నిధులు ఇవ్వదు. అలాగే ఇంటర్ బోర్డులో అన్ని నిధులను ఎప్పుడు తీసుకోదు. కానీ జగన్ ప్రభుత్వం మాత్రం నాడు నేడు కోసం ఇంటర్ బోర్డు నిధులు తీసుకుని ఖర్చు చేస్తూ ఇది తమ ఘనతగా చాటుకోవటం విచిత్రంగా ఉంది. వైసీపీ నాడు నేడు పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాకరమైనదిగాప్రభుత్వం ప్రతిష్టాకరమైంది గా చెప్పుకుంటుంది గాని పైసా మాత్రం విదిల్చిన పాపానికి పోవడం విడ్డూరంగా ఉంది. డిగ్రీ కాలేజీల్లోనూ నాడుబనేడు అమలు చేయాలని సర్కార్ ఆలోచన చేస్తున్నది. దీనితో తమ నిధులను కూడా ప్రభుత్వం లాగేస్తుందేమోనని యూనివర్సిటీలు, కాలేజీలు భయపడే పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయి.

# కన్నీటి సుడిలో రైతులు, నిందితుల రక్షణలో జగన్

వివేకా హత్య కేసులో చిక్కుకున్న నిందితులను కాపాడటం పై చూపిస్తున్న పట్టుదల,ప్రేమ. అకాల వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడంపై చూపడంలేదు జగన్ ప్రభుత్వం. వివేకా హత్య కేసులో నిందితులకు న్యాయ సహాయం అందించే క్రమంలో జగన్ రెడ్డి ప్రభుత్వ పాలనను ఆసాంతం పక్కన పడేసిందన్న ఆరోపణలు వస్తున్నాయి. పాలన పడకేసిన విషయం బయటకు పొక్కకుండా రోజా వివిధ శాఖలపై మొక్కుబడి సమీక్షలు జరుపుతున్నారు. ఏ క్షణంలో నైనా అవినాశ్‌ను సీబీఐ అరెస్టు చేసే అవకాశం ఉండడంతో ముఖ్యమంత్రి ఆందోళన చెందుతున్నట్లు సమాచారం. వివేకా హత్య పరిణామా లు జగన్‌కు కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయి అనడంలో సందేహంలేదు. ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో అకాల వర్షాలకు చేతికొచ్చిన పంటలు నీటమునిగి రైతులు కన్నీరు మున్నీరు అవుతుంటే. ప్రభుత్వం మాత్రం పట్టనట్లు వివేకా హత్య పరిణామాల నుండి ఎలా బయట పడాలన్న ప్రయత్నాలు బలంగా చేస్తుంది. రాష్ట్రంలో కష్టాల్లో వున్న రైతులను ఆదుకొనే దిక్కు లేదు. ఆరుగాలం శ్రమించి,అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పండించిన పంటలు చేతికి వస్తున్న సమయంలో అకాల వర్షాలు విరుచుకు పడి పంటలు నీటి పాలు కావడంతో రైతుల ఆశలు అడియా సలయ్యాయి. ఏటా ప్రకృతి ప్రకోపానికి పంట చేతికొచ్చిన తరుణంలో వచ్చిన అకాల వర్షాలకు పంటలు దక్కక పోగా.పెట్టిన పెట్టుబడులు కోల్పోయి అప్పుల పాలు అవుతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు వ్యవసాయ రంగ మనుగడకే ముప్పుగా పరిణమి స్తున్నాయి. రాష్ట్రంలో 3లక్షల ఎకరాలకు పైగా పంటలు నీటమునిగి పంటలకు తీవ్ర నష్టం జరిగినట్లు సమాచారం. నిండా మునిగి దిక్కుతోచని స్థితి లో పడిన అన్నదాతని ఉదారంగా ఆదుకోవాల్సిన ప్రభుత్వం అడ్రస్ లేదు.అన్నదాత కు అండగా నిలవాల్సిన ప్రభుత్వం వారిని గాలికి వదిలేసింది.కనీసం రైతులను పరామర్శించిన దిక్కు లేదు.పనికి మాలిన మంత్రులు అందరూ రజనీ కాంత్ ను తిట్టే పనిలో వున్నారు. చంద్రబాబుని తిట్టడం తప్ప వారికేమి తెలియదు. కనీసం వారి శాఖలో ఎం జరుగుతుందో తెలియదు.తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చే ఆదేశాల ప్రకారం ఎవర్ని తిట్టాలో వారిని తిట్టడానికి పరిమితం అవుతున్నారు.ప్రజల పట్ల బాధ్యత లేని కోడికత్తి నేతా శ్రీలను కోరి తెచ్చుకొని ఫలితం అనుభవిస్తున్నారు ప్రజలు. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షాలకు వరి మిరప, పసుపు, తదితర పంటలు. మామిడి, బొప్పాయి, అరటి ఇతర ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. చేతికొచ్చిన పంటలు దెబ్బతినడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. అక్కడక్కడా వడగళ్లు పడడంతో గాలులకు మామిడికాయలు నేలరాలాయి. మార్చి లో కురిసిన అకాల వర్షాలకే రైతులు తీవ్రంగా నష్టపోగా దానినుంచి కోలు కోకముందే ఏప్రియల్ లో వచ్చిన అకాల వర్షాలు రైతులను కోలుకోలేని దెబ్బతీశాయి. మార్చిలో దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించలేదు ప్రభుత్వం. అంతేకాదు ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో పంటలు దెబ్బతిన్నాయో కూడా అంచనా వెయ్యలేదంటే జగన్ ప్రభుత్వానికి రైతులంటే ఎంత లెక్కలేని తనమో అర్థం అవుతుంది. రబీ వరి సాగు చేసి కోసిన వరి పంట పనలు నీటమునిగి తేలియాడుతున్నాయి. కోతకు వచ్చిన వరి వర్షానికి గాలులకు, రాళ్ళ వర్షానికి ఒరిగిపోయి నీటమునిగింది. కొన్ని చోట్ల వర్షాలకు ముందు కోసి నూర్పిడి చేసి అరబెట్టిన ధాన్యం లక్షల టన్నుల తడిచి ముద్ద అయింది. కళ్లాల్లో ఆరబెట్టిన మిర్చి, పసుపు, ఉద్యాన పంటలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లింది. వర్షాలకు ఒక్కొక్క రైతు ఎకరాకు రూ 30 వేల నుండిరూ లక్ష వరకు నష్ట పొయ్యారు.రైతులకు మద్దతు ధర దక్కడంలేదు.ఆర్బీకేలు వైసిపి నేతల అవినీతి కి కేంద్రాలుగా మారాయి. తడిసిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చెయ్యాలని రైతులు కోరుతున్నారు. కష్టపడి పండించి పంటలు కళ్ల ఎదుటే తడిసిపోతున్నా రైతులు ఏమీ చేయలేని స్థితిలో ఉండిపోయారు. పంటలు కోల్పోయిన రైతుల ఆవేదన అంతులేనిది. రైతులకు కష్టాలే పెట్టుబడి,కన్నీళ్లే దిగుబడిగా మారింది. రైతులను ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫల మయింది.రూ 4 వేల కోట్లతో ప్రకృతి విపత్తు నిధిని ఏర్పాటు చేస్తామని, రూ 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామన్న జగన్ ప్రభుత్వ హామీ ఏమైందో తెలియదు. ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. ఒక పక్కన అకాల వర్షాలు విరుచుకు పడుతున్నాయి. నూర్చిన ధాన్యాన్ని రోడ్ల పై ఆరబెట్టలేక,పరదాలకు అద్దెలు చెల్లించలేక వచ్చిన ధరకు రైతులు అమ్ముకొంటున్నారు. రాష్ట్రంలో నేటికీ ప్రధాన పంట వరి. దీనిని పండించే వారిలో అత్యధికులు కౌలు రైతులే. నిజమైన ఈ సాగుదార్ల పేర్లు ఇ- క్రాప్ బుకింగ్‌లో ప్రభుత్వం నమోదు చేయడం లేదు. భూ యజమానుల పేర్లు అందులో నమోదు చేయడంతో కౌలుదారులు పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో అమ్ముకోలేక కమిషన్ ఏజెంట్లు, మిల్లర్ల దయాదాక్షిణ్యాలపై ఆధార పడుతున్నారు. జగన్ పాలనలో వ్యవసాయం గాలిలో దీపమైంది.విత్తనం వేసిన దగ్గర నుండి ఉత్పత్తులు మార్కెట్ లో అమ్ముకోనే దాకా ప్రతి దశలోనూ రైతులను చెయ్యి పట్టినడిపిస్తానని బులిపించి అధికారంలోకి వచ్చిన జగన్ జమానా లో రైతులకు చేసిన సాయం కంటే చేసిన వంచనలే ఎక్కువని చెప్పాలి. అన్నపూర్ణగా పేరొందిన ఆంధ్రప్రదేశ్ లో అన్నదాత అప్పులు ఊబిలో కూరుకుపోయి దిక్కులు చూస్తున్నాడు. జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు రైతులను మభ్యపెట్టడానికే తప్ప వారిని ఆదుకొనేవి కావు. పకృతి పగ,ప్రభుత్వ దగా రైతులోకాన్ని అతలాకుతలం చేస్తుంది.జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో ఇన్ సబ్సిడీ కింద రైతులకు ఇచ్చింది కేవలం రూ 1911 కోట్లు మాత్రమే. రైతులు నష్టపోయింది దాదాపు రూ 20 వేల కోట్ల పంట ఉత్పత్తులు నష్టపోయారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్లలో రూ.3,759,51 కోట్లు చెల్లించడం జరిగింది. ఒక్క 2016-17 లోనే రూ 1820 చెల్లించడం జరిగింది. నేడు ఈ- క్రాప్ నమోదు తో పాటు అనేక కొర్రీలతో రైతులకు పరిహారంలో కోతపెడుతు న్నారు. 33 శాతం పంట నష్టపోతేనే పంట పరిహారం చెల్లిస్తున్నారు. వ్యవసాయ రంగానికి రూ.కోట్లు ఖర్చు చేస్తున్నాం అంటూ పెద్ద ఎత్తున ప్రకటనలు ఇస్తున్నా ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది రైతుల దుస్థితి. అంకెల గారడీలతో, అబద్దాలతో రైతులను దారుణంగా దగా చేస్తున్నారు.రైతులు పెట్టుబడి భారం మోయలేక సతమతమవుతున్నారు. రైతులకు పెట్టుబడి సాయం ఇస్తున్నాం అని ప్రభుత్వ పెద్దలు గొప్పలు చెప్పుకొంటున్నా ఆ సాయం ఏ మూలకూ చాలని పరిస్థితులతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో దేశం లోనే రైతు,వ్యవసాయ కార్మికుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడో రాష్ట్రం గా నిలవగా,నేషనల్ శాంపిల్ సర్వే రైతు రుణ గస్తులున్న మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని కితాబు ఇచ్చింది.



నీరుకొండ ప్రసాద్

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

ప్రభుత్వ దుర్మార్గాలను ప్రశ్నించిన మహిళపై హత్యాయత్నం కింద కేసు పెట్టి ప్రతాపం చూపడం సిగ్గుచేటు. మహిళల అక్రమ అరెస్టులు రాష్ట్రంలో రాక్షస పాలనకు నిదర్శనం. జగన్ పైశాచిక పాలనకు, సైకోయిజానికి పరాకాష్ట.

- దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి



## వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలి



అనకాపల్లి జిల్లా రావికమతం మండల చినపాచిల గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో చెరువులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. చోడవరం టీడీపీ పార్టీ ఇంచార్జ్ బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గునురు మల్లు నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు రాజన్న కొండ నాయుడు, సర్పంచ్ శంకర్రావు పాల్గొన్నారు. ప్రజలను చైతన్య పరుస్తూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియపరిచారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, రైతులు ఉద్యోగస్తులు మధ్య పేద తరగతి కుటుంబాలు సుఖముగా బ్రతకడం లేదని అన్నారు. టీడీపీ పార్టీ హయాంలో ఆదరణ పథకం ద్వారా బీసీలకు పనిముట్లు ఇచ్చారని అన్నారు. దళితుల 27 పథకాలు రద్దుచేసి ఎస్సీ కార్పొరేషన్ నిధులు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ఇళ్ల పట్టాల పేరుతో దళితుల భూములను బలవంతాన్న లాక్కుంటున్నారన్నారు. నిత్యావసర ధరలు కూడా ఆకాశాన్ని అంటాయని క్రిస్మస్ కానుకలు పెండ్లి కానుకలు రద్దు చేశారని. రాష్ట్రంలో రాక్షస పరిపాలన కొనసాగుతుందని రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోవాలంటే రాబోయే రోజులలో అందరూ చైతన్యవంతులై తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా గెలిపించాలన్నారు.

## రాష్ట్రంలో రాక్షస పరిపాలన

వైసీపీ హయాంలో రాష్ట్రంలో జగనాసుర రాక్షస పరిపాలన సాగుతోందని టీడీపీ యువత రాష్ట్ర నాయకులు రావి రత్నగిరి అన్నారు. మోపిదేవిలో టీడీపీ కార్యాలయం వద్ద టీడీపీ అధిష్టానం పిలుపు మేరకు జగనాసుర చిత్రపటాల దించివేత కార్యక్రమం నిర్వహించారు. రత్నగిరి మాట్లాడుతూ సొంత బాబాయి హత్యతో అధికారంలోకి వచ్చిన జగన్మోహనరెడ్డి ఆరోజు సాక్షి దినపత్రికలో చంద్రబాబు చేతిలో పొడవాటి కత్తి పెట్టి వివేకానందరెడ్డి హత్య నెపం టీడీపీపై నెట్టేందుకు దుర్మార్గమైన కుట్ర చేశారన్నారు. ఇప్పుడు ఒక కన్ను మరో కన్నును పొడుచుకుందని, ఒక చెయ్యి ఇంకో చెయ్యిని నరుక్కుందని తేలిన నేపథ్యంలో సాక్షి యాజమాన్యం చంద్రబాబుకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వివేకా హత్య కేసుతో అనుబంధం ఉన్న వైఎస్ కుటుంబం మొత్తం చంచల్ గూడ జైలుకు వెళ్లే స్థాయిలో వాస్తవాలు వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో ఆ జైలుకు వైఎస్ చంచల్ గూడ జైల్ అని పేరు మార్చేయవచ్చు అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మోపిదేవి మండలం అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, సీనియర్ నాయకులు రావి నాగేశ్వరరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి శూన్యం



మడకశిర పట్టణంలోనే టిడిపి కార్యాలయంలో టీడిపి నాయకులు మంగళవారం సమావేశం నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ ఎంపీపీ అశ్వత్ నారాయణ మాట్లాడుతూ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి చెందిందేమి లేదని అన్నారు సంక్షేమ పథకాలు పేరిట ప్రజలను నిండా ముంచారని అన్నారు చెత్త ఇంత పన్నులు పెంచి ప్రజలపై పెనుభారం మోపారన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గద్ద దించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎంపీపీ అరుణ ఆదినారాయణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు టిడిపి నేతల పరామర్శ



అకాల వర్షాలతో ధాన్యం తడిసి నష్టాన్ని చవిచూసిన రైతన్నలను రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు ఆకుల రామకృష్ణ మంగళవారం పరామర్శించారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం అవిడి గ్రామంలోని తడిసిన ధాన్యం రాశులను టిడిపి నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతకు అకాల వర్షాలు కష్టాలు పాలు చేసిందన్నారు. చేతికొచ్చిన పంట నీటి పాలై నష్టాల బారిన పడ్డారన్నారు. నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షులు జి. వెంకటస్వామి, కొత్తపేట మండల తెలుగు రైతు అధ్యక్షులు చోడపనీడి భాస్కరరావు మండల టిడిపి అధ్యక్షులు కంఠం శెట్టి శ్రీనివాసరావు, బూసి భాస్కరరావు, గుబ్బల మూర్తి, బండారు సత్తిబాబు, సూరవరపు రామకృష్ణ, ఐరెడ్డి రామారావు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృధికి నోచుకోని పేదల సొంత ఇంటి కళ



సెల్ఫీ ఛాలెంజ్ లో భాగంగా మంగళవారం మదనపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ దొమ్మలపాటి రమేష్ టిడ్కో గృహాలను, సందర్శించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో పేద ప్రజల సొంత ఇంటి కళ నెరవేర్చుటలో భాగంగా టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టి అతి తక్కువ సమయంలోనే 90 శాతం పూర్తి చేయటం జరిగిందన్నారు.
కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న కూడా మిగిలిన 10 శాతం కూడా పూర్తి చేయలేని స్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నాలుగేళ్లలో టిడ్కో గృహాల అభివృద్ధి మదనపల్లి శాసనసభ్యులు నవాబ్ భాషా అయితే నేమి, వైసిపి ప్రభుత్వం అయితే నేమి చేసింది ఏమైనా ఉందంటే అది బులుగు పార్టీ అయిన వైసీపీ పార్టీ రంగులు వేయటమే తప్ప మరేటి లేదన్నారు. మీ పదవి కాలం పూర్తయ్యే లోపు మిగిలిన 10 శాతం పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను ఇవ్వగలిగే సత్తా, దమ్ము, ధైర్యం మీ పార్టీకి ఉందా ఎమ్మెల్యే నవాబ్ భాష అని సవాల్ విసిరారు.

# భూ అక్రమాల ఆరోపణలపై పరిటాల సునీత సవాల్



భూ అక్రమాల ఆరోపణలపై రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై పరిటాల సునీత ఫైర్ అయ్యారు. ఎన్నిసార్లు చెప్పిందే చెబుతావ్. ప్రభుత్వం మీది. అధికారులు మీ చేతుల్లో ఉన్నారు. భూ అక్రమాలు జరిగి ఉంటే విచారణ చేయించు అంటూ మాజీ మంత్రి పరిటాల సునీత సవాల్ విసిరారు.
అనంతపురం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి, కురుగుంట, రాచానపల్లి, సోములదొడ్డి, ఇటుకలపల్లి, అక్కంపల్లి, కొడిమి పొలాల్లోని సర్వే నంబర్లలో టీడీపీ హయంలో వేలాది మందికి ఫేక్ పట్టాలిచ్చారని ఆరోపిస్తున్నారు.
ఇదే అంశం మీద త్వరితగతిన విజిలెన్స్ అధికారులతో విచారణ చేయించాలని జిల్లా కలెక్టర్ ను కలసి ఫిర్యాదు చేశారు. సీఎం జగన్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్టు చెప్పుకుంటున్నారు. అయితే దీనిపై మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్రంగా స్పందించారు. ప్రతి రెండు మూడు నెలలకు ఒకసారి వచ్చి ఫేక్ పట్టాలిచ్చామని బురద చల్లడం కాదని. ధైర్యం ఉంటే నిరూపించాలన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో వాస్తవంగా నకిలీ పట్టాలిచ్చి ఉంటే, నాలుగేళ్లుగా ఏ గాడిద పళ్లు తోముతున్నావని సునీత ప్రశ్నించారు.
ప్రభుత్వం మీదే కదా. అధికారులు మీ వాళ్లే ఉన్నారు కదా. విచారణ చేయించుకో ఎవరు వద్దన్నారని నిలదీశారు. ఇప్పుడు విజిలెన్స్ ఎంక్వైరీ కోరుతున్నావ్. అవసరమైతే సీబీఐ చేత కూడా విచారణ చేయించుకో. మేము కూడా సహకరిస్తామని సునీత స్పష్టం చేశారు.
అధికారులకు సహకరించేందుకు మండలంలో ఉన్న మా కన్వీనర్లు కూడా వస్తారన్నారు. అది మానేసి ప్రతి సారి పరిటాల సునీత హయాంలో ఫేక్ పట్టాలిచ్చారంటూ ఆరోపణలు చేస్తూ బురద చల్లే పనిలో ఉన్నారన్నారు.
టీడీపీ హయాంలో ఇచ్చిన పట్టాలు, అలాగే ఈ నాలుగేళ్లలో జరిగిన భూ అక్రమాలు, ప్రభుత్వం ఇచ్చినట్టుగా చెబుతున్న పట్టాల మీద విచారణ చేయించాలని సవాల్ విసిరారు. ఇందులో మా తప్పు ఉందని తేలితే దేనికైనా సిద్ధమని స్పష్టం చేశారు. చేయాల్సిన పని వదిలేసి. 24గంటలు పరిటాల కుటుంబం మీద పడి ఏడవటం మానేయాలని సూచించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



గోవా రాష్ట్రంలో జరుగుతున్న నేరాల్లో వలస కార్మికులే కారణం. బిహార్, ఉత్తర ప్రదేశ్, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మకులే ఈ నేరలకు పాల్పడుతున్నారు. కాబట్ట వారిని నియమించుకునే ముందే వారి లేబర్ కార్డులను తీసుకోవాలి. - ప్రమోద్ సావంత్, గోవా సిఎం

# లంకలో చైనా రాడార్ బేస్!

## భారత్‌పై నిఘాయే లక్ష్యం



దక్షిణ భారతదేశంలోని భారత వ్యూహాత్మక ఆస్తులు, హిందూ మహాసముద్ర ప్రాంతంలో భారత నౌకాదళం కార్యకలాపాలు, డియెగోలో అమెరికా సైనిక కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు వీలుగా శ్రీలంకలోని డోండ్రా బే సమీపంలోని అడవుల్లో రాడార్ స్థావరాన్ని ఏర్పాటు చేయాలని చైనా పరిశీలిస్తోందని ఎకనామిక్ టైమ్స్ నివేదించింది. కుడంకుళం, కల్పక్కం అణువిద్యుత్ కేంద్రాలపై కూడా రాడార్ కన్ను వేయగలదు. డోండ్రా బే శ్రీలంక దక్షిణ అత్యంత కొన వద్ద ఉంది. ఇది ఒకప్పుడు ద్వీప దేశానికి రాజధానిగా ఉన్నందున చారిత్రాత్మకంగా ముఖ్యమైనది. చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఏరోస్పేస్ ఇన్ఫర్మేషన్ రీసెర్చ్ ఈ ప్రాజెక్ట్‌లో పాల్గొనవచ్చని వార్తాపత్రిక పేర్కొంది. ఇది ప్రాంతం అంతటా భారతదేశ వ్యూహాత్మక ప్రయోజనాలకు హానికరం. అండమాన్, నికోబార్ దీవులకు ప్రయాణించే భారత నౌకాదళ నౌకల కదలికల ను రాడార్ ట్రాక్ చేయగలదు. రాడార్ కుడంకుళం, కల్పక్కం అణు విద్యుత్ ప్లాంట్లను పర్యవేక్షించగలదని, ఈ సౌకర్యాలలో ఇంధనం నింపగలదనే భయాలు కూడా ఉన్నాయని వార్తాపత్రిక నివేదించింది. శ్రీలంకలో చైనా కార్యకలాపాలపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. గత సంవత్సరం చైనా నిఘా నౌక యువాన్ వాంగ్ 5 భారతదేశ హెచ్చరికలు ఉన్నప్పటికీ చైనా అభ్యర్థనకు శ్రీలంక ప్రభుత్వం అంగీకరించడంతో హంబన్‌తోట నౌకాశ్రయంలో చేరుకుంది. శ్రీలంక నౌకను హంబన్‌తోట వద్ద డాక్ చేయడానికి అనుమతించింది. ఇంధనం నింపడం, లాజిస్టిక్స్ సరఫరా కోసం ఆరు రోజుల పాటు ఉంచింది. తన రుణాన్ని తిరిగి చెల్లించలేక శ్రీలంక చైనాకు కంట్రోలింగ్ ఈక్విటీ వాటాతో పాటు 99 సంవత్సరాల లీజును హంబన్‌తోట పోర్టుకు ఇచ్చింది. దానిని డిసెంబర్ 2017లో అప్పగించింది.

## నేడు ముల్కి ఎన్నికల ర్యాలీలో మోదీ ప్రసంగం



మంగళూరు సమీపంలోని ముల్కిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 3న మంగళూరులో ప్రధాని పర్యటనకు ముందు సన్నాహాలు జరుగుతున్నాయి. మంగళూరు సమీపంలోని ముల్కిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 3న మంగళూరులో ప్రధాని పర్యటనకు ముందు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 3వ తేదీ బుధవారం నాడు దక్షిణ కన్నడలోని ముల్కిలో ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తారని బీజేపీ దక్షిణ కన్నడ విభాగం అధ్యక్షుడు సుదర్శన్ మూడ్బిద్రి తెలిపారు. దక్షిణ కన్నడ, ఉడిపి జిల్లాల్లోని 13 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 2.50 లక్షల మందికి పైగా ర్యాలీలో పాల్గొంటారని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ర్యాలీలో ప్రధాని ప్రసంగిస్తారు.

## జె అండ్ కెలో 12 చోట్ల ఎన్ఐఏ దాడులు

గతేడాది నమోదైన కేసు విచారణలో భాగంగా జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) మంగళవారం జమ్మూకశ్మీర్‌లోని 12 చోట్ల దాడులు నిర్వహించింది.
నిషిద్ధ సంస్థలు, వాటి అనుబంధ సంస్థల నేతృత్వంలోని ఉగ్రవాద కార్యకలాపాలను వివిధ మారుపేర్లతో, అన్నీ పాకిస్తానీ హ్యాండ్లర్ల ఆధ్వర్యంలో నిర్వహించే నేరపూరిత కుట్రను వెలికితీయడంపై కేసు దృష్టి కేంద్రీకరించబడింది.

## దేశవ్యాప్తంగా పలుప్రాంతాల్లో భారీ వర్షసూచన



వాయువ్య భారతదేశంలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఢిల్లీలో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని, జమ్మూ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానాలకు హెచ్చరికలు జారీ చేయబడ్డాయి. నాలుగు రోజుల పాటు మధ్యప్రదేశ్‌లో కూడా చెదురుమదురు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## ఏప్రిల్‌లో జీఎస్‌టీ ఆదాయం రూ.1.87 ట్రిలియన్లు

ఏప్రిల్‌లో భారతదేశం నెలవారీ జీఎస్‌టీ సేకరణ గరిష్ఠంగా రూ1.87 ట్రిలియన్లకు చేరుకుంది. ఇది సంవత్సరానికి 12% పెరుగుదల. ప్రభుత్వ ప్రకటన ప్రకారం. పన్ను ఎగవేతలను ఎదుర్కోవడానికి చేసిన ప్రయత్నాలు, మహమ్మారి తర్వాత దేశం ఆర్థిక పునరుద్ధరణ కారణంగా ఈ వృద్ధికి కారణమైంది. మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం స్థూల ప్రాతిపదికన రూ.18.10 లక్షల కోట్ల జీఎస్టీని వసూలు చేసింది.

## అటామిక్ ఎనర్జీ కమిషన్ చైర్మన్‌గా అజిత్ కుమార్ మొహంతి



భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బీఏఆర్‌సీ) డైరెక్టర్ డాక్టర్ అజిత్ కుమార్ మొహంతి అటామిక్ ఎనర్జీ కమిషన్ చైర్మన్‌గా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీగా నియమితులయ్యారు. ఆయన వయసు 66 సంవత్సరాలు వచ్చేవరకు లేదా 2025 అక్టోబర్ వరకు ఈ పదవిలో ఉంటాడు. మొహంతి తన రంగంలో అనేక అవార్డులను అందుకున్న ప్రముఖ ఒడియా భౌతిక శాస్త్రవేత్త.

## తీహార్ జైల్లో గ్యాంగ్‌స్టర్ హత్య



తీహార్ జైల్లో ఉన్న గ్యాంగ్‌స్టర్ టిల్లు తాజ్‌పురియా మంగళవారం తెల్లవారుజామున గోగి గ్యాంగ్ సభ్యులు హత్యచేశారు. హై-సెక్యూరిటీ వార్డ్‌లోని ఇనుప గ్రిల్‌ను కత్తిరించి అతనిపై పదునైన వస్తువుతో దాడి చేసి చంపినట్లు అధికారులు తెలిపారు. గ్యాంగ్‌స్టర్ జితేందర్ గోగిని కాల్చి చంపినట్లు ఆరోపణలు వచ్చిన 2021 రోహిణి కోర్టు షూటౌట్ కేసులో నిందితుడైన తాజ్‌పురియా పలు కత్తిపోట్లకు గురయ్యాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. ప్రత్యర్థి ముఠాలోని నలుగురు సభ్యులు ఉదయం 6.15 గంటలకు మొదటి అంతస్తు నుంచి తాజ్‌పురియా గౌండ్-ఫ్లోర్ వార్డుకు దిగడానికి షీట్లను ఉపయోగించారని జైలు అధికారులు తెలిపారు. హైరిస్క్ వార్డులోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న 33 ఏళ్ల సునీల్ అలియాస్ టిల్లు తాజ్‌పురియాపై దీపక్ అలియాస్ తితార్, యోగేశ్ అలియాస్ తుండా, రాజేష్, రియాజ్ ఖాన్‌లు దాడి చేసినట్లు సీనియర్ జైలు అధికారి తెలిపారు. దాడి చేసిన వారిని అదే హై సెక్యూరిటీ వార్డులోని మొదటి అంతస్తులో ఉంచారు. వారు మొదటి అంతస్తులో అమర్చిన ఇనుప గ్రిల్‌ను కత్తిరించి తాజ్‌పురియాపై పదునైన వస్తువుతో దాడి చేయడానికి ముందు గ్రౌండ్ ఫ్లోర్‌కు దిగడానికి షీట్లను ఉపయోగించారని ఆ అధికారి తెలిపారు. ఉదయం 6.45 గంటలకు జైలు ఔట్ పేషెంట్ విభాగంలో గాయపడిన తాజ్‌పురియాను దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు జైలు అధికారి తెలిపారు.

## 'ది కేరళ స్టోరీ'పై స్టే పిటిషన్ నిరాకరణ




ది కేరళ స్టోరీ'చిత్రం అత్యంత ద్వేషపూరిత ప్రసంగమని, ఆడియో-విజువల్ ప్రచారం కారణంగా విడుదలపై స్టే విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను స్వీకరించడానికి సుప్రీంకోర్టు మంగళవారం నిరాకరించింది.
శుక్రవారం విడుదల కానున్న ఈ సినిమా ట్రైలర్ 16 మిలియన్ల వీక్షణలను సాధించిందని న్యాయమూర్తులు జస్టిస్ కెఎమ్ జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నలతో కూడిన ధర్మాసనానికి సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, న్యాయవాది నిజాం పాషా తెలిపారు. పాషా మాట్లాడుతూ, ఈ సినిమా అత్యంత దారుణమైన ద్వేషపూరిత ప్రసంగమని, ఇది పూర్తిగా దృశ్య-శ్రవణ ప్రచారంయిమని చెప్పారు. బెంచ్, 'విద్వేషపూరిత ప్రసంగాలలో రకాలు ఉన్నాయి. ఈ చిత్రం సర్టిఫికేట్ పొందింది మరియు బోర్డు అనుమతి పొందింది. ఇది ఒక వ్యక్తి పోడియంపైకి వచ్చి, అనియంత్రిత ప్రసంగం చేయడం లాంటిది కాదు. మీరు సినిమా విడుదలను సవాలు చేయాలనుకుంటే, మీరు సర్టిఫికేషన్‌ను, తగిన ఫోరమ్ ద్వారా సవాలు చేయా'అని పేర్కొంది. పిటిషనర్ ముందుగా హైకోర్టును ఆశ్రయించాలని జస్టిస్ నాగరత్న అన్నారు. శుక్రవారం సినిమా విడుదలవుతున్నందున ఇంకా సమయం లేదని పాషా తెలిపారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

"భారత్ నుంచి ఉక్రెయిన్‌కు అందుతోన్న మద్దతును అభినందిస్తున్నారు. ఆ వివాదాస్పద చిత్రాన్ని ఇప్పటికే తొలగించాం. పరస్పర గౌరవం. స్నేహభావం స్ఫూర్తితో భారత్‌తో సహకారాన్ని మరింత పెంచుకునే విషయానికి కట్టుబడి ఉన్నాం'. - జాపరోవా



# క్వాడ్‌లో కొత్తగా ఎవరినీ చేర్చుకోం

## వైట్ హౌస్ స్పష్టీకరణ



క్వాడ్ సభ్యత్వాలను పెంచే యోచన ప్రస్తుతం లేదని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. క్వాడ్‌లో ప్రస్తుతం భారత్‌తో పాటు అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాలకు సభ్యత్వం ఉంది. క్వాడ్ దేశాలకు చెందిన దేశాధినేతలు జూన్ 24న ఆస్ట్రేలియాలో సమావేశం కానున్నారు. ఈ సమయంలో క్వాడ్‌కు కొత్త సభ్యులను చేర్చే ప్రణాళిక లేదు. ఈ నెలాఖరులో ఆస్ట్రేలియాలో క్వాడ్ నాయకుల శిఖరాగ్ర సమావేశానికి ముందు వైట్ హౌస్ తెలిపింది. క్వాడ్ దేశాల అధినేత - ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మారిసన్, జపాన్ ప్రధాని యోషిహిడే సుగా, భారతదేశం నుంచి ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ జూన్ 24న ఆస్ట్రేలియాలో సమావేశం కానున్నారు. 'క్వాడ్ రెండు సంవత్సరాల క్రితం స్థాపితమైంది. క్వాడ్ ఇప్పటికీ సాపేక్షంగా యువ భాగస్వామ్యం. ప్రస్తుతానికి కొత్త సభ్యుల కోసం ఎటువంటి ప్రణాళికలు లేవని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరీన్ జీన్-పియర్ తన రోజువారీ వార్తా సమావేశంలో విలేకరులతో అన్నారు. క్వాడ్ సభ్యులు ప్రస్తుతానికి క్వాడ్ బలాలను సుస్థిరం చేయడంపై దృష్టి పెడతారని ఆమె అంగీకరించారు. 'అయితే, ఈ ప్రాంతం చుట్టూ అత్యాధునిక సముద్ర డొమైన్ అవగాహన సాంకేతికతను అందజేస్తున్న సముద్ర డొమైన్ అవగాహనపై ఇండో-పసిఫిక్ భాగస్వాముల ద్వారా విస్తృత శ్రేణి ఇండో-పసిఫిక్ భాగస్వాములతో కలిసి పనిచేసే అవకాశాలను క్వాడ్ స్వాగతించిం'దని ఆమె చెప్పారు. మే 24న సిడ్నీ సమ్మిట్ వాతావరణం, ప్రపంచ ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, మరిన్నింటిపై ఈ ప్రాంతంలో భాగస్వామిగా ఉండటానికి క్వాడ్‌కు ఇతర అవకాశాలను ప్రదర్శిస్తుందని, క్వాడ్ ప్రధాన ప్రాధాన్యత ఇండో-పసిఫిక్ కోసం డెలివరీ చేయడానికి మంచి స్థానంలో ఉందని నిర్ధారించడమని, కాబట్టి, ఈ సమయంలో పొడిగించడం లేదా విస్తరించడంపై ఎటువంటి సంభాషణ లేవని జీన్-పియర్ చెప్పారు.

## పాక్‌లో నిషేధిత టిటిపి కమాండర్ హతం

పాక్‌లో నిషేధిత తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్తాన్ (టిటిపి) కమాండర్‌ను పాకిస్తాన్ భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. పోలియో టీమ్, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలపై టిటిపి దాడులకు పాల్పడింది. దక్షిణ వజీరిస్థాన్ గిరిజన జిల్లా సరిహద్దులోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో ఇంటెలిజెన్స్ ఆధారిత ఆపరేషన్‌లో నిషేధిత టిటిపి గండాపూర్ గ్రూపుకు చెందిన అబ్దుల్ జబర్ షా హతమయ్యాడు. ఈ ఆపరేషన్‌లో ఇద్దరు ఉగ్రవాదులు గాయపడ్డారు. టెర్రరిస్టు కమాండర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, మత సమూహాలు, పోలియో బృందాలపై దాడులు, టిటిపి కోసం దోపిడీల్లో పాల్గొన్నాడు. ఈ ప్రాంతంలో చట్టాన్ని అమలు చేసే ఏజన్సీలకు ఇది వరుసగా రెండో విజయం.చట్టవిరుద్ధమైన టిటిపిపై ఇటీవలి నెలల్లో దాడులను పెంచింది. 2007లో అనేక మిలిటెంట్ సంస్థల గొడుగు సమూహంగా ఏర్పాటైన ఈ మిలిటెంట్ గ్రూప్, ఫెడరల్ ప్రభుత్వంతో కాల్పుల విరమణ ఒప్పందాన్ని విరమించుకుంది. దేశవ్యాప్తంగా తీవ్రవాద దాడులకు పాల్పడాలని తమ ఉగ్రవాదులను ఆదేశించింది.

## ఐదునెలల్లో 20వేల మంది రష్యా సైనికుల మృతి

తూర్పు ఉక్రెయిన్‌లో రష్యా దళాల భారీ దాడిని ఉక్రెయిన్ తిప్పికొట్టడంతో, డిసెంబర్ నుంచి లక్ష మంది రష్యన్లు ప్రాణాలు కోల్పోయారని వారిలో 20వేల మందికి పైగా సైనికులున్నారని వైట్ హౌస్ అంచనా వేసింది. ఉక్రెయిన్ రక్షణను ఎదుర్కొంటూ బఖ్‌ముట్ నగరాన్ని చుట్టుముట్టేందుకు రష్యా పోరాడుతున్న తూర్పు డొనెట్స్క్ ప్రాంతంలో అత్యంత భయంకరమైన యుద్ధాలు జరిగాయి.

## ఎన్నికల నుంచి పారిపోతున్న ప్రభుత్వం: ఇమ్రాన్



మే 14న పంజాబ్ ప్రావిన్స్‌లో ఎన్నికలు నిర్వహించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టబద్ధత నెలకొల్పేందుకు తమ పార్టీ వీధుల్లోకి వస్తుందని పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సోమవారం ప్రభుత్వాన్ని, సైనిక వ్యవస్థను హెచ్చరించారు. సోమవారం లాహోర్‌లో ఆయన పార్టీ నిర్వహించచిన ర్యాలీలో ఆయన ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ఒకే రోజు ఎన్నికలు కావాలంటే మే 14లోగా జాతీయ అసెంబ్లీని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మే 14లోగా జాతీయ అసెంబ్లీని రద్దు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించకపోతే ఇకపై దానితో చర్చలుండవని, సుప్రీంకోర్టు ఆదేశానుసారం మే 14న పంజాబ్‌లో ఎన్నికలు జరుగుతాయని ఆయన చెప్పారు.

ఓటమి భయంతో ప్రభుత్వం ఎన్నికల నుంచి పారిపోతోందని, తనను రాజకీయ రంగానికి దూరం చేయాలని ప్రభుత్వం కుట్రపన్నుతోందని ఆయన ఆరోపించారు. పంజాబ్ ఎన్నికలకు మే 14 తేదీని సుప్రీం కోర్టు ఇప్పటికే నిర్దేశించిందని, ఉమ్మడి ఎన్నికలపై ప్రభుత్వం తమ పార్టీ వైఖరితో ఏకీభవిస్తే మాత్రమే ఎన్నికలు జరగవని రాజకీయవేత్తగా మారిన క్రికెటర్ చెప్పారు.

## జూన్ 1కి అమెరికా డిఫాల్ట్ కావచ్చు :ట్రెజరీ సెక్రటరీ

శాసనసభ్యులు దేశ చట్టబద్ధమైన రుణాలు తీసుకునే అధికారాన్ని పెంచకపోతే లేదా సస్పెండ్ చేయకపోతే, జూన్ 1 నాటికి యుఎస్ తన రుణంపై డిఫాల్ట్ అవుతుందని ట్రెజరీ సెక్రటరీ జానెట్ యెల్లెన్ సోమవారం కాంగ్రెస్‌కు తెలియజేశారు. హౌస్, సెనేట్ నాయకులకు రాసిన లేఖలో, యెల్లెన్ దాని చట్టపరమైన రుణాలు తీసుకునే అధికారంపై 31.4 ట్రిలియన్ డాలర్ల పరిమితిని పరిష్కరించడానికి సాధ్యమైనంత త్వరగా చర్య తీసుకోవడం ద్వారా యునైటెడ్ స్టేట్స్ పూర్తి విశ్వాసం, క్రెడిట్‌ను రక్షించాలని కాంగ్రెస్ నాయకులను కోరారు. అమెరికా వద్ద ఎప్పుడు నగదు అయిపోతుందో తేదీని ఖచ్చితంగా అంచనా వేయడం అసాధ్యమని ఆమె పేర్కొంది.

సోమవారం కూడా, కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ జూన్ ప్రారంభంలో యుఎస్‌లో నిధులు ఖాళీ అయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందని నివేదించింది.

జనవరిలో, యెల్లెన్ కాంగ్రెస్ నాయకులకు ఒక లేఖ పంపారు. ఫెడరల్ ప్రభుత్వ డిఫాల్ట్‌ను నివారించడానికి ఆమె శాఖ "అసాధారణమైన చర్యలను ఆశ్రయించడం ప్రారంభించిందని పేర్కొంది.

## గూగుల్‌కు కృత్రిమ మేథ గాడ్‌ఫాదర్ గుడ్‌బై!

గూగుల్‌కు కృత్రిమ మేధస్సు గాడ్‌ఫాదర్లలో ఒకరైన జెఫ్రీ హింటన్ రాజీనామా చేశారు. గూగుల్‌ని దుర్మార్గపు ప్రయోజనాల కోసం ఉపయోగించడం, తప్పుడు సమాచార వ్యాప్తి చెందడంపై తన ఆందోళనలను వ్యక్తం చేశారు. ఉద్యోగాలను తొలగించడం.మానవాళికి ముప్పు కలిగించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశాడు.

## మిత్రుడు బిల్ గేట్స్‌కు మోదీ కృతజ్ఞతలు



'మన్ కీ బాత్'ను ప్రశంసించినందుకు మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌కు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపారు. "నా మిత్రుడు గేట్స్‌ని మెచ్చుకున్న మాటలకు ధన్యవాదాలు. మన గ్రహాన్ని మెరుగుపరచడానికి భారతదేశ ప్రజల సామూహిక స్ఫూర్తిని మన్ కీ బాత్ ప్రతిబింబిస్తుంది" అని ప్రధాని ట్వీట్ చేశారు. ఇదిలా ఉండగా, సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్‌తో ముడిపడి ఉన్న సమస్యలపై కమ్యూనిటీ-నేతృత్వంలోని చర్యను ప్రోత్సహించడంలో ప్రదర్శన పాత్రను గేట్స్ గతంలో ప్రశంసించారు.

## బీబీసీ ఛైర్మన్ రాజీనామా

బ్రిటీష్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ రుణం పొందడంలో తాను పోషించిన పాత్రను బహిర్గతం చేయడంలో విఫలమవడం వల్ల బీబీసీ ఛైర్మన్ రిచర్డ్ షార్ప్ రాజీనామా చేశారు. ద్వారా నిబంధనలను ఉల్లంఘించినట్లు నివేదిక కనుగొన్నందున %బీబీజ% ఛైర్మన్ రిచర్డ్ షార్ప్ శుక్రవారం రాజీనామా చేశారు. జాన్సన్‌కు 800,000 పౌండ్ల రుణం మంజూరు కావడంలో షార్ప్ పాత్రపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఆ రుణం విషయంలో తన ప్రమేయాన్ని వివరించడంలో షార్ప్ విఫలమయ్యారు. యు.కె. పన్ను చెల్లింపుదారుల నిధులతో లైసెన్స్ ఫీజు మద్దతుగల బ్రిటీష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బీబీసీ) ఛైర్మన్‌గా ఉన్న 67 ఏళ్ల మాజీ గోల్డ్‌మన్ సాచ్స్ బ్యాంకర్ పబ్లిక్ అపాయింట్‌మెంట్ల కోసం గవర్నెన్స్ కోడ్‌ను ఉల్లంఘించినట్లు దర్యాప్తులో తేలింది. బారిస్టర్ ఆడమ్ హెప్పిన్‌స్టాల్ నేతృత్వంలోని స్వతంత్ర సమీక్ష, షార్ప్ నియామకాన్ని జాన్సన్‌కు 800,000-పౌండ్ల రుణ హామీని అందించడంలో అతని ప్రమేయాన్ని పరిశీలించింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

సౌందర్య సాధనాలతో తాత్కాలికంగా ఆకర్షణ పెరిగేది వాస్తవమే కానీ, వాడకం మితిమీరితే చర్మ సమస్యలు కొని తెచ్చుకున్నవాళ్లం అవుతాం. వీటి తయారీలో ఉపయోగించే రసాయనాలు ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తాయి.



# అందాల పోటీలో మనమ్మాయి

అందాల కిరీటం అందుకోవాలంటే ఆషామాషీ కాదు.. కిరీటాన్ని సాధించడమే మోడలింగ్‌లో ఉంటే ప్రతి అమ్మాయి కల. అందుకే దానికోసం నిరంతరం కష్టపడతారు. శరీర కొలతలే కాకుండా అందమైన మనసుతోనూ మెప్పించాల్సి ఉంటుంది. ఇలా పలు పరీక్షల్లో నిలవాలి. అలా పలు పరీక్షల్లో నెగ్గి ఫెమినా మిస్ ఇండియా తుది పోరులో పోటీపడుతున్న మన అమ్మాయి గురించి తెలుసుకుందాం. 'ఎంత సంపాదించావన్నది కాదు.. ఎన్ని ఖాళీ కడుపులను నింపావన్న దానిపై నీ విలువ ఆధారపడి ఉంటుంది' అన్న సూత్రాన్ని నమ్ముతా అంటుంది గోమతి. తనది అన్నమయ్య జిల్లా ముక్కావారిపల్లె గ్రామం. అమ్మ అరుణకుమారి, నాన్న శ్రీనివాసులు రెడ్డి రైతు. బెంగళూరులో విద్యాభ్యాసం సాగించిన గోమతికి చిన్నతనం నుంచీ మోడలింగ్‌పై ఆసక్తి. చదువుతోపాటు దీనిపైనా దృష్టిపెట్టింది. ఎన్నో పోటీల్లోనూ పాల్గొంది. తనో సాఫ్ట్‌వేర్ డెవలపర్. ఉద్యోగం చేస్తూనే మోడలింగ్‌లోనూ రాణిస్తోంది. వివిధ ఎన్‌జీవోలతో కలిసి పిల్లలకు ఆహారం, చదువు అందించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలనూ నిర్వహిస్తోంది. 'కలల సాధనకు అమ్మాయి, అబ్బాయి అన్న తేడా లేదు. నాకు డ్రాయింగ్, డ్యాన్స్ అంటే ఆసక్తి. పిల్లలకూ నేర్పిస్తుంటా. ఓసారి మీకు ఆనందాన్నిచ్చేది గీయమంటే ఒక పిల్లాడు నా బొమ్మ గీసి, 'గోమతి' అని రాశాడు. ఇతరులపై మన ప్రభావం ఎలా ఉంటుందో తెలియజేసిన సంఘటన అది.' అనే 21 ఏళ్ల గోమతి వాళ్ల సోదరుడు అనారోగ్యంతో చనిపోయాడు. గెలిచి, తన పేరుతో ఎన్‌జీఓ ప్రారంభించి, సేవ కొనసాగించాలన్నది తన కలట. గోమతి ఆంధ్రప్రదేశ్ తరపున పోటీపడుతోంది.



హెల్ప్ డెస్క్

## జుట్టు ఒత్తుగా దృఢంగా పెరగాలంటే..

మీ జుట్టు ఒత్తుగా పెరగడానికి, కుదుళ్లను దృఢంగా మార్చుకోవడానికి ఈ ప్రొటీన్ మాస్క్‌ని ప్రయత్నించండి. ఒక బాటిల్‌లో కప్పు పెరుగు తీసుకొని అందులో రెండు టేబుల్ స్పూన్ల ఆముదం నూనె, ఒక టేబుల్ స్పూన్ ఆలివ్ నూనెని వేయండి. అలాగే ఒక గుడ్డులోంచి తీసిన తెల్లసొనని కూడా జత చేయండి. ఈ మిశ్రమాన్ని బాగా షేక్ చేస్తే నురగ లాంటి పదార్థం వస్తుంది. దానిలో అర చెక్క నిమ్మరసాన్ని కలపండి. ఈ ప్యాక్‌ని మొదట జుట్టు కుదుళ్లకు పట్టించాలి. ఆపై మిగిలిన మిశ్రమాన్ని జుట్టంతా అప్లై చేసుకోవాలి. ఇలా ప్యాక్ వేసుకున్న తర్వాత జుట్టుని ముడి వేసుకుంటే మిశ్రమం కిందికి జారిపోకుండా ఉంటుంది. కనీసం 20 నిమిషాల పాటు అలాగే ఉంచుకొని ఆపై మొదట సాధారణ నీటితో శుభ్రం చేసుకొని.. ఆ తర్వాత షాంపూతో తలస్నానం చేయాలి.

# పోషకాల పోపుల పెట్టె

ధనియాలు, జీలకర్ర.. జీర్ణక్రియలకు తోడ్పడే ఎంజైమ్స్ ఉత్పత్తిలో ధనియాలు, జీలకర్ర సాయపడతాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్స్, ఐరన్ మెండుగా ఉంటాయి. వీటికి రోజూ ప్రాధాన్యమిస్తే అజీర్తి, కడుపుబ్బరం, గుండెలో మంట, మలబద్ధకానికి దూరంగా ఉండొచ్చు. జీలకర్రలో తల్లిపాల ఉత్పత్తిని పెంచే ఔషధ గుణాలుంటాయి.

ఆవాలు.. పుష్కలంగా ఉండే విటమిన్లు, ఖనిజ లవణాలు... వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. హృద్రోగ సమస్యలను దూరంగా ఉంచుతాయి.

మిరియాలు.. నరాలవ్యవస్థ పనితీరును మెరుగుపరచి మెదడు చురుగ్గా పనిచేసేలా చేస్తాయి. ఆందోళన, ఒత్తిడిని దూరం ఉంచుతాయి.

ఇంగువ.. దీనిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. ఆస్తమాకి దివ్యౌషధం.

మెంతులు.. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తాయి. తల్లిపాల ఉత్పత్తిని పెంచే గుణాలు దీనిలో పుష్కలం. శిరోజాలు ఆరోగ్యంగా పెరగడంలోనూ పాత్ర పోషిస్తాయి.

ఎండుమిర్చి... దీనిలోని పోషకాలు బరువును అదుపులో ఉంచడంతోపాటు చర్మం, కురులను పరిరక్షిస్తాయి.



హెల్ప్ డెస్క్

## మొటిమలు మళ్లీ మళ్లీ వస్తున్నాయా?

చర్మంలో విడుదలయ్యే నూనెలు, మృతకణాలు చర్మరంధ్రాలను మూసేయడం వల్ల మొటిమలు వస్తుంటాయి. టెస్టోస్టిరాన్ స్థాయిలు పెరగడం, పి-యాక్నే పరిధి పెరగడం, పీసీఓఎస్ ఉన్నా ఇవి రావడం సహజమే! కొన్నిరకాల ఆరోగ్య సమస్యలు, ఒత్తిడి, తరచూ హెల్మెట్ పెట్టుకోవడం, మేకప్ సరిగా శుభ్రం చేసుకోకపోవడం కూడా యాక్నేకి కారణాలే. చిప్స్, గ్లుటెన్ ఎక్కువగా ఉన్నవి, పాలపదార్థాలు, సోడా వంటివి బాగా తీసుకుంటున్నారేమో చూసుకోండి. ఇవి సమస్యను పెంచుతాయి. తక్కువ మొత్తంలో ఉంటే బెంజైల్ పెరాక్సైడ్, క్లిండమైసిన్, సాల్సిలిక్ యాసిడ్ ఉన్న టాపికల్ క్రీములు రాస్తే సరిపోతుంది. మధ్యస్థంగా అంటే చీముతో కూడి ఉంటే ఈ క్రీములతోపాటు ఎజిత్రోమైసిన్, డాక్సిసైక్లిన్, మినోసైక్లిన్ లాంటి ఓరల్ బయాటిక్స్ కూడా తీసుకోవాలి.

## చిత్రం

చైతన్యరథం

https://www.telugudesam.org/



"నెట్‌వర్క్‌లేని ప్రాంతంలో షూటింగ్ చేశాం. అందుకే ఆన్‌లైన్‌లోకి రాలేకపోయా. అప్‌డేట్స్ పంచుకోలేకపోయాను. క్షమించండి. మీ అందర్నీ ఎంతో మిస్సయ్యాను. ప్రస్తుతం 'రెయిన్ బో' చిత్రీకరణలో బిజీగా ఉన్నా" అని రాసింది. - రష్మిక



2

విరూపాక్ష-2 ఉంటుందన్నారు చిత్ర దర్శకుడు కార్తీక్ దండు. ఈ చిత్ర ప్రభావం నుంచి ప్రేక్షకులు బయటకొచ్చే సమయానికి రెండో భాగాన్ని తీస్తానని స్పష్టం చేశారాయన.



### ఒక్కోసారి మన అంచనాలు తప్పుతాయి

బాలీవుడ్ చిత్రసీమలో అగ్ర కథానాయిక పూజాహెగ్డేకు ఆశించిన విజయాలు దక్కడం లేదు. 'మొహెంజో దారో' చిత్రంతో ఆరేండ్ల క్రితం బాలీవుడ్‌లో అడుగుపెట్టిన పూజాకి ఇప్పటివరకు బ్రేక్ లభించలేదు. ఇటీవలే విడుదలైన 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' చిత్రం కూడా బాక్సాఫీస్ వద్ద ఓ మోస్తారు వసూళ్లను సాధించింది. ఈ విషయం గురించి పూజాహెగ్డే మాట్లాడుతూ 'ప్రతి సినిమాకు నేను అంకితభావంతో కష్టపడతాను. నేను తీసుకునే పారితోషికానికి న్యాయం చేసే ప్రయత్నం చేస్తాను. అయితే ఒక్కోసారి మన అంచనాలు తప్పుతాయి. అందుకు బాధపడి ప్రయోజనం లేదు. చేసే పనిలో వందశాతం నిజాయితీ కనబరచడమే అసలైన విజయమని నమ్ముతాను. జయాపజయాల గురించి పెద్దగా ఆలోచించను. విజయం కంటే పనిలో నిబద్ధతే చాలా ముఖ్యం' అని చెప్పింది. ప్రస్తుతం ఈ భామ తెలుగులో మహేష్‌బాబు-త్రివిక్రమ్ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది.



### ప్రభుత్వ అవార్డులకు విలువ లేకుండా పోయింది

నంది అవార్డులు ఇవ్వాలన్న ఆసక్తి రెండు తెలుగు ప్రభుత్వాలకు లేదన్నారు నిర్మాత ఆదిశేషగిరిరావు. ఒకప్పుడు ప్రభుత్వ అవార్డుకు విలువ ఉండేదని, ఇప్పుడు తన ఉద్దేశంలో ఆ విలువ లేకుండా పోయిందని అభిప్రాయపడ్డారు. పురస్కారాల విషయంలో రాజకీయ జోక్యం ఎక్కువైందని తెలిపారు. దివంగత నటుడు కృష్ణ జయంతి సందర్భంగా మే 31న 'మోసగాళ్లకు మోసగాడు' చిత్రాన్ని అన్ని హంగులతో 4కేలో రీరిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మాత ఆదిశేషగిరి రావు మాట్లాడుతూ.. "మోసగాళ్లకు మోసగాడు' సినిమా తీయడానికి మాకు స్ఫూర్తి ఎన్టీఆర్" అన్నారు. నిర్మాత అశ్వినీదత్ మాట్లాడుతూ "ఒకపక్క ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు జరుగుతున్న సమయంలో ఈరోజు కృష్ణను తలచుకోవడం అదృష్టం. నంది అవార్డుల విషయానికొస్తే ప్రస్తుతం నడుస్తున్న సీజన్ వేరు. సినిమాలకు అవార్డులు ఇచ్చే రోజులు రెండు మూడేళ్లలో వస్తాయి"న్నారు.

## క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



### కొనసాగుతున్న రెజ్లర్ల నిరసనలు

భారత రెజ్లర్లు తమకు న్యాయం జరుగాలని పోరాటం చేస్తూనే ఉన్నారు. ఓవైపు వాతావరణ పరిస్థితులు ప్రతిబంధకంగా మారినా వెనుకకు తగ్గకుండా నిరసన కొనసాగిస్తున్నారు. సోమవారం జంతర్‌మంతర్ ప్రాంతంలో ఎడతెరిపిలేకుండా వర్షం కురిసినా రెజ్లర్లు తమ పోరాటాన్ని ఆపలేదు. తమను లైంగికంగా వేధించిన డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌కు శిక్ష పడే వరకు విశ్రమించేది లేదని రెజ్లర్లు ముక్తకంఠంతో నినదిస్తున్నారు. రెజర్లు చేస్తున్న న్యాయసమ్మతమైన పోరాటానికి పలు రాజకీయ పార్టీలకు తోడు కాప్ పంచాయతీ సభ్యులు, పెద్ద సంఖ్యలో మద్దతు పలుకుతున్నారు.

**ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు**

పంజాబ్ x ముంబై

మొహాలీ- రా.7.30

# కోహ్లీ, గంభీర్‌కి భారీ జరిమానా! ఇద్దరిపై బీసీసీఐ సీరియస్



లక్నో, ఆర్సీబీ జట్ల మ్యాచ్ తర్వాత హైడ్రామా జరిగిన సంగతి తెలిసిందే. షేక్ హ్యాండ్స్ ఇచ్చుకునే సమయంలో లక్నో పేసర్ నవీన్ ఉల్ హక్, కోహ్లీ మధ్య వాగ్వాదం జరిగింది. అప్పుడు గ్లెన్ మ్యాక్స్‌వెల్ మధ్యలో వచ్చి వాళ్ల గొడవ పెద్దది కాకుండా అడ్డుకున్నాడు. ఆ తర్వాత లక్నో ఓపెనర్‌తో కోహ్లీ మాట్లాడుతుండగా గంభీర్ వచ్చి మేయర్స్‌ను పక్కకు తీసుకెళ్లిపోయాడు. ఈ క్రమంలోనే గంభీర్, కోహ్లీ మధ్య కూడా హీటెడ్ వాగ్వాదం జరిగింది. అప్పుడు అమిత్ మిశ్రా మధ్యలో వచ్చి కోహ్లీని వెనక్కు నెట్టగా రాహుల్ గంభీర్‌ను తీసుకెళ్లారు. ఇంత ఇష్యూ జరగడంపై బీసీసీఐ కన్నెర్ర చేసింది. ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలు ఈ రెండు జట్ల ప్లేయర్లు ఉల్లంఘించారని ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో ఈ గొడవలో ముఖ్యులైన ప్లేయర్లు అందరిపైనా భారీగా జరిమానాలు విధించినట్లు ప్రకటించింది. 'ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌లోని ఆర్టికల్ 2.21 కింద లెవెల్ 2 నిబంధనను ఉల్లంఘించినట్లు గంభీర్ ఒప్పుకున్నారు. దీంతో అతని మ్యాచ్ ఫీజులో 100 శాతాన్ని ఫైన్ వేస్తున్నాం. అలాగే కోహ్లీ కూడా లెవెల్ 2 తప్పిదం చేసినట్లు అంగీకరించాడు' అని బీసీసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. కోహ్లీ మ్యాచ్ ఫీజులో కూడా 100 శాతం ఫైన్ విధించినట్లు వెల్లడించింది. ఇక ఈ గొడవకు ఒక విధంగా కారణమైన అఫ్ఘాన్ పేసర్ నవీన్ ఉల్ హక్‌కు కూడా ఫైన్ వేస్తున్నట్లు తెలిపింది. అతని మ్యాచ్ ఫీజులో 50 శాతం ఫైన్ వేసినట్లు ప్రకటించింది. ఈ లెక్కన చూసుకుంటే కోహ్లీ రూ.1.07 కోట్లు ఫైన్ కట్టనున్నాడు. కోచింగ్ టీంలో సభ్యుడైన గంభీర్ రూ.25 లక్షలు, నవీన్ ఉల్ హక్ రూ.1.79 లక్షలు ఫైన్ చెల్లించనున్నారు.